కమ్యూనిజం

సెప్టెంబరు 1985

* సమాచార సామ్రాజ్యవాదం :
  సాంస్కృతిక రంగం

* వియత్నాం, కొరియా, ఇండోనేషియా,
  ఫిలిప్పీన్స్ విముక్తి పోరాటాల
  అనుభవాలు

* పార్టీ పని విధానంపై అంతర్జాతీయ గోష్ఠి

* కళా రంగం

c-E

KLVA101M221

I

కమ్యూనిజం

సంపుటి : 11 ★ సెప్టెంబరు 1985 ★ సంచిక : 5

ఈ సంచికలో....

కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక : సిద్ధాంత విభేదాలు —ఇంద్రదీప్ సిన్హా

ప్రజా నాట్యమండలి పునర్నిర్మాణం —ఎ. బి. బర్ధన్

బెల్జియం కళాకారుడు సోమ్‌విల్లితో ఇంటర్వ్యూ

పోప్ ఎటు ? —వాసిల్ బెడ్గా

సమాచార సామ్రాజ్యవాదం —ముజికా

వియత్నాం పోరాట అనుభవాలు —క్వాంగ్ ట్రుంగ్

కొరియా విముక్తి పోరాటం —సున్

ఇండోనేషియా కమ్యూనిస్టులు —సుదిమాన్

ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టుల పోరాటం —జోస్ లావా

ప్రజలలో పార్టీ పనివిధానం —అంతర్జాతీయ గోష్ఠి

వేతనం _ శ్రమ వ్యవస్థలో మార్పులు —రాబర్టు స్టిగర్‌వాల్డ్

11

COMMUNISM (Telugu Monthly)

Volume : II SEPTEMBER 1985 No 5

Contents :

Information Imperialism : A global Appetite
—Hector Mujica

Source of Inspiration —DAM Quang Trung

Carrying Forword a glorious tradition
—che in Dok, Pak Sun

Taking account of past Experience —Sudiman

In the name of people, in the name of homelard
—Jose Lava

Link to the Masses - Earnest or success
A survey of International symposium

Changes in the wage - labour system —R. Steigerwald

Whither the Vatican ? —Vasil Bejda

Promoting the Radiant Ideals —Roger Somville

Soviet Scholors an Indian Philosophy
—Y. Balarama Murthy

I P T A —A. B. Bardan

Split in the Communist Movement :
ideological differences —Indradeep Sinha

వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ

అరబిక్, బెంగాలీ, బల్గేరియా, జెక్, డానిష్, ఇంగ్లీష్, ఫినిష్, ఫ్రెంచి, జర్మన్, గ్రీకు, గుజరాత్, హిబ్రూ, హిందీ, హంగేరియన్, ఇండోనీషియన్, ఇటాలియన్, జపనీస్, మళయాళం, మంగోలియన్, నార్వేజియన్, ఒరియా, పర్షియన్, పోలిష్, పోర్చుగీసు, పంజాబ్, రుమేనియన్, రష్యన్, సింగళీష్, స్పానిష్, స్వీడిష్, టాగాలోగ్, తమిళం, టర్కిష్, వియత్నామీస్ భాషలలో కూడ వెలువడుతున్నది.

విడి ప్రతి —రూ. 1-50 పై.

సంవత్సర చందా —రూ. 15/-

కమ్యూనిజం

సంపాదకవర్గం :

వై. విజయకుమార్

తమ్మారెడ్డి సత్యనారాయణ

ఈడ్పుగంటి నాగేశ్వరరావు

పీఠాధిపతి పోప్ పయనం ఎటువైపు

వాసిల్ బెడా

(జెకొస్లవాక్ పాత్రికేయుడు)

(ఫ్రాన్సులోని మా పత్రికా పాఠకుడు ఆంద్రీ సైమన్ మాకొక లేఖ వ్రాశాడు. వాటికన్ (పోప్ పీఠం) ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, సోషలిస్టు దేశాలలోని కమ్యూనిస్టులు, మతం పట్ల, దైవ భక్తులపట్ల అవలంబించే వైఖరి తెలుసుకోవాలని కోరాడు. ఈ రెండు అంశాలను. జకొస్లవేకియాకు చెందిన పాత్రికేయుడు వాసిల్ బేడా ఈ వ్యాసంలో చర్చించాడు.)

మతంపట్ల, దైవభక్తులపట్ల కమ్యూనిస్టుల వైఖరిలో ఎట్టి అస్పష్టతలేదు. మతం యొక్క సామాజిక పాత్రను గురించి ఎంగెల్స్ ఇలా అన్నాడు; "తమ జీవితాన్ని అదుపులో పెట్టే బాహ్య శక్తులను గురించి. వ్యక్తుల మనస్సులలో ఏర్పడే అభూత ప్రతిబింబం-మతం. ఈ ప్రతిబింబ దర్శనంలో భౌతిక శక్తులు అధి భౌతిక, అలౌకిక రూపంలో ప్రత్యక్షమౌతాయి." (ఎంగెల్స్. అంటీడూరింగ్).

మేము నాస్తికులం. నాస్తిక భావాలను పట్టుదలగా, క్రమబద్ధంగా, సోదాహరణంగా. వ్యాప్తి చేయటం. శ్రామిక జనుల మనోభావాల నుండి మతాన్ని దూరం చేయడానికి ఒక మార్గమని మేము విశ్వసిస్తాం. ఆధునిక ప్రపంచ వాస్తవికతను, తమ స్వంత వర్గ ప్రయోజనాలను, వాటిని సాధించుకునే మార్గాన్ని పూర్తిగా అర్థం చేసుకోవటానికి మతం అవరోధంగా ఉంది, అదే సమయంలో, కొన్ని బూర్జువా విప్లవాలలో వ్యక్తమైన 'మత వ్యతిరేక ధోరణిని మేము మొదటినుంచి వ్యతిరేకిస్తున్నాము. ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటాము. ఏమంటే ఈ ధోరణి ఆదిమ దశకు చిహ్నం.

శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథాన్ని ప్రచారం చేయాలని లెనిన్. ఇచ్చిన ఆదేశం, కమ్యూనిస్టులకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుంది "వివిధ 'క్రైస్తవ' ధోరణుల అసంబద్ధతలను ప్రతిఘటించటం చాలా ముఖ్యం. అంటే దాని అర్థం

మత సమస్యకు ప్రథమ స్థానం ఇవ్వాలనికాదు. నిజానికి దానికి ప్రథమ స్థానం లేదు. నిజమైన విప్లవకర్త ఆరిక, రాజకీయ పోరాటాలలో, . ఈ పేరుతో చీలిక ఏర్పడటానికి మనంఅనుమతిస్తామనీ"కాదు. (లెనిన్,కలెక్టెడ్ వర్క్స్. వాల్యూం10. పేజీ 87)న్యాయ విరుద్ధమైన నేటిసామాజిక వ్యవస్థను యథాతథంగాకాపాడటానికి. దానికొక పవిత్రతా ఆచ్ఛాదన ఇవ్వటానికి. సామ్రాజ్యవాద వర్గాలు, ప్రచారకులు సోషలిజంపై తమ "ధర్మ యుద్ధంలో" మతవర్గాలను వాడుకోవాలని యత్నిస్తు న్నారు. కాగా, సోషలిస్టేతర ప్రపంచాన్ని యావత్తూ 'నాస్తిక కమ్యూనిజా'నికి వ్యతిరేకంగా సమీకరించేందుకు ఈ వర్గాలు చేసే ప్రయత్నాలపై ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అమెరికా, నాటోవర్గాల దుస్సాహసిక విధానాలను వివిధ ధోర ణులకు చెందిన అసంఖ్యాక ప్రజానీకం వ్యతిరేకిస్తున్నది. వివిధ శ్రేణులకు చెందిన ఆస్తికులు. వివిధ మత సంస్థల కార్యకర్తలు, వివిధ మత శాఖలకు చెందిన ప్రచా రకులలో గణనీయమైన విభాగం. బహురూపమైన ఈ సామాజిక, రాజకీయ సైద్ధాంతిక వేదికలో భాగస్వాములుగా ఉన్నారు.

కమ్యూనిస్టులు నాస్తికులు అని అభివృద్ధి నిరోధకులు నిరంతరం ఆరో పిస్తూ ఉంటారు. కాగా వీరి అసలు ఉద్దేశం, విప్లవ శక్తులలో చీలిక కల్పించటం. వివిధ మత ధోరణులకు చెందిన శ్రమజీవుల మధ్య కృత్రిమ అవరోధాలను సృష్టిం చటం. ఈ రహస్యం నిరంతరం బహిర్గతమౌతూనే ఉంది. మతాన్ని, మత మౌఢ్యాన్ని ఉపయోగించుకోవాలని సామ్రాజ్యవాదం నిరంతరం ప్రయత్నించటానికి మరో కారణం కూడా ఉంది. బూర్జువా సిద్ధాంతం నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. వారు ఇంత కాలంగా చేస్తున్న "హేతు యుక్త వాదనలు" పదేపదే నిరుపయోగ మౌతున్నాయి. యావత్ప్రపంచ విధ్వంసానికి త్రోవతీసే తీవ్ర విధానాలకు ప్రజా తోడ్పాటు నైతిక బలం సంపాదించాలంటే. మత విశ్వాసాలపై ఆధారపడాలని బూర్జువా సిద్ధాంతవేత్తలు భావిస్తున్నారు.

ప్రపంచ పరిణామగతి ప్రజలపైగాక, దేవునిపై ఆధారపడి ఉందని, అమె రికా అధ్యక్షుడు రీగన్ ఇటీవలనే ప్రకటించటం గమనార్హం. మతాన్ని స్వప్ర యోజనాలకు ఉపయోగించు కునేందుకై సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న పన్నాగా లను అది బహిర్గతంచేస్తుంది. 'దైవనిర్ణయం' పేరుతో, దురాక్రమణపూరిత యుద్ధా లను. అధిక లాభార్జనకై జరిగిన రక్తపాతాన్ని, సామాజిక పురోగతిని రక్తపు టేరుల్లో ముంచటాన్ని, సమర్థించటం ఇది మొదటిసారి కాదు.

మితవాద, మతవాద శక్తులతో ముఖ్యంగా పోప్ పీఠాధిపతి అనుచరులలో మితవాదులతో, సహకారం కొరకు అమెరికా ప్రభుత్వం అధికాధిక శ్రద్ధను ప్రద ర్శిస్తున్నది. మతం అనే తురుపు ముక్కను అందుకే వినియోగించు కుంటున్నది.

వీరి రాజకీయ విధానం, సామ్రాజ్యవాద శిబిరంలోని అత్యంత అభివృద్ధి నిరోధక శక్తుల ఆశలకు అనుగుణంగా ఉంది.

ఈ సందర్భంలో కొంచెం వెనుకకు తిరిగి పరిశీలించటం ఉపయోగకరంగా ఉంటుంది.

1978 ఆగస్టు కాలంలో క్రాకోనగర ఆర్చిబిషప్, కార్డినల్ కరోల్ వోట్యాలా, రోమన్ కాథలిక్ పీఠాధిపతి (పోప్)గా ఎన్నికయ్యాడు. అతని పూర్వీకుడు లాగానే, ఇతడు కూడా జాన్‌పాల్ పేరును స్వీకరించాడు. (ఇతని పూర్వీకుడు - ఒక నెల రోజులు మాత్రమే పదవిలో ఉన్నాడు). అనగా తన పూర్వీకులైన, 23వ జాన్, ఆరవపాల్, అనుసరించిన విధానాలనే తానూ అనుసరించదలచుకున్నట్లు సూచించాడు. పై యిద్దరు, ముఖ్యంగా 23వ జాన్, చర్చి సంస్కరణలపట్ల శ్రద్ధను, విదేశీ వ్యవహారాలలో వాస్తవిక దృష్టిని, ప్రదర్శించాడు. శాంతి సంరక్షణకై, అన్ని శాంతి శక్తులతో సహకారానికై సంసిద్ధతను వెలిబుచ్చాడు. ఈ 'భూగోళంపై శాంతి' అనే నినాదంలో ఈ వాస్తవం ప్రతిబింబించింది, కార్మికోద్యమం ఈ నినాదాన్ని ఎంతో అభిమానించింది.

పాల్ పేరును, పోప్ తేజా ధరించినంత మాత్రాన, తన పూర్వీకుల విధానాన్నే అనుసరించదలచుకున్నాడు అనేందుకు సూచన మాత్రం కాదు రెండవ జాన్‌పాల్ కార్యాచరణ చూస్తే, వాటికన్‌లోని ఉదార వాద ధోరణులకు ప్రతినిధిగా అతడు లేడు. తద్విరుద్ధంగా పూర్తి మితవాద, అభివృద్ధి నిరోధక మత నాయకుడుగా, కమ్యూనిస్టు వ్యతిరేక, ప్రజాతంత్ర వ్యతిరేక ధోరణుల క్రియాశీల సంచాలకుడుగా వెల్లడైనాడు. (పీడిత ప్రజల ఆధ్యాత్మిక గురువును అని చెప్పుకుంటూనే)

తాను పీఠాధిపతిగా ఎన్నికైన వెంటనే, శాంతి, అంతర్జాతీయ ధర్మస్థాపనకు కృషి చేస్తానని ప్రకటించిన, జాన్‌పాల్, త్వరలోనే మాటలకు చేతలకు పొంతన లేదని రుజువు చేశాడు. జాన్‌పాల్ విధానం, 'సనాతనత్వం'. 'పునరుద్ధరణ' అని పాశ్చాత్య పత్రికలే వ్రాస్తున్నాయి. 12వ పయస్ కాలంనాటి మితవాద విధాన పునరుద్ధరణ ఇతని లక్ష్యమని స్పష్టం.

1984 ఏప్రిల్‌లో వాటికన్‌లో చిన్నపాటి భూకంపం ఒకటి వచ్చింది.

రోమన్ చర్చి అధిపతుల సంఘంలో మితవాదుల నిష్పత్తిని పెంచుతూ, పోప్ కొన్ని నిర్మాణ మార్పులు చేశాడు.

ఈ సంవత్సరం నవంబరు నెలలో బిషప్పుల ప్రత్యేక సదస్సునొక దానిని పోప్ ఏర్పరచనున్నాడు. 1962-65 నాటి వాటికన్ సమితి నిర్ణయాల అర్థాన్ని

గాఢతరంగా వ్యాఖ్యానించడం.' ఈసదస్సు లక్ష్యం కాథలిక్ చర్చి నియమావళిలో ఇంతకు ముందు ప్రవేశ పెట్టిన మార్పులను సవరించటం ఈ సదస్సు ఉద్దేశం. నిజానికి రెండవ జాన్‌పాల్ ఆధిపత్యంలోకి వచ్చాక, ఈ పాటికే అంతకు ముందున్న ఉదారవాద సంస్కరణలను చాలా వరకు రద్దు చేశాడు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే మత ప్రచారకులపై వేట మొదలైంది. (విడాకులు, సంతాన నిరోధంపై, చర్చి ప్రదర్శిస్తున్న మధ్యయుగాల ఛాందసత్వాన్ని పోప్ దృఢంగా బలపరుస్తున్నాడు) లాటిన్ భాషలో ప్రార్థన చేసే పాత సాంప్రదాయం పునరుద్ధరణ ఐంది (1965 తర్వాత ఈ పద్ధతిలో జరిగిన ఆధునికీకరణ రద్దయిందన్నమాట) క్రైస్తవ సన్యాసుల దైనందిన నియమావళి మరింత కఠినతరం చేయబడింది. మితవాద శక్తులు, అత్యున్నత మతాధికార పదవులకు ఎగబాక గల్గుతున్నారు.

ఈ నాయకుల భావాలకు పోప్ ఇప్పుడు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఆచార వ్యవహారాలపై వాటికన్ ఉపసంఘానికి అధ్యక్షుడైన కార్డినల్ రటింగర్, పోప్ కలిసి, 1962 కౌన్సిల్‌కు పూర్వమున్న కఠోర స్థితికి చర్చిని తీసుకువెళ్ళాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలను పై నాయకులు బలపరుస్తున్నారు.

మత పునరుద్ధరణ పేరుతో జరుగుతున్న ఈ తిరోగమనం రాజకీయ పరమైనదని మనం గుర్తించాలి, రాజకీయ వ్యవహారాలలో మితవాద మతవర్గాలు చొరవతో జోక్యం చేసుకోవటానికే ఇదంతా జరుగుతున్నది. కొన్ని పాశ్చాత్య రాజ్యాలలో విద్యా విధానంపై పెత్తనం కొరకు, ప్రభుత్వానికి, మత సంస్థలకు మధ్య జరుగుతున్న ఘర్షణ ఇందుకు తార్కాణం. గత సంవత్సరం, ఫ్రాన్సులో మితవాద మతవర్గాలు 'ప్రైవేట్ పాఠశాలలు' 'మత స్వభావంకలిగి ఉండటం' పై చొరవతో జోక్యం చేసుకుని దేశ ఆంతరంగిక పరిస్థితిలో ఉద్రిక్తతలను పెంచిన విషయం జ్ఞప్తికి తెచ్చుకుందాం. విద్యా సంస్కరణ చట్టంపై దాడి పేరుతో, స్పెయిన్‌లో అభివృద్ధి నిరోధక శక్తులు పాత వ్యవస్థ పునరుద్ధరణకై యత్నిస్తున్నారు. గత సంవత్సరం నవంబరు 18న, ప్రైవేట్ విద్యా విధానానికి తోడ్పాటుగా స్పెయిన్‌లో జరిగిన ప్రదర్శన, అదే సంవత్సరం జూన్ 24న పారిస్‌లో జరిగిన ప్రదర్శన సరిగ్గా ఒకేవిధంగా ఉండటం యాదృచ్ఛికం కాదు.

అత్యంత అభివృద్ధి నిరోధక శక్తులకు అండగా, వాటికన్ అధికారికంగా రంగంలోకి దిగుతున్నది. ఈ సంవత్సరం, ఏప్రిల్‌లో యూరపియన్ పార్లమెంటుకు చెందిన 15 మంది మితవాద ప్రతినిధులను పోప్‌కలుసుకున్నాడు వారిలో, ఫాసిస్టు అనుకూల ఫ్రెంచి నేషనల్ ఫ్రంట్ నాయకుడు జీన్‌మేరిలా పెన్, ఫాసిస్టు అనుకూల ఇటాలియన్ సోషల్‌మూవ్‌మెంటు నాయకుడు జార్జియో అల్మిరాంటిలు ఉన్నారు. యూరపులో 'నైతిక ప్రమాణాల పతనాన్ని' నిరోధించవలసిందిగా, పోప్ వారిని

కోరాడు. అంటే పౌరనీతి సంరక్షకులుగా, ఫాసిస్టులను పోప్ పరిగణిస్తున్నట్లేనని పత్రికలు వ్యాఖ్యానించాయి. సరిగ్గా ఆ యోగ్యతా పత్రం కొరకే ఆ నాయకులు పోప్‌ను కలుసుకున్నారు. పోప్‌ను కలుసుకున్న మర్నాడు, రోంలో జరిగిన యూరపియన్ మితవాదుల సమావేశంలో ఆల్మిరాంటి ఇలా అన్నాడు" మా ఉద్యమం. జాతీయ స్వభావం, ఫాసిస్టు స్వభావం కలిగి ఉంది. అదే సమయంలో కాథలిక్ సాంప్రదాయానికి ఇది అనుగుణంగాఉంది. సెంట్‌పీటర్స్ ఆవరణలో పోప్‌కు మా గౌరవ అభినందనలు తెలియజేశాం. ఇతడు పోలిష్ జాతీయుడు. రోమన్ కాథలిక్ మత గురువుల సమావేశ నిర్ణయాల ననుసరించి, ఇప్పటికీ దాస్య శృంఖలాలలో బంధితమై, స్వేచ్ఛ కొరకు అలమటిస్తున్న యూరప్ బాధలను ఇతడు మరచిపోజాలడు. అందే పోప్‌కు మా సంస్థ యం యస్ ఐ (ఫాసిస్టు సంస్థ) తరపున అభినందనలు తెలియజేశాం" ఈ కోర్కె అమలు (1985, ఏప్రిల్ 2, పెనొరమా) జరిగేది కాదనుకోండి. అయినా ఈ ఊహ ఎంత ప్రమాదకరమో గుర్తించాలి. ఏమంటే, ఫాసిస్టు అనుకూల ధోరణులు, మత ధోరణులు పెనవేసుకుంటున్నాయి. 'నాస్తిక కమ్యూనిజంపై' ధర్మయుద్ధం అనే రీగన్ పిలుపులు, వాటికన్ "నూతన ప్రాచ్య విధానం" సంలీనమౌతున్నాయి.

ఇటలీ దేశంలో పరిపాలనా సంబంధమైన ఎన్నికలు మే నెలలో జరిగాయి. ఆ సందర్భంలో లోరెటో నగరంలో పోప్ ఒక ప్రసంగం చేశారు. అతని రాజకీయ సానుభూతి, ఆశ, ఆ ప్రసంగంలో వ్యక్తమైనాయి. "జాతి అత్యున్నత శ్రేయస్సు" దృష్ట్యా 'కాథలిక్'లు అంతా ఐక్యంకావాలని ఉద్బోధించాడు. ప్రతి క్రైస్తవుడు, పౌరుడు "బాధ్యతాయుతమైన సువిచారితమైన నిర్ణయం' తీసుకోవాలని కోరాడు. ఇటాలియన్ ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాంలో వాటికన్ జోక్యం, విశ్వాసభావం కలిగిన కాథలిక్ లందరూ క్రిస్టియన్ డెమొక్రట్లకు నోటు చేయవలసిందనే ఆదేశం, ఈ రెండూ పై ప్రసంగంలో స్ఫురించినట్లు పత్రికలు వ్యాఖ్యానించాయి.

ఈ నాణానికిగల రెండో పార్శ్వాన్ని కూడా గమనించాలి. రెండవ జాన్ పాల్ ఆధ్వర్యంలో రోమన్ చర్చి, మరింత బాహాటంగా పెట్టుబడిదారీ రాజ్యాల లోని అభివృద్ధి నిరోధకవర్గాలను బలపరిచే వైఖరి చేపట్టింది. సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధకుల చర్యను విమర్శకామగదా ప్రశ్నించే కాథలిక్ మతగురువుల వాస్తవికతా దృష్టిని కూడా వారు సహించేస్థితిలో లేరు. రీగన్ అణు యుద్ధ విధానంపై భిన్నాభిప్రాయం వ్యక్తంచేసిన అమెరికన్ బిషపులపై వాటికన్ ఎంతటి అసమ్మతి వ్యక్తం చేసిందో అందరికీ ఇంకా జ్ఞాపకం ఉంది. వారు జారీ చేసిన 'మతపరమైన లేఖ లోని విమర్శను నీరసింప చేసేందుకు ఎంతో ఒత్తిడి తెచ్చారు.

'విముక్తి మత ధోరణికి' వ్యతిరేకం వాటికన్ సాగించిన ఉద్యమం, స్పష్టమైన అభివృద్ధినిరోధక పార్శ్వాన్నికలిగి ఉంది. అధికార పూర్వకంగా కాకపోయినా, ఆచరణలో కమ్యూనిస్టు వ్యతిరేక ధోరణి ఉంది. 'విముక్తి మత ధోరణి' 1960 దశకంలో లాటిన్ అమెరికాలో తల ఎత్తింది; కొద్దిగా రూపాంతరం చెంది రెండు దశాబ్దాల కాలంలో దక్షిణ అమెరికా అంతటా వ్యాపించింది. ఆఫ్రికాలో అభివృద్ధి చెందుతున్న దేశాలకూ పాకింది. పెట్టుబడిదారీ దోపిడీ విధానంలో శ్రమ జీవులు విపరీతమైన దారిద్ర్యం అనుభవిస్తున్నారు. అన్యాయానికి గురౌతున్నారు. వారికి ఎట్టి హక్కులూ లేవు. ఇట్టి పరిస్థితిలో సామాజిక న్యాయం కొరకు జరిగే పోరాటానికి దూరంగా నిలబడే హక్కు ఆధునిక చర్చికి లేదు అని ఈ ధోరణికి చెందినవారు భావిస్తారు దోపిడీకి గురైన పీడితుల హక్కులకు తోడ్పాటు ఇవ్వటం క్రైస్తవుల ధర్మం అని వారి విశ్వాసం.

సామ్రాజ్యవాద దోపిడీ ఫలితంగా దక్షిణ అమెరికాలో ప్రజ్వరిల్లిన, అనేక సామాజిక ఉద్యమాలలో వీరు భాగస్వాములైనారు. వారి ప్రాపంచిక దృక్పథం, కమ్యూనిజం కంటె భిన్నమైనప్పటికీ ఇలా చేశారు. అమెరికా చెప్పుచేతల్లో ఉన్న స్థానిక అభివృద్ధి నిరోధకులు, దారుణ దౌర్జన్యాలు జరిపినకొద్దీ మత బోధకుల అసమ్మతి అంత తీవ్రరూపంలో ఉండేవి. ఈ సందర్భంలో బ్రెజిలియన్ ఆర్చి బిషప్ హెల్డర్ కమారా ఇలా రాశాడు "దక్షిణ అమెరికా ప్రజలందరూ చైతన్యవంతులయ్యే రోజు వచ్చితీరుతుంది. మన తోడ్పాటుతోనో, మన ప్రమేయం లేకుండానో, లేక మనకు వ్యతిరేకంగానో, ఇది జరగవచ్చు ఆరోజు వచ్చినపుడు, క్రైస్తవ మతం ధనికులను. ఆసిపరవర్గాలను బలపరుస్తూ వచ్చినందువలననే, తమకీ దౌర్భాగ్యం సంభవించిందని వారు గ్రహించినట్లయితే, ఇక దక్షిణ అమెరికాలో క్రైస్తవ మతం అటూ ఉండదు" విముక్తి మత ధోరణికి చెందిన కొందరు అభివృద్ధిచెందుతున్న దేశాలలో విప్లవ పరివర్తన రావాలని కూడా కోరుకుంటు న్నారు. మార్క్సిజం యొక్క సానుకూల పాత్రను గురించి కూడా ప్రస్తావిస్తారు. సామాజిక పరివర్తనపై నొక్కిచెప్పడంద్వారా, విముక్తి మత ధోరణులు సాంప్రదాయక మత ధోరణులతో విభేదిస్తున్నాయి. అసమానత్వం మరీ దారుణంగాఉన్న దేశాలలో, ఆర్థిక, సాంఘిక న్యాయం జరగాలంటే, యధాతధ స్థితిని మార్చటానికి కార్యాచరణ అవసరమని వీరు భావిస్తున్నారు.

సరిగ్గా ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేసినందుకే, కాథలిక్ విశ్వవిద్యాలయంలో ఆచార్య పీఠంలో ఉన్న బ్రెజిల్‌కు చెందిన ఫ్రాన్సిస్కన్ లియొనార్డో బాఫ్‌ను, 32 గ్రంథాలు రచించిన పండితుడిన్ని, వాటికన్ మత సూత్రాలపైన, ఆచారాలపైన జరిగిన సదస్సులో విచారణకు పిలిపించారు. ఆ సదస్సులో ఆయనపైన జరిగిన దాడిని, విమర్శను అంతా అనుభవించిన మీదట ఒక పశ్చిమ జర్మనీ

పత్రికతో గోష్టి జరుపుతూ ఆయన ఇలా అన్నాడు : "పాలక వర్గాలతో చర్చి ఒక చారిత్రక ఒప్పందం చేసుకుంది. దక్షిణ అమెరికాలో ఆ ఒప్పందాన్ని మేము భగ్నం చేయటం మొదలుపెట్టాము. సమాజంలోని ఉన్నత వర్గాలతో చర్చి ఏర్పరచుకున్న అప్రతిష్ఠాకరమైన ఈ ఒప్పందంనుండి మేము దూరంగా ఉన్నాము. ఈ కారణంగా ఉన్నత మత శ్రేణులలోని వారికి, 'ప్రజాచర్చి'కి సంబంధించిన వారికి మధ్య ఉద్రిక్తతలు ఏర్పడుతున్నాయి. లాటిన్ అమెరికాలో హెచ్చుమంది మత గురువులు "విమోచన మత ధోరణి"కి చెంది ఉన్నారు. పీడిత ప్రజలను గురించి ఆలోచిస్తూ వారు ఎలా విమోచన పొందుతారా అని మేము మధన పడుతూ ఉంటాము. ఈ దోపిడీ ఆకాశం నుంచి ఊడిపడలేదు గదా. చారిత్రక పరిణామ క్రమంలో అది రూపొందింది. దాని పుట్టుకను గురించి పరిశీలించేటప్పుడు, పెట్టుబడిదారీవ్యవస్థను, యంత్రాంగాన్ని మనం పరిగణనకి తీసుకోవాలి."

మత సూత్రాలపై వాటికన్ నిర్వహించిన సదస్సు ఖండించినా, తిరుగుబాటు ...ప్పులపై ఎట్టి "ప్రభావ " కలుగలేదు. దాంతో వాటికన్ తన అమ్ములపొది నుంచి కొత్త ఆయుధాన్ని వెలికితీసింది. ఒక ఏడాదిపాటు "పశ్చాత్తాప పూర్వక మౌనం" అనే శిక్ష విధించింది ఈ కాలంలో అతడు ఎట్టి చర్చలలో పాల్గొనరాదు, ఏ పుస్తకాలను ప్రచురించరాదు.

విముక్తి మతధోరణులపై పోప్ పీఠం చేస్తున్నదాడి అమెరికా పరిపాలక వర్గాల ప్రచారానికి అండదండలు ఇస్తున్నది. దక్షిణ అమెరికాలో మార్క్సిస్టు చొరబాటుకు వ్యతిరేకంగా వాటికన్ పెద్ద పోరాటం నిర్వహించుతున్నది. నికరాగువాలో, సామాజిక, ఆర్థిక పునర్నిర్మాణ కృషిలో భాగస్వాములౌతున్న మత గురువులపై వాటికన్ మొరటైన వత్తిడి చేస్తున్నది. ప్రస్తుత నికరాగువా ప్రభుత్వంలో ముగ్గురు మత గురువులు పదవులలో ఉన్నారు. విదేశీ వ్యవహారాలమంత్రి మిగుల్ డిఎస్కోటో, విద్యామంత్రి ఫెర్నాండో కార్డినల్, సాంస్కృతికమంత్రి ఎర్నెస్టో కార్డినల్. నియంతఐన సోమోజా ప్రభుత్వాన్ని కూలద్రోయడంలో వీరు ప్రముఖపాత్ర నిర్వహించారు. విజయానంతరం నికరాగువాలో నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారు.

ఈ ముగ్గురు తమ మంత్రి పదవులనైనా వదులుకోవాలి, లేక మత పీఠంలో తమ హోదాలనైనా వదులుకోవాలని వాటికన్ వత్తిడి చేసింది. ఈ విధమైన వేధింపు చర్యలద్వారా జాతీయ విమోచనోద్యమంలో పాల్గొంటున్న ఇతర మత గురువులు, తమ అభివృద్ధికర పంథాను, పీడిత, తాడిత, ప్రజల తరఫున నిలబడే వైఖరిని విసర్జించే విధంగా వత్తిడికి తీసుకురావచ్చునని వాటికన్ అంచనా.

దక్షిణ అమెరికాలో "పేద ప్రజల మతసంస్థ" ఆవిర్భవించడం పట్ల ఆ సంస్థ, పెద్దఎత్తున సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలో పాల్గొనడంపట్ల, పోప్

చాలా అయిష్టతను కనబరుస్తున్నాడు. కనుకనే తన ఆరేండ్ల పీఠాధిపత్యకాలంలో రెండవ జాన్‌పాల్ అయిదు తడవలు దక్షిణ అమెరికా వెళ్ళాడు. పతనమౌతున్న రోమన్ కాథలిక్ పీఠ ప్రతిష్ఠను నిలబెట్టాలని ఆయన యత్నం. ఆఖరుసారిగా పోప్ దక్షిణ అమెరికా సందర్శించిన సమయం. నికరాగువాకు వ్యతిరేకంగా అమెరికా తీవ్రమైన రెచ్చగొట్టే చర్యలు చేపట్టిన సమయం, ఒకటే గావటం యాదృచ్ఛికం కాదు.

"రీగన్-వోడెలా రాజకీయ ఒప్పందాన్ని" గురించి ప్రస్తుతం ప్రచారం జరగటం కూడా యాదృచ్ఛికం కాదు పోప్ అధికారం స్వీకరించిన మీదట. అమెరికాకు వాటికన్‌కు మధ్య సంబంధాలు పునరుద్ధరించబడ్డాయి. ఉభయుల రాజకీయ విధానాలు ఒకే మూసలో నడుస్తున్నాయి. పోప్ సమాచారం కొరకు, వాషింగ్టన్ ప్రత్యేకంగా వివిధ పత్రాలతో కూడిన ఫైళ్ళను అందజేస్తున్నదని వివిధ దేశాల పత్రికలు రాస్తున్నాయి. ప్రపంచ పరిణామాలను గురించి, ముఖ్యంగా, సోషలిస్టు దేశాలను గురించి ఈ సమాచారం మీదనే పోప్ ప్రధానంగా ఆధారపడుతున్నాడు.

"మానవ హక్కుల" సమస్యపై కూడా అమెరికా వైఖరి, పోప్ వైఖరి సన్నిహితంగా ఉన్నాయి. సామాజిక న్యాయంపట్ల క్రైస్తవుల వైఖరి, పొరుగు వాడిని ప్రేమించు అనే బైబిలు సూక్తి పట్ల గూడా ఇరువురు ఏకాభిప్రాయంతో ఉన్నారు. పోప్ తన బహిరంగ ప్రసంగాలలో చేసే ధర్మ ప్రవచనాలను అక్షరాలా అన్వయించటానికి ఎవరైనా ప్రయత్నిస్తే "మీరు మార్క్సిజం వైపు మొగ్గుతున్నారు" అనే విమర్శలకు వారు గురి అవుతున్నారు. ఈ విమర్శలోనే ఒక అంతరార్థం కనిపిస్తున్నది. సామాజిక విమోచనకు మార్క్సిజం ఒక్కటే సరైన పరిష్కార మార్గమనే గుర్తింపు అనుకోకుండానే ఈ విమర్శలో అంతర్ధ్వని కాదా!.

జకొస్లవేకియాతో సహా, ఇతర సోషలిస్టు దేశాలపట్ల వాటికన్ ఎలాంటి వైఖరి అవలంబిస్తున్నది. అనే అంశాన్ని వర్గ విభజనతో కూడిన నేటి ప్రపంచంలో సామ్రాజ్య అభివృద్ధి నిరోధకత్వాన్ని వాటికన్ బలపరుస్తున్న పూర్వరంగంలో గ్రహించవచ్చు. మన ప్రజల చిత్తశుద్ధిపూర్వక శ్రమను విచ్ఛిన్నం చేయడానికి, మన సమాజాన్ని అస్థిరీకరించడానికి సామ్రాజ్యవాదం ఎన్నో విధాలైన మాయోపాయాలను అనుసరిస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి, ఏదో "ఉన్నతతరహా సోషలిజాన్ని" స్థాపించే సాకుతో మొదట్లో ఈ యత్నం సాగింది. ఈ యత్నాలన్నీ విఫలం కావడంతో, మా దేశంలో మానవ హక్కుల అపహరణ; సంస్కృతి విధ్వంసన లాంటి ఘోరాలేవో జరిగినట్లు పేద్ద దుష్ప్రచారం మొదలైంది. కాగా ఈ పన్నాగాలేవీ జెక్ ప్రజల తోడ్పాటును పొందలేదు; స్థిరమైన

కోలేము. దాంతో సోషలిజానికి శత్రువులైన వారు ఒక నిర్ణ
ం రాజకీయ ప్రయోజనాలకై ఉపయోగపడేవి. కాథలిక్ చర్చి,
భావించారు దాంతో కమ్యూనిస్టు వ్యతిరేక మత దుష్ప్రచా
ద్దస్థాయిలో మొదలైంది. జకొస్లవేకియాలో. "మత
ాన్ని చర్చిని బలవంతంగా అణచివేస్తున్నారన్న కట్టు
ృ పిలో పెట్టారు.

ఆరోపణలన్నీ దురుద్దేశపూర్వక దుష్ప్రచారాలని, నిజాయితీగా
చే ఏ వ్యక్తి అయినా గ్రహించగలడు మా దేశంలో అంతరాత్మ స్వేచ్ఛకు,
ంత స్వేచ్ఛకు పూర్తి హామి ఉంది. దాదాపు 8 వేల చర్చిలు వాడుకలో ఉన్నాయి.
ఇందులో దాదాపు 5 వేలమంది మత గురువులు వారి విధులు నిర్వర్తిస్తూ ఉంటారు.
18 మత శాఖల వారున్నారు జకొస్లవేకియా విముక్తి 40వ వార్షికోత్సవం ఇటీ
వల జరిగినప్పుడు. వారిలో కొందరికి అత్యున్నత ప్రభుత్వ పతకాలు లభించాయి.

ఆస్తికులు, దైవభక్తుల పట్ల ఎలాంటి వైఖరి అవలంబించాలనే అంశం 1940లోనే జెక్ ప్రభుత్వం నిర్ధారించింది. ఆ వైఖరి సరైనదని ఆచరణ రుజువు చేసింది. జెక్ అధ్యక్షుడు. కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఐన గుస్తావ్‌హుసక్ ఇలా అన్నాడు: "ఆస్తికుల మత భావాలను సోషలిస్టు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. వీరిలో అత్యధిక సంఖ్యాకులు చిత్తశుద్ధితో సోషలిజం నిర్మాణంలో పాల్గొంటున్నారనే అంశాన్ని గౌరవభావంతో స్మరిస్తున్నది".

మా దేశంలో ఆస్తికులకు తమ మతాన్ని ఆచరించేందుకు నిర్నిబంధమైన హక్కు ఉంది. నాస్తికులతోపాటు సమాన పౌరసత్వాలున్నాయి. పెక్కు బూర్జువా ప్రజాస్వామ్య దేశాలు ఈనాటికీ ఈ హక్కును గ్యారంటీ చేయలేకపోతున్నాయి. చర్చి అంతరంగిక వ్యవహారాలలో జెక్ ప్రభుత్వం జోక్యం చేసుకోదు. చర్చి అంతరంగిక నియమ, నిబంధనలను చిత్తశుద్ధితో గౌరవిస్తుంది. సహజంగానే, ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాలలో చర్చి జోక్యానికి ఎట్టి అనుమతి ఇవ్వదు. ఈ విధానం నిజానికి కమ్యూనిస్టులు రూపొందించినదికాదు. ఫ్యూడల్ వ్యతిరేక బూర్జువా విప్లవం తొలి రోజుల్లోనే ఈ విధానం ఉద్భవించింది.

జకొస్లవేకియాలో మత స్వాతంత్ర్యాన్ని నిర్ద్వంద్వంగా తెలియజేసే ఈ వాస్తవాలను అభివృద్ధి నిరోధక మత వర్గాలు వక్రీకరించాయి. జెక్ ప్రజలు సామాజిక విముక్తిని సాధించి, సంపూర్ణ ఆధ్యాత్మిక విముక్తి దిశగా పురోగమిస్తున్నారు (మత ఛాందసం నుండి విముక్తి అను). ఇందుకుగాను వారు అవలంబించే పద్ధతుల సారాన్ని, రూపాన్ని ఈ మత వర్గాలు వక్రీకరించటానికి యత్నిస్తున్నారు. శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథాన్ని వ్యాప్తిచేయటానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తారు. ప్రజల భౌతిక జీవన పరిస్థితులను మార్చి, గణనీయమైన, నిర్దిష్టమైన విజయాలను సాధించి, ఆ ప్రాతిపదికపై ఆధ్యాత్మిక విముక్తిని సాధిస్తారు. సోషలిస్టు

విప్లవానికి పూర్వం జకొస్లొవేకియా, మొరేవియాలోని కొన్ని ప్రా
మూఢవిశ్వాసాలు, మత ఛాందసత్వం రాజ్యం చేస్తుండేవి. ఇప్పు
అధిగమించబడ్డాయి.

ప్రజల చైతన్యంలో క్రమంగా మార్పు వస్తున్న
దేశంలో నిర్వహించిన సామాజిక పరిశోధనలు తెలియజేస్త
సమాజం, మానవుడు, ఏవో కొన్ని అతీతశక్తుల ఆదేశాల (
నిర్ణాయక సూత్రాల ననుసరించి పరిణామం చెందుతాయని, ప్రజలు
గుర్తిస్తున్నారు. ఇటీవల, ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాలను చూస్తే, చిన్న
లకు పాఠశాలల్లో మతబోధ చేయటం సరికాదని, మన రిపబ్లిక్‌లో కుటుంబం, పాఠ
శాలలు, సమాజం, నూతన తరాన్ని సోషలిస్టు నైతిక సూత్రాల కనుగుణంగా
ప్రభావితం చేయాలని నూటికి 80 శాతం చెక్ ప్రజలు భావిస్తున్నారు. నూతన
సమాజం అనుసరిస్తున్న విద్యా విధానం ఫలితంగా ఈ మార్పు వస్తున్నది సారం
లోనూ, రూపంలోనూ ఈ మార్పు ఎంతో ఉన్నతమైనది. ఈ నూతన ధోరణినే
వాషింగ్టన్ వర్గాలు, అభివృద్ధి నిరోధక మత వర్గాలు, 'మహాపాపం'గా ముద్ర వేస్తు
న్నారు.

వాటికన్, జకొస్లవేకియాకు వ్యతిరేకంగా మరొక తరహా ప్రచారాన్ని కూడా సాగిస్తున్నది. ఇది కూడా సామ్రాజ్యవాదుల పథకాలకు అనుగుణంగా ఉంది. ఈ ప్రచారం, సుదూర లక్ష్యాలను కలిగి ఉంది. కాథలిక్ మతస్తులందరినీ, సోషలిస్టు వ్యతిరేక ప్రతిపక్షంగా మార్చాలనేది ఈ పన్నాగం. మొదట్లో కొద్దిమంది, 'భిన్నాభిప్రాయవాదులు' అనబడే వేరుపడిన వ్యక్తుల నుద్దేశించి ఈ ప్రచారం సాగింది. ఆ ప్రచారం విఫలమైంది. దాంతో, జకొస్లవేకియాలో చట్టబద్ధంగా అస్తిత్వంకలిగి ఉన్న చర్చిని ఉపయోగించుకుని, సోషలిజాన్ని బలహీనపరచి, అస్థిరీకరించాలని ఈ వర్గాలు ప్రయత్నిస్తున్నాయి.

కాగా ఈ పథకం పనిచేయలేదు, జయప్రదమయ్యే అవకాశం ఈషణ్మాత్రం లేదు. మన ప్రజలకూ, అత్యధిక సంఖ్యాకులైన ఆస్తికులకు సైతం, 'బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ' లోతుపాతులు స్వానుభవమే. జకొస్లవేకియా బూర్జువా రిపబ్లిక్‌గా ఉన్నప్పుడు డజన్లకొద్దీ రాజకీయ పార్టీలుండేవి. వారు, మత వర్గాలు చేసిన కుట్రలు, కూహకాలు, గుత్త వర్గాల నియంతృత్వానికి, శ్రామిక ప్రజల దోపిడీకి సన్నని ముసుగుగా ఉపయోగపడిన విషయం చవిచూశారు. 1960 దశకంలో మితవాద, అభివృద్ధి నిరోధక వర్గాల ప్రోత్సాహంతో మా దేశంలో, రాజకీయ బహుళత్వం రూపొందసాగింది. ఇది కూడా సోషలిజం పునాదులకే హానికరంగా తయారైంది. 'ప్రజాతంత్రీకరణ' నినాదం చాటున సోషలిజం శత్రువులు, శ్రమజీవుల మౌలిక ప్రయోజనాల రక్షణకై జరిగిన ప్రతి ప్రయత్నాన్ని మొండిగా

వ్యతిరేకించి దాడిచేశారు. ఆ ప్రయత్నాలను బలవంతంగా ఆపుచేయించారు. 'మత పునరుద్ధరణ సంస్థ' పేరుతో ఆవిర్భవించిన ఒక సంస్థ, బాహాటంగా కమ్యూనిస్టు వ్యతిరేకతను చేపట్టింది. అభివృద్ధి నిరోధక రెచ్చగొట్టే కార్యాచరణలో ఈ సంస్థ కూడా ప్రముఖంగా పాల్గొన్నది.

రాజకీయ మితవాద ధోరణిని పునరుద్ధరించాలనే పన్నాగాలను విసర్జించ నిరాకరించేవారికి జకొస్లవేకియా కమ్యూనిస్టులు ఎట్టి అవకాశాన్ని ఇవ్వబోరు. దృఢమైన ఈ వైఖరి అవలంబిస్తున్నామంటే, దాని అర్థం — సోషలిజానికి శత్రువులైనవారు ప్రచారం చేస్తున్నట్లు జకొస్లవేకియాలో చర్చి మత సంస్థల కార్యకలాపాలపై పరిమితులు విధిస్తున్నామని కాదు. ఈ కార్యకలాపాలన్నీ ఒక్క అంశానికి మాత్రం కట్టుబడి ఉండాలి. చర్చి అనుయాయులు, సోషలిస్టు వ్యవస్థకు అనుగుణంగా సర్దుబాటుతత్వం అలవరుచుకోవాలి. సోషలిస్టు వ్యవస్థకు విశ్వాసపాత్రులుగా ఉండి, ఆ చట్టాలను గౌరవించాలి. దీని అర్థం, మత గురువులు ప్రభుత్వానికి దాసత్వాన్ని ప్రదర్శించాలని కానేకాదు. వర్గ వైరుధ్యాలు, దోపిడీ వ్యవస్థపై ఆధారపడిన సమాజంలోనే, నిజానికి మత గురువులు ప్రభుత్వం పట్ల ఇట్టి దాసత్వభావనను ప్రదర్శింపవలసి వస్తున్నది.

సోషలిజం 'భూత సృష్టి' కాదు, 'భూత సామ్రాజ్యమూ' కాదు. శ్రామికులు, రైతులు, మేధావులు, ఆస్తికులు, నాస్తికులు సహా చిత్తశుద్ధితో శ్రమించి విప్లవ పోరాటం జరిపిన మీదట సోషలిజం ఆవిర్భవించింది. చిరకాలంగా సామాజిక న్యాయాన్ని గురించి మానవుడు కన్న కలలకు యిది ప్రతిరూపం.

తమ బాధ్యతలు, నిర్వర్తించవలసిన పాత్ర, కమ్యూనిస్టులు పూర్తిగా గుర్తిస్తున్నారు. సోషలిస్టు సమాజాన్ని మరింతగా అభివృద్ధిచేసే కార్యక్రమం యావన్మంది జెక్ పౌరుల, ఆస్తికులతో సహా-కార్యక్రమంగా చేయటానికి కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తూనే ఉంటుంది. సోషలిజం, శాంతి అవిభాజ్యాలు శాంతిని రక్షించే పోరాటంలో అన్ని యుద్ధ వ్యతిరేక శక్తుల మధ్య, మత విశ్వాసాలు గల పౌరులు, చర్చి కార్యకర్తలు, మత గురువులలో అత్యధిక సంఖ్యాకులతో సహా-పరస్పర అవగాహనను, సమిష్టి కార్యాచరణను పెంపొందించటాని చేయవలసినదంతా కమ్యూనిస్టు పార్టీ చేస్తుంది.

వాటికన్ వర్గాలు ఆచరణలో సామ్రాజ్యవాద దురాక్రమణదారులకు తోడ్పాటునిస్తున్నందువలన, శాంతి, సామాజిక న్యాయాలకై జరిగే పోరాటం, అభివృద్ధి నిరోధకమత వర్గాలపై పోరాటం కూడా కావాలని మేము విశ్వసిస్తున్నాము. వర్తమాన మౌలిక సమస్యల పరిష్కారం కొరకు జరిగే పోరాటంలో, ఆస్తికులలోని అధిక సంఖ్యాకులు పాల్గొనకుండా చేసే అడ్డంకుల నుండి, వారు విముక్తి పొందాలంటే యిది అవసరం.

★

కమ్యూనిస్టులపై కఠోర దమనకాండ-ఇరాన్‌లో

— అలీ ఖవేరి

ఇరాన్ పీపుల్స్ పార్టీ కేంద్రకమిటీ
ప్రధాన కార్యదర్శి

ఇరాన్ పీపుల్స్ పార్టీపై సామ్రాజ్యవాద మద్దతుగల అభివృద్ధి నిరోధక శక్తులు పాశవిక దాడి ప్రారంభించి రెండు సంవత్సరాలు పైగా గడిచిపోయింది. పెట్టుబడిదారీ దేశాల గూఢచారి సంస్థల క్రియాశీల ప్రమేయంతో ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ దమన సంస్థలు ఈ కార్యక్రమాన్ని అతి జాగ్రత్తగా రూపొందించాయి. ఈ నేర రూపకల్పనదారుల నిజమైన ఉద్దేశ్యాలేమిటో తదనంతర పరిణామాలు స్పష్టంగా వెల్లడించాయి; మహోజ్వల ఇరానియన్ విప్లవంపై ఇవి గట్టి దెబ్బతీశాయి.

జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా

ప్రభుత్వ దుర్మార్గపు చర్యలను బేరీజువేస్తూ మా పార్టీ ఇలా పేర్కొన్నది: "ఇరానియన్ ప్రజల ప్రయోజనాలపై, వారి సార్వభౌమత్వం, స్వేచ్ఛలపై, ప్రజాస్వామ్యంపై పెద్ద ఎత్తున ఎట్టి దాడులు జరిగినా, అవి ఎల్లప్పుడూ నిజమైన విప్లవకారులపై దాడులతోనే ప్రారంభమైనాయని ఇరాన్ పీపుల్స్‌పార్టీ (పి పి ఐ) నలుబది సంవత్సరాల చరిత్ర చాటిచెబుతున్నది. పి. పి. ఐ. స్థాపించబడిన నాట నుండి అది అనేకసార్లు అభివృద్ధి నిరోధకుల పైశాచిక వేధింపులకు గురైంది. అనేక మంది పార్టీ నాయకులు. వేల సంఖ్యలో కార్యకర్తలు జైళ్ళలో చిత్రహింసలకు గురై అసువులు బాశారు, ఉరి తియబడినారు, అధికారులు నిర్వహించిన హత్యాకాండలో చంపబడ్డారు ఇరాన్ కమ్యూనిస్టులు మొత్తం 20,000 సంవత్సరాలకు పైగా జైలులో గడిపారు.

విప్లవ క్రమం క్షీణించిన అన్ని సందర్భాలలోనూ అంతకు మునుపు కమ్యూనిస్టు, కార్మిక పార్టీలపై వేధింపు జరిగినట్లు అనుభవం చాటిచెబుతున్నది. ఈ సందర్భంగా నేనొక విషయం గుర్తుచేయదలిచాను. 1949 లోనే పి. పి. ఐ. నిషేధించబడిన వెనువెంటనే షా ప్రభుత్వం బ్రిటన్‌తో సంప్రదింపులు ప్రారంభించింది. ఇరానియన్ ఆయిలుపై శాశ్వతమైన పట్టును ఆ దేశ గుత్త పెట్టుబడిదారులు కోరారు. ఇరానియన్ ప్రజల జాతీయ ప్రయోజనాలకు హానికరమైన తమ పథకాలు అమలుచేయటానికున్న ప్రధాన ప్రతిబంధకాల్లో పి పి. ఐ. ఒకటని ఇరుపక్షాలూ చూశాయనేది సుస్పష్టం.

1953 లో సామ్రాజ్యవాదం మొసాదిక్ నాయకత్వంలోని జాతీయ ప్రభుత్వాన్ని కూలదోశాయి; కమ్యూనిస్టుల పనిపట్టడానికి స్థానిక కీలుబొమ్మలను అందుకు ఉపయోగించుకున్నాయి. వందలాదిని ఉరితీశారు. వేలాదిమందిని ఖైదు చేశారు ఇంతకు మునుపటివలే ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ, ఇరాన్‌పై తిరుగులేని అజమాయిషీ సంపాదించే, దాని సంపదను విదేశీ కంపెనీల, బ్యాంకుల ఇనుప పెట్టెలలోనికి ప్రవహింపజేసే, సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడిదారుల కొరకు మా ప్రజలను కారుచౌక శ్రామికులుగా ఉపయోగించుకునే లక్ష్యాలనే అనుసరించింది. అభివృద్ధి నిరోధకులు ఎప్పటివలె తమ ప్రజాతంత్ర వ్యతిరేక, జాతీయ వ్యతిరేక చర్యలను సమర్థించుకునేందుకు తన ప్రచార ఆయుధాగారం నుండి కమ్యూనిస్టు వ్యతిరేక, సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని బయటకు తీసింది.

1953 లోని అభివృద్ధి నిరోధక తిరుగుబాటు తర్వాత ఇరానియన్ ప్రభుత్వ చట్టబద్ధ అధినేత, నేషనల్ ఫ్రంట్ నాయకుడైన డాక్టర్ మొహమ్మద్ మొసాదిక్‌ని అరెస్టుచేసి, జైలులో పెట్టారు. ఈ నాటకీయ ఘటనలలో అమెరికా, బ్రిటన్‌లు వహించిన పాత్ర గూర్చి తన విశ్లేషణను జైలులో వుండగానే ఆయన ఇలా రాశారు: "కమ్యూనిస్టు ప్రమాదం సాకుతో ఇరానియను ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించి, మా నూనె నిక్షేపాలను మరో నలుబది సంవత్సరాల పాటు కొల్లగొట్ట జూస్తున్న అగ్రరాజ్యాల (అమెరికా, బ్రిటనులని మొసాదిక్ ఉద్దేశ్యం–రచయిత) నిజయితిని సుహృద్భావాన్ని ఎవరైన ప్రశ్నించి వలసిందే."

గత రెండేళ్లకాలంలో సోవియట్ వ్యతిరేకత, కమ్యూనిజంపట్ల వ్యతిరేకత ప్రమాదకరమైన, మునెన్నడూ లేనంతటి తీవ్రస్థాయికి చేరింది ఇస్లామిక్ రిపబ్లిక్ ఎంతగానో మితవాదం వైపు మొగ్గటానికి, ఇరానియన్ బడా బూర్జువా వర్గానికి పూర్తిగా లొంగిపోవటానికి యిదే సాక్షిభూతం.

షా ప్రభుత్వం కూలద్రోయబడిన నాటినుండి సామ్రాజ్యవాదులు నూతన ఇరానియన్ ప్రభుత్వాన్ని ఈ దిశలో నెడుతున్నారు. అమెరికా అధ్యక్షునికి

జాతీయ వ్యవహారాల సలహాదారునిగా ఆనాడున్న జ్బిగ్నూ బ్రెజిన్‌స్కీ. ఇరాన్, దాని పొరుగు దేశాలమధ్య అపనమ్మిక వాతావరణం పెంపొందించ వలసిందిగా సిఫారసు చేశారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌కు సోవియట్ తోడ్పాటు లేకుండా చేయటం, ప్రపంచంలో ఖొమేని ప్రతిష్ఠను అనివార్యంగా దెబ్బతీస్తుందని, మీదు మిక్కిలి అదుపులోకి తేవడానికి దారితీస్తుందన్నది ఆయన వాదన. టెహరాన్ అనుసరిస్తున్న సోవియట్ వ్యతిరేక, కమ్యూనిస్టు వ్యతిరేక విధానాల పర్యవసానంగా రెండు దేశాల మధ్య సంబంధాలలో ప్రస్తుతం పడిన గండి వాషింగ్‌టన్‌కే ఉపకరిస్తుంది. ఇరాన్ లోని పరిణామాలను సామ్రాజ్యవాదులకు ఉపయోగపడేటట్లు వారి రాజకీయ సైద్ధాంతిక ఆకాంక్షలకు అనుగుణంగా వుండేటట్లు చూడటానికి అది సకల ప్రయత్నాలు చేస్తున్నది. ఇరాన్ పాలక వర్గాలు చేబట్టిన మార్గం ఇరాన్ పట్ల యు. ఎస్. ఎస్. ఆర్. అనుసరిస్తున్న శాంతి, మైత్రి, జాతీయ సార్వభౌమత్వం పట్ల గౌరము అనే విధానంతో ఘర్షిస్తున్నది.

కమ్యూనిస్టు వ్యతిరేక, సోవియట్ వ్యతిరేక విధానం ఇరాన్ సార్వభౌమత్వానికి, ప్రగతిశీల అభివృద్ధికి హాని కలిగిస్తుందని, ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుందని, ఇరాన్ పెట్టుబడిదారీ దేశాలపై హెచ్చుగా ఆధారపడవలసి వచ్చేటట్లు చేస్తుందని గత, ప్రస్తుత అనుభవం ప్రాతిపదికగా ఖరాఖండీగా చెప్పవచ్చు. కమ్యూనిజానికి వ్యతిరేకంగా "పవిత్ర యుద్ధం" ప్రకటించినట్టి, అదే సమయంలో అన్ని దేశాల, ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాలరాయటానికి ప్రయత్నిస్తున్న అత్యంత దుర్మార్గపు సామ్రాజ్యవాద వర్గాలతో టెహరాన్ పాలకులు సన్నిహితం కావటానికి ఈ విధానం చాలామేరకు కారణమైంది.

ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకుల వైఖరిలో మితవాదం వైపు ఈ తీవ్రమైన మొగ్గుకు కారణమేమిటి ?

1979 ఫిబ్రవరి విప్లవం దరిమిలా, అంతకుమునుపు షా ప్రభుత్వ క్రూర నిర్బంధంవల్ల మా పార్టీ, యితర ప్రగతిశీల శక్తులు గణనీయంగా బలహీనపడిన వాస్తవాన్ని అనువుగా తీసుకుని మతాధిపతులు రాజకీయాధికారంపై గుత్తాధిపత్యం సంపాదించారు. మొత్తం కార్మికవర్గం, పి. పి. ఐ గడ్డు స్థితిలో నున్నాయి. దేశ పరిపాలన మతాధిపతుల బృందం చేతిలోకి పోయింది. వారి సంకుచితవర్గ, ఏకపక్ష ప్రయోజనాలు ఇస్లామిక్ సమాజ స్థాపనకు వారు చేసే ప్రయత్నాలు, జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని ప్రారంభించిన ప్రజల ఆకాంక్షలతో ఘర్షణ పడుతున్నాయి.

ఈ విప్లవం బడా పెట్టుబడిదారులను, భూస్వాములనూ ఏమాత్రం దెబ్బ తీయలేదు. వారు సామ్రాజ్యవాద రాజ్యాల మద్దతుతో కుట్రలు, కుహకాల సాలెగూడు నేశారు. రిపబ్లిక్ బలహీనంగా వుండగానే దానిని విచ్ఛిన్నం చేసేందుకు లేక

ప్రజల వత్తిడివల్ల ప్రారంభించిన కొన్ని సంస్కరణలను విరమించుకునేలా దాని. పాలకుల మెడలు వంచేందుకు వారాపని చేశారు.

విప్లవం యొక్క బలహీనమైన లింకు ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వమేనని పి.పి.ఐ కి తెలుసు అది తన వర్గ సంకుచిత మనస్తత్వం వల్ల, ఇరానియన్ ప్రజల మెజారిటీ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విప్లవ ప్రజా బాహుళ్యంపై ఆధారపడటాన్ని నిరాకరించింది. నిజమైన ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పే పరిస్థితులను యిది త్రోసిపుచ్చింది. ఇస్లామిక్ రిపబ్లిక్ పాలక వర్గాలు మితవాదం వైపు మరింతగా మొగ్గటానికి మరో కారణముంది. మౌలిక సంస్కరణల కొరకు ప్రజలలోగల ఆకాంక్షపట్ల వారికిగల భయమే అది. నిజమైన విప్లవకర శక్తులలో సమరశీలతను పెంపొందటాన్ని నిరోధించేందుకు దీనివల్ల సకల ప్రయత్నాలూ చేశారు. దీనికితోడు, తన ఆర్థిక స్థితిని, తద్వారా రాజకీయ పలుకుబడిని స్పష్టంగా పెంపొందించుకున్న వ్యాపార బూర్జువా వర్గం వారిని ఈ దిశలో ముందుకు నెట్టింది పాలకవర్గాల విధానం సృష్టించిన ప్రమాదకర పరిస్థితి నుండి బయటపడేందుకు గల ఏకైక మార్గమల్లా, విప్లవానికి విధేయులైన వారందరి భాగస్వామ్యంతో ఐక్య సంఘటనను నిర్మించటమేనని మా పార్టీ అభిప్రాయపడుతున్నది.

ఇరాన్ ఘాతన నాయకులు తాము ప్రజలకిచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించి, దేశ ప్రగతిశీల, ప్రజాతంత్ర శక్తులను నిరంకుశంగా అణచివేసేందుకు పూనుకున్నారు. మా సమాజ రాజకీయ, ఆర్థిక జీవనంలో తన చరిత్ర పొడవునా గణనీయమైన పాత్ర వహించిన పి పి. ఐ. పై అభివృద్ధి నిరోధకులు గట్టి దెబ్బ తీశారు. పార్టీ మార్క్సిజం -లెనినిజం ఆదర్శాలకు ఇంతకు మునుపు, ఇప్పుడు కట్టుబడివుంది; ఇరాన్‌లో నెలకొని వున్న నిర్దిష్ట పరిస్థితులకు సంబంధించి వాటిని సృజనాత్మకంగా అభివృద్ధి చేస్తున్నది. అది పురోగామి సాంఘిక ఆలోచనకు, తత్వశాస్త్రం, సాంఘిక శాస్త్రం పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని అభివ్యాప్తిచేసింది. దాని సభ్యులు - వారిలో శాస్త్రజ్ఞులు, రచయితలు, కవులూ చాలామంది వున్నారు - శాస్త్ర విజ్ఞానం, ఇరాన్ విశిష్ట జాతీయ సంస్కృతి అభివృద్ధికి ఎంతో దోహదం చేశారు.

పి.పి.ఐ కార్యకలాపాలలో మొక్కవోని దేశభక్తి కార్మికవర్గ అంతర్జాతీయతతో గతితార్కికంగా మిళితమౌతుంది. శ్రమజీవుల, యితర నిరుపేదల ప్రయోజనాలకొరకు అది జంకు గొంకు లేకుండా నిలబడుతుంది. ఇరాన్‌లో అతి పెద్ద ట్రేడ్‌యూనియన్ స్థాపించబడింది, ఇరానియన్ ఆయిలు కార్మికుల తొట్టతొలి సమ్మె జరిగింది పార్టీ నాయకత్వం క్రిందనే. దేశీయ రాజకీయరంగంపై కార్యా

ధరణలకు శాంతి, ఉద్రిక్తోపశమన కొరకు, మానవాళిపై తన అభీష్టాన్ని రుద్దటానికి ప్రయత్నిస్తున్న అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా మన గోళంలోని ప్రజలు సాగిస్తున్న పోరాటానికీ గల సంబంధాన్ని పి.పి.ఐ. నిరంతరం వక్కాణిస్తూంది.

జాతీయ స్వాతంత్ర్యం కొరకు పోరాటంలో ఇరాన్ పీపుల్స్ పార్టీ అగ్రగామి దళంలో వుంది. 1979 లో జరిగిన షా వ్యతిరేక విప్లవానికి దాని కార్యకలాపాలు ప్రధాన ప్రాతిపదికలుగా వున్నాయి. ప్రజా ఉద్యమ నడకను, స్వభావాన్ని అవి ప్రభావితం చేశాయి. నేటికీ కూడా, తనపై కురిపిస్తున్న ఘాతాలకు తలొగ్గకుండా, ఆంతరంగిక అభివృద్ధి నిరోధకుల దాడినుండి విప్లవ ఆదర్శాలను పరిరక్షించగలిగిన ఐక్య ప్రజా సంఘటన ఏర్పాటుకొరకు మా పార్టీ తన కృషిని కేంద్రీకరిస్తున్నది. ఇరానియన్ వ్యతిరేక కుట్రలను, సామ్రాజ్యవాద కూహకాలను అవిరామంగా బట్టబయలు చేస్తున్నది.

మా పార్టీ యొక్క ఈ "పాపాలకు" తోడు, మా పార్టీపై అభివృద్ధి నిరోధకులు దాడిచేయటానికి వారిని ప్రేరేపించిన మరో కారణముంది. పీడితవర్గాల కోర్కెలను, సమాజ పరివర్తన కొరకు పి.పి.ఐ. సూచించిన నిర్దిష్ట, శాస్త్రీయ కార్యక్రమాన్ని పాలకులు తిరస్కరించిన తర్వాత, అది ప్రజాబాహుళ్యం దృష్టిలో మరింత ఆకర్షణను పొందింది.

వ్యవసాయ సంస్కరణలను బడాభూస్వాముల ఎస్టేట్‌లను స్వాధీనం చేసుకోవటాన్ని విదేశీ వాణిజ్యంపై ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని, న్యాయమైన కార్మిక శాసనాన్ని కోరుతున్న మా పార్టీ సుస్పష్ట వైఖరి. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకుల బోళా, మత సంబంధిత ఉద్దేశ్యాలతో కూడిన పిడివాద వాగాడంబరంతో పూర్తిగా విభేదిస్తున్నది. ప్రజల సంక్షేమంపట్ల వారెంత తక్కువగా శ్రద్ధ చూపారో అంత ఎక్కువగా వాగాడంబరం ప్రదర్శించారు ప్రజలను దోచుకుంటున్న సంపన్నులకు మీ ఆకలిని ఒక మోతాదులో వుంచుకోవలసిందని వారు విజ్ఞప్తి చేశారు. ఇదెలా వుందంటే మేకపిల్లను విడిచిపెట్టమని తోడేలును ప్రాధేయపడినట్లుంది. పేద ప్రజలకు ఏమని విజ్ఞప్తి చేశారంటే అన్ని కడగండ్లనూ ఓర్మితో భరించండి, భువిపై సంతోషం గూర్చిగాక స్వర్గంలో సుఖం గూర్చి యోచించమన్నారు. పవిత్ర షియా నగరమైన కుమ్‌లో రిపబ్లిక్ అధ్యక్షుడు ఖొమేని చేసిన ప్రసంగంలో ఈ ప్రకటనలు స్పష్టంగా వున్నాయి ఇరానియన్ విప్లవం "వర్గాలు, ఎస్టేట్ల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసింది" అని ప్రకటించి ఆయన శ్రోతలను ఆశ్చర్యంలో ముంచెత్తారు

ఇరానియన్ నాయకులు ఇటువంటి ప్రకటనలతో ప్రజల కళ్ళముందు తమకు తాముగా బట్టబయలైనారు. ప్రజల సాంఘిక-ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తామని పాలకవర్గాలు చేసిన వాగ్దానాల విశిష్టతను పి పి ఐ. నేర్పుగా తేటతెల్లం చేసింది.

సంక్షోభ పరిస్థితికి దేశ సాంఘిక-ఆర్థిక వెనుకబాటుతనానికి కారణాలను వివరించింది. ఫలితంగా శ్రమజీవులు, ముఖ్యంగా కార్మికులు ప్రభుత్వ వాగ్దానాలలో విశ్వాసాన్ని విడనాడారు.

పార్టీ కార్యకలాపాలను నియంత్రించే బర్బరత్వ చర్యలు విప్లవానంతరం వెనువెంటనే ప్రారంభమైనాయి. పి. పి. ఐ. సాంఘిక - ఆర్థిక కార్యక్రమంపట్ల పెరుగుతున్న ప్రజాదరణ తమ స్వంత పలుకుబడిని కోతపెడుతున్నట్లు ఆతదుపరి గుర్తించి, దేశనాయకులు కమ్యూనిస్టులపై హింసాత్మక దాడులను పెంపుచేశారు. బూటకపు సాకులతో, లేక అసలు ఎట్టి సాకు లేకుండానే ప్రభుత్వం ఆంక్షలు విధించింది. పి. పి. ఐ. సభ్యులను అరెస్టు చేసింది. దాని ప్రాథమిక సంఘాలకు వేధించింది, కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఈ దుర్మార్గపు పని హెజ్‌బొల్లా హి, (అల్లా పార్టీ సభ్యులు) అని తమకు తామే పిలుచుకునే ఉన్మాద మఠాలకు అప్పగించబడింది వారికి దుడ్డుకర్రలు కవచాలు, చివరకు తుపాకులు సైతం యిచ్చారు. ప్రజల ఆగ్రహానికి గురి అవుతామన్న భయంతో తొలుత ఈ మఠాల దుర్మార్గాలకు బాధ్యత స్వీకరించటానికి ప్రభుత్వ నాయకులు సంకోచించారు.

విప్లవాన్ని పరిరక్షించటంలో కమ్యూనిస్టు ప్రెస్ వహించిన ముఖ్యమైన పాత్ర కూడా అభివృద్ధినిరోధకులకు బాగా తెలుసు. ఆ కారణంగానే, మా కేంద్ర వార్తాపత్రిక నమీ మార్దమ్ (పి. పి. ఐ. వార్తా పత్రిక మార్దమ్ పేరు 1980 లో మార్చబడింది) పి. పి. ఐ. పై పెద్ద ఎత్తున దుష్ప్రచారం ప్రారంభించటానికి సంవత్సరం ముందే నిషేధించబడింది. అంతకు మునుపు హెజ్ బొల్లాహి పార్టీ కేంద్ర కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుని దానిని, అందులోని పెద్ద లైబ్రరీని ధ్వంసం చేసింది. పాలకులు పి. పి. ఐ. పై పెద్ద దెబ్బతీసి ముందు 300 మందికి పైగా పార్టీ సభ్యులను, క్రియాశీలురను జైలులో పెట్టారు. కమ్యూనిసులపై తప్పుడు ఆరోపణలు బనాయించేందుకు మా ప్రత్యర్థులు చిత్రహింసలకు, బెదిరింపులకూ ఒడిగట్టారు.

ప్రగతిశీల పార్టీలు, సంఘాలను ధ్వంసం చేసేందుకు తమ సన్నాహాలకు తోడు, సంపన్నులైన విప్లవ ప్రతిఘాత భూస్వాములకు ఆస్తులు తిరిగి యివ్వాలని పాలకులు తలపెట్టారు. షరియాత్ (ఇస్లామిక్ శాసనం) భావన కనుగుణంగా రాజ్యాంగాన్ని ఆచరించటాన్ని పరిశీలిస్తుండే సంస్థ అయిన కౌన్సిల్ ఆఫ్ గార్డియన్స్, శ్రమజీవుల ప్రయోజనాలను ఏమాత్రం కాపాడే శాసనాన్ని అయినా తిరస్కరించేందుకు మతపరమైన కారణాలను చూపసాగారు.

వేధిస్తున్న సాంఘిక, ఆర్థిక సమస్యల నుండి ప్రజలను ప్రక్కకు మరల్చేందుకు, వారి అనాదరణను కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టేందుకు,

భయోత్పాత వాతావరణాన్ని సృష్టించేందుకు, ప్రజాస్వామ్య అవశేషాలను రద్దు చేసేందుకు ప్రభుత్వం పాటుబడింది. తద్వారా ప్రజాగ్రహ వెల్లువనుండి తమను తాము కాపాడుకోవటానికి ప్రయత్నిస్తున్నది.

ఆఫ్ఘన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ పట్ల శతృత్వ వైఖరిని చేబటిన, ఇరాక్‌కు వ్యతిరేకంగా యుద్ధం కొనసాగించగోరుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని మా పార్టీ ఎండగట్టడంలో తీవ్రమైన "పాపాన్ని" ప్రభుత్వం చూసింది. తమ మతతత్వ - రాజకీయ సూత్రాలతో కూడిన రాజ్య వ్యవస్థను - ఇరాన్ వెలుపలకు ఎగుమతిచేసే ఏకైక లక్ష్యంతో ఖొమేని, ఆయన హంగుదార్లు ఇరాక్ పై యుద్ధం సాగిస్తున్నారు.

ఈ పరిస్థితిలో అభివృద్ధి నిరోధక మత పీఠానికి, ఇరానియన్ బడా భూస్వాములకు, పెట్టుబడిదారులకు పి.పి.ఐ. కంటగింపు కావడం మాత్రమే గాక మా దేశంలో ప్రపంచ సామ్రాజ్యవాదుల ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదుల పథకాలు నెరవేరటానికి ప్రధాన ప్రతిబంధకంగా కూడా వుంది. కమ్యూనిస్టుపార్టీ పై ముఖాముఖీ దాడి ప్రారంభించాలని ప్రభుత్వం అంతిమంగా దీనివల్లే నిర్ణయాని కొచ్చింది.

భయానక వాతావరణం

అమెరికా సి.ఐ.ఎ బ్రిటిష్ గూఢచారి సంస్థ ఇజ్రాయిలీ మొస్సాద్, షా కాలంనాటి సావక్‌కు వారసత్వంగా కొత్తగా ఏర్పాటు చేయబడిన సావమల సహాయంతో, ఇరాను నిజమైన దేశభక్తులపై బురద జల్లటానికి "డాక్యుమెంట్లను" సేకరించటం ప్రారంభించింది. అయితే వారికి వ్యతిరేకంగా ఎట్టి సాక్ష్యాధారాలూ లభించకపోవటంతో (అటువంటి సాక్ష్యాధారాలు అసలు వుంటే కదా) వారి ప్రాసిక్యూటర్‌లు ఇప్పుడు ఎత్తుగడలు మార్చారు. ఖైదీలనుండి స్వయం అంగీకార" ప్రకటనలు సంపాదించటానికి వారిప్పుడు ప్రయత్నిస్తున్నారు

చిత్రహింసలు అమలు జరిపేవారు సాగిస్తున్న భయానక కృత్యాల గూర్చి ఎక్కువ సమాచారం, మా కామ్రేడ్ నిర్బంధించబడి వున్న జైళ్ల నుండి బయటకు చేరవేయబడుతున్నది. ఇస్లామిక్ రిపబ్లిక్ చిత్రహింసల నిపుణులు మధ్య యుగాల నాటి పాశవిక కృత్యాల అపార అనుభవాన్ని నాజీ జర్మనీ గెస్టాపో నరహంతకుల, వియత్నాంలో పని చేసిన అమెరికను శాడిస్టుల, ఆక్రమిత అరబ్ భూభాగాలపై ఇజ్రాయిలీ దండయాత్రికుల అనుభవాన్ని ఆకళింపు చేసుకున్నారని చెప్పటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

హంతకుని పని అల్లా తనచే బాధింపబడుతున్న వ్యక్తిని శారీరకంగా, మానసికంగా పనికి రాకుండా చేయటమే. అనేకమంది ఖైదీలకు పరిసర ప్రపంచంతో మాటద్వారా, దృష్టిద్వారా సంబంధం లేకుండా చేయబడింది. ఖైదీల కళ్లకు గంతలు కట్టి నెలల పర్యంతం అలా చీకటి పాలేస్తున్నారు. ఈ "ప్రయోగ" ఫలితాన్ని ఖైదీకి చూపడానికి అప్పుడప్పుడు అతని కళ్ల కట్టు విప్పుతుంటారు. ఇలా చేసిన ప్రతిసారీ ఆ బాధితుడు తను క్రమేసి దృష్టి కోల్పోతున్నట్లు, అంధత్వానికి చేరువలో వున్నట్లు అనుభూతి పొందుతాడు. అవమానకర దుష్కృత్యాలు ఇంకా ఎన్నో రకాలు - వైరుతో బాదటం, గోళ్ళు బయటకు లాగటం లేక వాటిక్రింద సూదులు గ్రుచ్చటం, ఎముకలు విరచటం, విద్యుత్ స్టౌపై నగ్నంగా కూర్చునేటట్లు చేయటం; శరీర చర్మంలో కొంత భాగాన్ని లాగివేసి అపస్మారకానికి గురయ్యేదాకా రక్తం కారుతూ వుండేట్లు చేయటం, తలక్రిందులుగా నిలబెట్టి కొరడాతో కొట్టడం లేక శరీరంలోని సున్నిత భాగాలద్వారా విద్యుచ్ఛక్తిని ప్రసరింపజేయటం. అనేక మహిళా ఖైదీలు మానభంగం చేయబడినారు. వారి నాడీ వ్యవస్థను చెడగొట్టడానికి రసాయనాలు ఉపయోగిస్తున్నారు ఇతరులను బెదరగొట్టడానికి వారి కళ్ళముందే కొందరు ఖైదీలను చంపారు తరచూ నకిలీ ఉరితీతలు నిర్వహించబడుతున్నాయి.

ఈ విషాదకర జాబితాను అనంతంగా పొడిగించవచ్చు. "సత్య సంరక్షకుల" మని "అవిశ్వాసంపై విశ్వాసం విజయం" కొరకు పోరాడుతున్న యోధులమని తమని తాము పిలుచుకుంటున్న వారి ప్రోత్సాహంతోనే ఇదంతా జరుగుతున్నది.

చిత్రహింసల ద్వారా సంపాదించిన నేర అంగీకారాలను గుర్తించటాన్ని రాజ్యాంగం నిరాకరిస్తున్నా, ఇస్లామిక్ రిపబ్లిక్ చిత్రహింసలు ఆచరించబడుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం దాచటంలేదు. మానవ హక్కులను పాటిస్తున్నట్లు ఇరానియన్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవటంలేదని, సంబంధిత పత్రము (మానవ హక్కులపై ఐరాస సాధారణ పత్రం), యితర పత్రాలు ఇరానియను ప్రభుత్వం ఆమోదించే కొరడాలు, వైరు, కేబులు, కత్తులు ఎవిన్ జైలులో, యితర జైళ్లలో చిత్రహింసాపరులు ఉపయోగిస్తున్న "పనిముట్లు" అన్నమాట. అక్కడ వారు 1,00,000 మందికి పైగా రాజకీయ ఖైదీలను ప్రపంచాభిప్రాయానికి దూరంగా చిత్రహింసలు పెడుతున్నారు.

ఆర్గాన్ రాష్ట్ర ప్రభుత్వ (రాజు పదవీచ్యుతి అనంతరం ఏర్పడింది) ప్రతినిధి ఎమిర్ ఇంతెజామ్ అంగీకరించిన విషయమే ఇందుకు అద్భుతమైన సాక్ష్యాధారం. నిర్ణయాలను ప్రామాణికం కాదని ఐక్యరాజ్య సమితిలోని ఆ ప్రభుత్వ ప్రతినిధి రజావి - ఖొరసని ఖరాఖండీగా ప్రకటించారు. "మేము గుర్తించనటువంటి దానిని

మేము ఉల్లంఘించామని మమ్మల్ని విమర్శించవద్దని మేము కోరుతున్నాం" అని ఆయన అన్నారు. పార్లమెంటు ఛైర్మను రఫ్సాంజాని ఏమంటున్నారంటే, చిత్ర హింసా శిక్షను ఇస్లామ్ గుర్తిస్తున్నందున, ఖైదీలను ప్రశ్నించి కూపీలు తీసే పనిలో ఉపయోగించే పద్ధతులను చిత్రహింసగా పరిగణించ వీల్లేదు। నిప్పు, ఇనుము, చెప్పులుకుట్టే ఆరె, కోట్లాది డాలర్ల వ్యయంతో సావక్ కొరకు షా ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రత్యేక పరికరాలలో అత్యధికం ఉపయోగించ బడుతున్నాయి.

"కమ్యూనిస్టులను వేధించడంతో కొత్త భద్రతా సంస్థ తన పనిని ప్రారంభించింది" అని మార్దమ్ పత్రిక 1979 ఏప్రిల్‌లోనే రాసింది. సావక్‌లో నున్న ప్రత్యేక కమ్యూనిస్టు వ్యతిరేక డిపార్టుమెంటు సావమలో కూడా వుంది దాని సభ్యులనేకమంది డాక్యుమెంట్లు ఫోర్జరీ చేయటంలో, "అంగీకార ప్రకటనలు" రాబట్టే పద్ధతులలో అమెరికాలో, ఇజ్రాయిల్‌లో శిక్షణ పొందారు. బడా పెట్టుబడిని పరిరక్షించే, కమ్యూనిజానికి వ్యతిరేకంగా పోరాటం సాగించటంలో చురుకుగా పాల్గొనే ఇస్లామిక్ రిపబ్లిక్ పాలకులను దాని సిబ్బంది, వనరులు సేవిస్తున్నాయి.

పి పి ఐ పై ఇరాన్ పాలకులు దాడి ప్రారంభించిన తర్వాతనే నూతన ఇరాన్ ప్రభుత్వంలో సామ్రాజ్యవాద వర్గాలకు విశ్వాసం పెరగడం ఆరంభం కావడం ఈ సందర్భంగా గమనార్హం. విలియమ్స్‌బర్గ్ (1983) లో జరిగిన ఏడు ప్రధాన పెట్టుబడిదారీ దేశాల సమావేశంలో యిది ప్రత్యేకించి వ్యక్తమైంది. ఇరానియన్ నాయకుల విధానాలలో మితవాదం వైపు మొగ్గుకు ఆ సమావేశంలో తోడ్పాటు, ఆమోదం ప్రకటించబడింది. ఈ సమావేశమైన తర్వాత, అంతకు కొద్దికాలం ముందు ఇరాన్ కల్లోలంలో వుందని వక్కాణించిన పశ్చిమ దేశాల వ్యాపారులు అనేకమంది మధ్యప్రాచ్యంలో అత్యంత లాభదాయకమైన మార్కెట్‌గా మా దేశాన్ని చూడసాగారు.

పి. పి. ఐ పై దాడులు ప్రారంభమైన రెండు నెలల తర్వాత అమెరికా పత్రికలు ఇలా రాశాయి : ఇరాన్‌కు అన్నిరకాల ఆయుధాల అమ్మకాన్ని బహిష్కరించబడినప్పటికీ అనేక వందలకోట్ల డాలర్ల విలువ చేసే ఆయుధాలు ఇరాను చేరినట్లు అమెరికన్ విదేశాంగ శాఖకు లభ్యమైన సమాచారం తెలుపుతోంది.

నిందల కట్టుకథ తీరు

సామ్రాజ్యవాదానికి, ఆంతరంగిక అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా పి పి ఐ అనేక సంవత్సరాలుగా కృతనిశ్చయంతో పోరాడుతున్నది స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు ద్రోహం చేయటానికి వ్యతిరేకంగా, శ్రమజీవుల హక్కుల పరిరక్షణ కొరకు నిలకడగా పోరాడిన మా పార్టీని చిత్రహింసల ద్వారా లేక జైళ్లలో

పెట్టడంద్వారా విచ్ఛిన్నం చేయజాలమని మా శత్రువులకు బాగా తెలుసు. పి.పి.ఐ యొక్క స్పష్టమైన, నిజాయితీతో గూడిన వైఖరి ఆకర్షణీయ శక్తిపట్ల తమ భయాన్ని వారు దాచుకోలేరు. ఈ భయం ప్రతిధ్వనిని, ఉదాహరణకు కౌన్సిల్ ఆఫ్ గార్డియన్స్ సభ్యుడైన అయతుల్లా జన్నాతి మాటలలో వినిపించింది. పి.పి.ఐ పై దాడి ప్రారంభించబడిన వారం రోజుల తర్వాత ఆయన వాస్తవానికి ఇరాన్‌లో మా పార్టీ బలాన్ని, పలుకుబడిని ధృవీకరించారు. ఆయన ఇలా అన్నారు. "వారు (పి.పి.ఐ సభ్యులు - రచయిత) చాలా కాలంగా సైద్ధాంతిక, విద్యా కృషి గావించిన విషయాన్ని వక్కాణించవలసి వుంది. ఇది పేద ప్రజల ప్రయోజనాలను సేవిస్తున్నదని వారు చెబుతూ వచ్చారు దోపిడిని, పీడినను అసహ్యించుకునే అనేకమంది దానిని విశ్వసించారు పోరాట బరిలో పి.పి.ఐ పక్షాన వుండటం ద్వారానే కార్మికులు, రైతులకు సహాయపడగలమని, పేదల హక్కులు పరిరక్షించగలమని నిర్ణయించుకున్నారు." అయితే అదేసమయంలో ఇస్లామిక్ రిపబ్లిక్ యితర నాయకులవలే జన్నాతి కూడా మాకు మా వ్యతిరేక తాత్విక ధోరణులకు మధ్యగల భేదాలను తగ్గించటానికి ప్రయత్నిస్తూ, సాంఘిక న్యాయం నెలకొల్పేందుకు పార్టీ చేస్తున్న కృషిలోని మూల వస్తువును ఉద్దేశ్యపూర్వకంగా వక్రీకరించారు.

వృత్తిపరమైన వాగాడంబరులు నిజమైన దేశభక్తులపై తమ దాడులకు మతపరమైన ముసుగు తొడుగుతారు. అయితే, విప్లవ సంవత్సరాల కాలంలో ప్రజలు సంతరించుకున్న రాజకీయ చైతన్యంవల్ల వారు సముపార్జించుకున్న పోరాట అనుభవంవల్ల, సంక్లిష్ట రాజకీయ, సైద్ధాంతిక సంఘర్షణలను విశ్లేషించి చూడగల వారి సామర్థ్యంవల్ల అభివృద్ధి నిరోధకులు గతంలో అంత సమర్థవంతంగా మతపరమైన సాకులను పార్టీకి వ్యతిరేకంగా ఇంకెంతమాత్రమూ ఉపయోగించజాలరు అందువల్ల నాస్తికత్వం అనే "సాంప్రదాయిక" ఆరోపణకు తోడు, ఇరానియన్ అభివృద్ధి నిరోధక మతాధిపతులు పి.పి.ఐ. పై "గూఢచారి చర్యల" ఆరోపణ మోపుతున్నారు

ఈ సందర్భంగా మా పార్టీ విదేశీ కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమంపై "ఆధారపడినటిది" అని ప్రచారం చేస్తున్నారు. ఇరానియన్ ప్రచార కేంద్రాలు వ్యాప్తిచేస్తున్న నిందలను ఎండగడుతూ, ప్రవాసంలోని పి. పి. ఐ. కమిటీ 1983 మే 4 ప్రకటనలో ఇలా పేర్కొన్నది. "మా పార్టీ విధానాన్ని మాస్కో నిర్దేశిస్తున్నట్లు, దాని అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నట్లు సాగించబడుతున్న బూటకపు ప్రచారం, ఇస్లామిక్ రిపబ్లిక్‌లోని దాని ప్రేరేపకులకు గాని, లేక ఈ సంఘటిత దుష్ప్రచారం వెనకున్న వారికిగానీ ఖ్యాతి తెచ్చిపెట్టదు. ఇటువంటి బూటకపు ప్రచారాన్నే హిట్లర్, ముస్సోలినీ సాగించారు. పి. పి. ఐ. విధానం యితర సోదర పార్టీలు, సంస్థలకు సన్నిహితంగా వుండటం వాస్తవం, అయితే అంతమాత్రాన అది వారిపై ఆధార

పడి వున్నట్లు అర్థంకాదు. లేక మమ్మల్ని 'స్వతంత్రులు'గా సామ్రాజ్యవాదులు. వారి అనుయాయులు గుర్తించే నిమిత్తం, మా విప్లవంతో సహా జాతీయ విముక్తి ఉద్యమాలకు సహాయపడుతున్న సోషలిస్టు దేశాలు సోదర పార్టీలు అనుసరిస్తున్న శాంతి విధానంతో మేమెన్నడూ విభేదించము."

అరెస్టు చేయబడిన మా కామ్రేడ్స్‌ను దాదాపుగా చట్టనిషిద్ధం చేశారు. చట్టరీత్యా ప్రాతినిధ్యం వహించే హక్కు నాస్తికులకు లేదని నరహంతకులు సిగ్గువిడిచి చెబుతున్నారు న్యాయవాదులను ఉపయోగించుకునే అవకాశాన్ని రాజకీయ ఖైదీలకు నిరాకరిస్తూ, వారిని నాలుగు గోడల మధ్య విచారిస్తున్నారు. ప్రభుత్వం మరో తప్పుడు పద్ధతికి కూడా ఒడిగట్టింది. అదే బహిరంగ పశ్చాత్తాపం. మనిషి లోని చైతన్యాన్ని, ప్రతిఘటనా సంకల్పాన్ని అణిచివేసే మానసిక చికిత్సా పద్ధతులు, ఇతర సాధనాల ద్వారా ఖైదీలకు భయంకరమైన చికిత్సచేసి వీరిని బయటకు తీసుకు వస్తారు. అయినప్పటికీ. ఈ విచారణ తంతు నిర్వాహకులు న్యాయమైన విచారణ అనే బూటకాన్ని, అధికారులు కోరినట్లుగా న్యాయస్థానాల "స్వతంత్రత" "ఇస్లామిక్ న్యాయం" అనే వాటిని సృష్టించటానికి ప్రయత్నిస్తున్నారు. "ఒంటరిగా న్యాయమూర్తి వద్దకు వెళ్లటానికి అతను సంతోషిస్తాడు" అనే ఇరానియన్ నానుడిని ఇదంతా గుర్తు చేస్తోంది. వాస్తవానికి ప్రభుత్వం, సత్యంద్వారా తనను బట్టబయలు చేసే అవకాశాన్ని తన బాధితులకు నిరాకరించే ముందు జాగ్రత్త తీసుకుంటూ, "న్యాయమూర్తి వదకు ఒంటరిగా వెళ్లింది."

ఇరానియన్ టెలివిజనులో ప్రదర్శించే చిత్రాలను విశ్లేషించినట్లయితే, పెట్టుబడిదారీ దేశాలలో కొనుగోలు చేసిన అధునాతన ఔషధ ప్రక్రియల వినియోగం ధృవీకరించబడుతుంది. ఆలోచించగల, తర్కించగల సామర్థ్యాన్ని కోల్పోయిన బాధితులు వీటిలో తమ "నేరాలను" గూర్చి మాట్లాడుతారు. బాధితుల ముఖ కండరాలు కదిలే తీరు, మాట్లాడే పద్ధతిని బట్టి వారికి మందులు యిచ్చినట్లు, వారు అమానుష బాధలకు గురిచేయబడినట్లు సందేహానికి తావులేకుండా వెల్లడి అవుతున్నట్లు ఆ చిత్రాలను చూసిన డాక్టర్లు ఏకగ్రీవంగా అభిప్రాయం వ్యక్తం చేశారు.

పారిస్‌లోని ఇరానియన్ రాయబారికి ఫ్రెంచి ఆరోగ్య, సాంఘిక సేవల కార్మికుల సమాఖ్య అందజేసిన నిరసన ఇలా పేర్కొన్నది. "భౌతిక, మానసిక సంబంధమైన ఒత్తిళ్ళ ద్వారా రాబట్టిన "అంగీకారాలను" లక్షలాది ఫ్రెంచి ప్రజలు తిలకించారు. ఖైదీలు తమ వ్యక్తిత్వాలను అణచివేసిన, నాశనం చేసేనంతటి పెద్ద మోతాదులో వారు రసాయినాల ప్రభావంలో వున్నారని సుస్పష్టమౌతున్నది."

పి.పి.ఐ. సభ్యులతో సహా రాజకీయ ఖైదీల పరిస్థితిని అధ్యయనం చేయటానికి డాక్టర్లు, లాయర్లు, పాత్రికేయులతో కూడిన ప్రాతినిధ్య బృందాలను

ఇరాన్‌కు పంపడానికి ఫ్రెంచి ప్రజాతంత్ర న్యాయవాదుల సంఘం, పశ్చిమ జర్మనీకి చెందిన 196 మంది ప్రముఖ న్యాయవాదులు తదితరులతో సహా అనేక ప్రగతిశీల సంఘాలు తమ సంసిద్ధతను ప్రకటించాయి. అయితే ఇస్లామిక్ రిపబ్లిక్ పాలకులు,ఇరానియన్ జైళ్లలో రాజ్యమేలుతున్న అరాచకత్వం గూర్చిన సత్యమైన సమాచారం ఎక్కడ బయట పడుతుందో నన్న భయంతో ఈ ప్రతిపాదనలను తిరస్కరించారు.

మధ్య యుగాలనాటి పద్ధతులను పునరిద్ధరించడం ద్వారా దేశాన్ని "ఇస్లామీకరణ" చేసే నిమిత్తం ప్రస్తుత ప్రభుత్వ ముఖ్య నాయకులు మానవత్వం, నీతి నియమాలకు సంబంధించిన ఏ సూత్రాలనూ శిరసావహించటానికి తిరస్కరిస్తున్నారు. ఇరానియన్ గడ్డపై ఇస్లామ్ వర్ధిల్లేటట్లు చేసే నిమిత్తం పది లక్షల మందిని రూపుమాపడం ఎంతైనా అనుమతించదగినదేనని టెహరాన్ "విప్లవ" ప్రాసిక్యూటర్ కార్యాలయ మాజీ అధ్యక్షుడు, టెహరాన్‌లోని ఎవిన్ జైలు మాజీ ముఖ్య వార్డన్ అయిన లజెవర్ది ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు. ప్రభుత్వ అధినేత, ఇస్లామిక్ రిపబ్లిక్ అధికారిక సిద్ధాంతం ప్రతిపాదకుడు అయిన అయతుల్లా ఖొమేని విదేశీ "అతిథుల"తో (ఆఫ్ఘన్ ప్రజలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న బందిపోటులు కూడా అందులో వున్నారు) మాట్లాడుతూ ఆయన దృష్టిలో నిజమైన ముస్లింలు కానటువంటి వారిని ఖైదు చేయటాన్ని హింసించటాన్ని, చంపడాన్ని సైతం తాను ఆమోదించనని చెప్పారు. "ఖురాన్‌లో ఇలా చెప్పబడింది. దేవుని విశ్వసించేటటువంటి ముస్లింలపట్ల సోదరునిగా వుండుము అటువంటి వానిగూర్చి అది ఇలా చెప్పింది. వారిని కొట్టు, చంపు, జైలులో పెట్టు!"

ఈ అభిప్రాయాలు, చర్యలను ఆ దుర్మార్గపు మధ్య యుగ కాలాల్లో యూరప్‌లో మత భ్రష్టులుగా చర్చి పరిగణించిన వారిని హింసించిన, రూపు మాపిన మత విచారణలతో ఎవరైనా, అనైచ్ఛికంగా పోలుస్తారు నేడు, ఇరువదవ శతాబ్దం అంతానికి రానుండగా ఇరాన్ పాలకులు బాయినెట్‌లు, పెట్రో డాలర్ల సహాయంతో అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు.

అయితే అసహ్యించుకోబడిన షా ప్రభుత్వాన్ని కూలద్రోసిన మా పార్టీ వీర ప్రజానీకం ప్రస్తుత ప్రభుత్వంతో పోరాడటానికి మున్నెన్నటికన్నా క్రియాశీలంగా ముందుకు వస్తున్నారు. హంతకులు, వారికి మద్దతు ఇస్తున్నటువంటి వారు తమ నీచమైన నేరాలకు మూల్యం చెల్లించవలసిన సమయం వస్తుందని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. శత్రువులు, కుట్రలు సాగిస్తున్నప్పటికీ స్వేచ్ఛ, సాంఘికన్యాయం, శాంతి ఇరానియన్ గడ్డపై విజయం సాధించే రోజు వస్తుంది. ఇరానియన్ ప్రజల పార్టీ భయానకమైన అవరోధాలకు వ్యతిరేకంగా నేడు పోరాటం సాగిస్తున్నది ఇందుకొరకే. ★

పెట్టుబడిదారీ సమాజంలో కళాకారులు

రోజర్ సామ్ విల్లీ

బెల్జియన్ కమ్యూనిస్టు కళాకారుడు

యూరప్‌లోని పెద్ద పట్టణాలలో గల భూగర్భ రైల్వే స్టేషన్‌లలో కెల్లా బ్రస్సెల్స్ భూగర్భ రైల్వేకు చెందిన హాంకర్ స్టేషన్‌కు ఒక ప్రత్యేకత వుంది. దాని విశిష్టత యేమిటంటే ఆ స్టేషన్ ప్రవేశద్వారం వద్ద కొట్టొచ్చినట్లు కనిపించే అతి పెద్ద కుడ్యచిత్రం ఒకటుంది. ఈ కుడ్యచిత్రం పేరు "మనకాలం". ఈ చిత్రాన్ని మొట్టమొదటిసారిగా చూసేవా రెవరయినా సరే అక్కడే శిలాప్రతిమలా నిలబడి ఆ బొమ్మకేసి కళ్ళప్పగిస్తూ తాత్కాలికంగా సర్వస్వమూ మరచిపోవలసిందే. 20 శతాబ్దానికి చెందిన యీ కాంక్రీట్ కుడ్యచిత్రానికి సంబంధించిన ప్రతి అంశమూ విశిష్టతను సంతరించుకుంది. ఈ బొమ్మ సైజు 6'0 చదరపు మీటర్లు. ఎత్తు తొమ్మిది మీటర్లు. దీని ఆకృతి, వర్ణ సమ్మేళనం, సుదీర్ఘ ఆకారం అన్నీ విశిష్టతలే; కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇది చిత్రించబడిన తీరు, దీనిలోని సజీవ స్వభావం అద్భుతంగా వున్నాయి. ఇందులోని సజీవ స్వభావం ద్వారా కళాకారుడు మన కాలంయొక్క పరస్పర విరుద్ధ స్వభావాన్ని స్పష్టంగా వ్యక్తం చేశాడు.

వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ సంపాదకవర్గ సభ్యుడు సెర్గీ యాస్ట్రెంబెస్కి ఇటీవల బ్రస్సెల్స్ వెళ్ళిన సందర్భంగా ఆ కుడ్య చిత్రాన్ని రూపొందించిన సుప్రసిద్ధ కళాకారుడు రోజర్ సామ్ విల్లీని కలిసి సంభాషించారు. రోజర్ సామ్ విల్లీ బెల్జియన్ కళాకారుడు, కమ్యూనిస్టు. ఇరువురి సంభాషణా సారాంశాన్ని యిక్కడ ప్రచురిస్తున్నాం.

ప్రశ్న : "మనకాలం" కుడ్యచిత్రం రూపొందించడానికి ముందు కూడా కుడ్య చిత్ర కళాకారులుగా మీరు అందరికీ తెలిసినవారే. ముఖ్యంగా వాస్తవికతను,

పెద్ద సైజు పెయింటింగ్‌లను అభిలషించే వారుగా మీరు పరిచితులే. అయితే హాంకర్ భూగర్భ రైల్వేస్టేషన్‌లోని యీ కాంక్రీట్ కుడ్య చిత్రానికి మీ అన్ని చిత్రాల కంటె ఒక విశిష్టత వుంది. దానిని మీరు రూపొందించిన తీరు గురించి, ఆ కళాఖండం భావం గురించి, వర్తమాన తరం యొక్క బెల్జియన్ పెయింటింగ్‌లో కుడ్యచిత్ర రచనకు గల ప్రాముఖ్యం గురించి వివరిస్తారా?

సమాధానం : నేను ఆఖరు ప్రశ్నతో ప్రారంభిస్తాను. ఎందుచేతనంటే, వర్తమాన బెల్జియన్ కళలోని ఒక ముఖ్యమైన సమస్యను అది లేవనెత్తుతున్నది. మా సామాజిక వ్యవస్థ ప్రజలకోసం కళను ప్రోత్సహించదు. కారణమేమిటంటే మా సామాజిక వ్యవస్థలో వున్నతవర్గాలదే పెత్తనం; సామూహిక ప్రజా సంక్షేమం కంటె ప్రైవేట్ వ్యక్తుల ప్రయోజనాలకే ఇక్కడ ఎక్కువ ప్రాముఖ్యం. కళాత్మక వ్యక్తీకరణ; కళా రచనల పంపిణీ, అన్నీ కూడా మార్కెట్ సూత్రాలకు లోబడి వుంటాయి.

ఈ పరిస్థితి అనివార్యంగా కళాకారుని సామాజిక పాత్రను కుదిస్తుంది; అతనిని "సాంస్కృతిక ఏకాకిత్వానికి" తరుముతుంది. అందువల్ల ప్రజల కోసం చిత్ర రచన అన్నది యిప్పటికీ బెల్జియంలో అరుదుగానే ఉన్నదనక తప్పదు. హాంకర్ స్టేషన్‌లోని కుడ్యచిత్రం కూడా అరుదైన ఘటనే. తొలకరిలో నాలుగు జల్లులు పడగానే వర్షాకాలం వచ్చినట్లు కాదు. యేమంటారు.

ఇలాటి చరిత్రాత్మకమైన కుడ్యచిత్రాన్ని నిర్మించడం నాకు దొరికిన అపూర్వమైన, అరుదైన అవకాశంగా భావిస్తున్నాను. ఇది ప్రజలకోసం రూపొందించబడిన కళారూపం. మన కాలంలోని అసమత్వానికి, వేగానికి, ప్రపంచ శ్రమజీవుల పోరాటానికి, అంటే మరింత ఆర్థిక, సామాజిక న్యాయంగల సమాజం కోసం వారు జరిపే పోరాటానికీ సజీవ ప్రాతినిధ్యం యివ్వాలన్నది నాసంకల్పం.

ఈ కుడ్యచిత్రంలో వివిధ ఇతివృత్తాలున్నాయి. అన్నీ స్వతంత్ర ప్రతిపత్తి గలవే. అందులో ప్రతి ఒకటీ మన శకంలోని సానుకూల లక్షణాలను, ప్రతికూల లక్షణాలను ప్రతిబింబిస్తున్నది. చిలీ విషాదం సందర్భంగా నేనీ కృషి ప్రారంభించాను. అనగా అలెండీ ప్రభుత్వాన్ని కూలదోసి సైనిక నియంతలు అధికారంలోకి వచ్చిన దశలో నేనా కుడ్యచిత్రం ప్రారంభించాను. ఆ చిత్రంలోని యుద్ధ రాక్షసి బొమ్మ పినోచెట్‌కు సంకేతం. (చిలీలో అలెండీని చంపించి అధికారాన్ని కైవసం చేసుకున్న సైనిక నాయకుడి పేరు పినోచెట్) దాని పక్కనే కాంతి పుంజంలో ఒక మానవాకృతి వుంది. విక్టర్ జారాకు నివాళు లర్పించడానికి అది రూపొందించాను. విక్టర్ జారాను సైనిక నియంతలు చిత్రహింసలపాలు చేసి చంపారు. అమెరికా సామ్రాజ్యవాదుల పీడనకు గురైన ప్రజలందరూ అందిస్తున్న సంఘీభావానికి చిహ్నం ఆ కాంతి పుంజం.

ఆ కుడ్య చిత్రంలో రద్దీగా అటూ ఇటూ హడావుడిగా వెళుతున్న జనం మధ్య ఒక మోటార్‌సైకిల్ వుంది. ఆ మోటార్ సైక్లిస్టు చనిపోయి వున్నాడు. అయినా అతనిని పట్టించుకున్నవారు లేరు; ఎవరిపాటికి వారు పరుగులు తీస్తున్నారు. మన కాలంలోని ప్రజలు బాధ్యతను పటించుకోరనీ, వినిమయ వస్తువులు, ఆధునిక సాంకేతిక శాస్త్రం రాజ్యం ఏలుతున్న లోకంలో తలదాచుకోడానికి ప్రయత్నిస్తారని ఈ దృశ్యం ద్వారా చెప్పదల్చుకున్నాను; మన భూమండలం ఎదుర్కొంటున్న తక్షణ సామాజిక సమస్యలను పరిష్కరించే బాధ్యత నుండి వారు తప్పించుకుంటారు. వాస్తవానికి ఇది ఉష్ట్రపక్షి వైఖరి. దీనివల్ల మహా ప్రమాదం వుంది.

ఈ కుడ్యచిత్రం సందేశంలోని కేంద్రాంశం యేమిటంటే విరాట్ స్వరూపంలోని ఒక మనిషి వున్నాడు. అతని చేతికి గాయం తగిలింది. ఇది మానవ ప్రగతికి సంకేతం. అంటే మనిషి ముళ్ళదారిగుండా, కష్టనష్టాల దారిగుండా పురోగమిస్తున్నాడన్నమాట. మరో ముఖ్యమైన అంశం ప్రజానీకాన్ని చూపాను. ప్రపంచాన్ని మార్చడానికి ప్రజానీకం ఐక్య పోరాటాన్ని కొనసాగిస్తున్నారని చూపడానికి అది రూపొందించాను. ఈ కుడ్యచిత్రంలో దైనందిన జీవితానికి సంబంధించిన మరికొన్ని దృశ్యాలున్నాయి. "నైట్‌క్లబ్బు", "ఆలోచనా నిమగ్నుడయిన కళాకారుడు" "సముద్ర తీరంలో" వగైరా దృశ్యాలున్నాయి.

ఈ కుడ్యచిత్రం ముగించడానికి రెండున్నర సంవత్సరాలు పట్టింది. మరో ఆరుగురు కళాకారులు కూడా ఆ కృషిలో పాల్గొన్నారు. వారు మునుపు నా స్టుడియోలో పనిచేసేవారు. దైనందిన జీవితంలో కళా ప్రభావానికి దూరంగా వున్న మామూలు మనిషికోసం మేము ఆ కళాఖండాన్ని రూపొందించాలనుకున్నాం. ప్రధాన లక్ష్యం సాధింపబడిందనే భావిస్తున్నాను. "మనకాలం" కళాఖండం పూర్తయి ఈనాటికి తొమ్మిదేళ్ళు నిండినప్పటికీ అది నేటికీ ప్రజలతో సంభాషిస్తున్నది; మన శకంలోని సమస్యలపై ఆలోచించాల్సిందిగా ఆదేశిస్తున్నది.

కళాకారుని గురించిన వివరాలు : కళాకారుని ఆంతరిక ప్రపంచాన్ని అర్థం చేసుకోడానికిగాను ఆయన స్థూల జీవిత చరిత్ర ఏమిటో తెలుసుకుందాం. రోజర్ సామ్ పిల్లీ బ్రస్సెల్స్‌లోని చేతివృత్తి కళాకారుల కుటుంబంలో 62 ఏళ్ళ క్రితం జన్మించాడు. బాల్యంలోనే తండ్రిని కోల్పోయాడు. డబ్బు సమస్యలు ఎదురయ్యాయి. దుర్భరమైన దారిద్ర్యం వెన్నాడి వేటాడింది. కార్ల్ మార్క్స్, వి. ఐ. లెనిన్, జె. వాలెస్, విక్టర్ హ్యూగో, ఆండ్రీ మాల్రా, బెర్టోల్ బ్రెక్ట్‌ల గ్రంథాలు అధ్యయనం చేసి చరిత్రను గురించిన అవగాహన, వర్తమాన ప్రపంచం గురించిన అవగాహన సంపాదించాడు. అతని ప్రపంచ దృక్పథాన్ని యీ రచయితలు స్పానిష్ రిపబ్లిక్ విషాదం, బలీయంగా ప్రభావితం చేశాయి. (నాకు 14 యేళ్ళు వున్నప్పుడు స్పానిష్ విప్లవం ఓడిపోయింది" అని ఆయన అన్నాడు.)

బ్రస్సెల్స్‌లోని రాయల్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీలోనూ, హయ్యర్ నేషనల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ డెకరేటివ్ ఆర్ట్‌లోనూ సామ్ విలీ 1940 నుంచి 1945 దాకా చిత్రలేఖనం అభ్యసించాడు. అక్కడ ఆయన గురువుగారైన చార్లెస్ కాన్లేయేగారు ఇతనికి వాస్తవికవాదం అంటే ఏమిటో కుడ్య చిత్రలేఖనం (మ్యురల్ ఆర్ట్) అంటే ఏమిటో నేర్పాడు. 1943 లో నాజీ దళాలు బెల్జియంపై విరుచుకుపడ్డప్పుడు ఆయన కొద్దిలో అరెస్టు కాకుండా తప్పించుకున్నాడు. దాడిదార్ల నిబంధనలను వ్యతిరేకించినందుకు అరెస్టు చేయబోయారు. కాని తప్పించుకున్నాడు. తర్వాత విముక్తి వాయువులు వీచాయి. యువ కళాకారుడు రోజర్ సామ్ విల్లీ బెల్జియం కమ్యూనిస్టుపార్టీచే ఆకర్షింపబడి 1950 లో ఆ పార్టీలో చేరారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతర ప్రథమ దశాబ్దంలోని యువ కళాకారుని ప్రతిభా విశేషాలు వెలుగులోకి వచ్చాయి. కాన్వాస్ మీదనూ, కాంక్రీట్ మీదనూ ఆయన శైలి నిత్యనూతనంగానూ, విస్పష్టంగానూ వుండేది. అలాగే అల్యూమినియంపై వస్తువులపైనా, పింగాణీ వస్తువులపైనా కూడా అంతే కళాత్మకంగా అలంకరణ కృషి చేసేవాడు. పోర్ట్రెయిట్స్, డ్రాయింగ్స్, కుడ్య చిత్రాలు అన్నీ అందంగా గీసేవాడు. అతని కళాత్మక శక్తినీ, వివిధ సామాజిక సమస్యల పట్ల, సవాళ్ళ పట్ల అతడు స్పందించే తీరును చూస్తే ఆశ్చర్యమవుతుంది. తన భావాలతో ఏకీభవించేవారితో కలసి అనేక కళాకారుల సంఘాలు, సహకార సంఘాలు, పెయింటర్ల వుద్యమాలు నిర్వహించాడు. బ్రాయిట్స్ ఫోర్ట్‌లోని ఫైన్ ఆర్ట్స్ అకాడమీ బోధకుడుగా తర్వాత బోధకుడిగా వ్యవహరించాడు. కళపై పలు గ్రంధాలు రచించాడు. యుద్ధానికి వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తున్నాడు. ప్రపంచ శాంతి సమితి సభ్యుడు. వీటి అన్నింటి మూర్తీభావమే రోజర్ సామ్ విల్లీ.

ప్రశ్న : మీరు చిత్రలేఖన వృత్తి చేపట్టినప్పట్నుంచీ, మీరు వాస్తవికవాదిగా ప్రకటించారు. ఏమైనా మీ కళా విద్యార్థులు యీ అంశంపై మీతో విభేదిస్తున్నారు మీరు వ్యక్తీకరణవాది (ఎక్స్‌ప్రెషనిస్టు) అని, సింబాలిస్ట్ (సంకేతవాది) అని కొందరు భావిస్తున్నారు. కళలో వాస్తవిక పద్ధతి అంటే మీ అవగాహన ఏమిటో వివరిస్తారా?

సమాధానం : ముందు పాబ్లో పికాసో ఉల్లేఖనతో ప్రారంభిస్తాను. ఆ భావం నా తాత్వికతకు చాలా దగ్గరగా వుంది. పికాసో ఉల్లేఖన యిది: "నేను క్యూబిస్టుగా వున్నప్పుడు కూడా, ఎల్లప్పుడూ వాస్తవికవాదిగానే వున్నాను. ముందు ఆ పదంయొక్క అర్థం విషయమై మనం అంగీకరించాలి. కళలో ఎల్లప్పుడూ ఎంతో కొంత నైరూప్యతా ఛాయ వుండనే వుంటుంది. అయితే దానిని ప్రాతినిధ్యేతర కళతో మీరు గందరగోళ పరచరాదు.

నా అవగాహన ప్రకారం తన చుట్టూగల ప్రపంచంపట్ల కళాకారుని దృక్పథమే వాస్తవిక వాదమంటే కళాకారుని ప్రతిభ, అనుభవం, భావనాపటిమ ఇవన్నీ అతని ప్రపంచ దృక్పథంగా పరివర్తన చెందుతాయి. చిన్న ఉదాహరణ — సెర్జీ ఐసెన్‌స్టీన్ సృష్టించిన ప్రతి కృషి కూడా అక్టోబర్ విప్లవంతో గట్టిగా ముడి పడివుంది. అలాటి గట్టి సంబంధమే లేకపోయినట్లయితే, చలనచిత్ర కళా ప్రపంచంలో "ఐసెన్‌స్టీన్ పరిణామ" మనేది రూపొంది వుండనే వుండదు. చలన చిత్ర దర్శకుని సృజనాత్మక శక్తికి యేకైకమూలం భావనాపటిమ అని భావిస్తాను. అయితే ఆ భావనా పటిమ అన్నది సమాజంలోని వస్తుగత పరిస్థితుల్లోనుంచే ఆవిర్భవిస్తుంది.

వాస్తవికవాదం ఒకే ఒక భావనా ధోరణికి చెందిందని నే ననుకోను. వాస్తవిక వాదం అన్నది సాంప్రదాయం కావచ్చు; కాల్పనికం కావచ్చు; విమర్శనాత్మకం కావచ్చు; వాస్తవికవాదానికి అనేక రూపాలున్నాయి; కళాకారుడు వాస్తవికతను వివిధ రూపాల్లో వ్యక్తంచేస్తున్నట్లు.

ఈ ప్రపంచాన్ని మార్పులేనిదిగాకాక, సజీవమైందిగా, భిన్నత్వానికి ఆలవాల మైందిగా పరిగణించేవారి అనుభూతులనుంచీ, ఆలోచనలనుంచీ వాస్తవికవాదం వృద్ధిచెందుతుంది; సామాజిక – ఆర్థిక పరిస్థితుల ప్రతిఫలమైన సంక్లిష్ట మానవ సంబంధాలను వ్యక్తంచేసే వారినుంచీ వాస్తవికవాదం వృద్ధిచెందుతుంది.

ఈనాడు వాస్తవికవాదిగా వుండడమంటే – నూతన ప్రపంచ ఆవిర్భావానికి తన కళద్వారా తోడ్పడడం; భవిష్యత్తును సోషలిస్టు ప్రపంచంగా దర్శించడం. చారిత్రక, గతి తార్కిక భౌతికవాదం పునాదిగా పుట్టిన యీ వాస్తవికవాదాన్ని సోషలిస్టు వాస్తవికవాదం అంటున్నది ఇందుకేనని నేను భావిస్తున్నా.

ఈ వాస్తవిక వాదాన్ని అవలంబించే కళాకారుడు చేయవలసింది యేమిటంటే – ప్రగతి సాధించడానికీ, న్యాయమైన మానవతా సమాజం విషయమై మనసుగల కలలను వాస్తవీకరించడానికీ మహత్తర శక్తిగల అత్యంత ప్రగతి శీలమైన వర్గంయొక్క బలాన్ని ప్రతిబింబించడంలో అలాటి కళాకారుడు సత్యనిరతితో, ఆవేశపూరితంగా వ్యవహరించాలి. స్పష్టంగా చెప్పాలంటే, పెయింటింగ్ (చిత్రకళ)తో సహా సర్వకళలూ ప్రజల వాంఛలకూ, వర్గపోరాటానికీ అంకితం కావాలి.

కళాకారుని గురించి వివరాలు: ఈ సందర్భంగా రోజర్ సామ్‌విల్లీ యొక్క కళాత్మక విధేయత గురించి నొక్కి చెప్పాలి. ఒక ధోరణికి శాశ్వతంగా అంకితమైన విధేయత అది. 1947 లో బెల్జియంలోని, ఇతర పశ్చిమ యూరప్

పట్టణాల్లోని ఎగ్జిబిషన్ హాళ్ళు నైరూప్య చిత్రకళా ఖండాలతో నిండిపోయాయి. దాదాపు పదిహేనేళ్ళపాటు రోజర్ సామ్ విల్లీతోపాటు ఆయనలాటి తాత్విక భావాలు గల కళాకారులు కూడా దేశంయొక్క సాంస్కృతిక జీవనంనుంచి పూర్తిగా వెలివేయబడ్డారు. వీరు శూన్యంలో పడ్డారు. ఆ సమయంలో తనను యీ క్రింది విధంగా హెచ్చరించేవారని రోజర్ చెప్పారు: "అయ్యా, కళాకారుడిగా మీ జీవితం ఇక ముగిసినట్లే. మీరు మరణించారనుకోండి. నైరూప్యకళే యేకైక కళ. అదే గొప్ప కళ. అదే భవిష్యత్ కళ."

1960 ల తొలి సంవత్సరాలవరకు రోజర్ సామ్‌విల్లీ తన చిత్రలేఖనం ద్వారా పైసా కూడా సంపాదించలేదు. అతని బొమ్మ ఒక్కటి కూడా అమ్ముడు పోలేదు. అయినప్పటికీ చిత్రలేఖనకు స్వస్తిచెప్పారుకాదు ఆయన. ఆయన తన వ్యతిరేకులపై నిరంతరం దాడి కొనసాగిస్తూనే వున్నాడు; వాస్తవికవాదంపై అనేక కరపత్రాలు, పుస్తకాలు రచించారు; అనేక చర్చా గోష్ఠుల్లో పాల్గొన్నాడు. "మార్కెట్ కళ" అనే మేధావపరమైన పెత్తరిజంకు బెల్జియన్ పెయింటింగ్ ఏకాకిత్వానికి ఆయన ప్రతిఘటనా సంకేతంగా తయారయ్యాడు. 1963 వరకు యీ దుస్థితి కొనసాగింది. ఇక అప్పట్నుంచీ పశ్చిమ యూరప్‌లో నైరూప్యకళ పతనం ప్రారంభమైంది.

సామ్‌విల్లీ ప్రపంచ ప్రఖ్యాతికి రెండు కారణాలు. ఒకటి- కళాకారుడిగా అతని ప్రతిభా వ్యుత్పన్నతలు. రెండు- అననుకూల పరిస్థితిలో అతడు ప్రదర్శించిన ధైర్యం. 1963 నుంచి 1985 వరకు ఆమ్‌స్టర్‌డామ్, పారిస్, లాస్‌ఏంజెల్స్ కొలోన్, మాస్కో, బుడాపెస్ట్, బెర్లిన్, హవానానగరాల్లో అతని బొమ్మల ఎగ్జిబిషన్లు నిర్వహించారు. 1963 కు ముందు చిత్రించిన బొమ్మలు కూడా వీటిలో పెట్టాడు. ఈనాడు బెల్జియంలోని అన్ని పెద్ద మ్యూజియమ్‌లలోనూ, లెనిన్ గ్రాడ్‌లోని హెర్మిటేజ్‌లోనూ, మాస్కోలోని పుష్కిన్ మ్యూజియంలోనూ మెక్సికోసిటీ, సోఫియా నగరాల్లోని మ్యూజియంలలోనూ ఆయన బొమ్మలు అలరారుతున్నాయి.

ప్రశ్న : ఆధునిక బెల్జియన్ కళాచరిత్రలో మీరు వుజ్వలమైన అధ్యాయాన్ని చేర్చారనడాన్ని బెల్జియం ప్రజలు నిరాకరించలేరు. మీ చిత్రాలను ప్రశంసిస్తు న్నారు; అన్ని ఎగ్జిబిషన్లు మీ చిత్రాలకు స్వాగతం పలుకుతున్నాయి. రోజర్ గారూ బూర్జువా సమాజంలో కళాకారుని స్థానం, సంస్కృతి స్థానం యేమిటి?

సమాధానం : ఈ ప్రశ్న ఎంత తేలికైందో అంత సంక్లిష్టమైంది. పెట్టుబడి దారీ ప్రపంచంలో కళాకారులకు రాజకీయ చైతన్యం వుండదు; సమాజంలో తన స్థానంపట్ల వారికి స్పష్టమైన అభిప్రాయం వుండదు. తాము "భావజాలానికి

దూరంగా వున్నాము" అని వారు భావిస్తారు. మామూలుగా జరిగేదేమంటే మన మార్కెట్‌లో కళాకారుడు వుజ్వలంగా వెలగనైనా వెలిగిపోతాడు లేదా కుప్పకూలి పోతాడు. వెలిగిపోయే పక్షంలో అతని బొమ్మలు మంచి ధరకు అమ్ముడుపోతాయి. కుప్పకూలిపోతే అతనిని తల్చుకునేవారే వుండరు. తన మేధావులను ఏనాడూ ప్రశంసించని, విశ్వసించని బెల్జియంలో యీ క్రమం మరీ దారుణంగా, మానవద్వేష పూరితంగా పనిచేస్తున్నది. మీకొక విషయం గుర్తుచేయాలి. మా దేశానికి చెందిన మహా రచయిత చార్లెస్ దీకోస్టర్ మరణిస్తే, అతని అంతిమయాత్రలో ముగ్గురంటే ముగ్గురు, అతని కుక్క మాత్రమే పాల్గొన్నారు ఇక నా స్థానానికి సంబంధించినంతవరకు నాక్కాస్త మినహాయింపే వుంది. నేను నిర్విరామ పోరాటం జరిపినందువల్లనే మామూలు నియమంనుంచి నాకు ఆ మినహాయింపు లభించింది.

పశ్చిమ ప్రపంచంలో కళాకారుని స్థానం గురించి స్పష్టంచేయడానికి ఒక ముఖ్యమైన విషయాన్ని మనం పరిశీలించాలి. ఆ ముఖ్యమైన విషయం యేమిటంటే కళకూ, సమాజానికీ మధ్యగల ఆంతరిక సంబంధం. కళే విప్లవానికి ఏనాడూ దారితీయలేదన్న విషయం అందరకూ తెలిసిందే. అయితే- ప్రజా చైతన్యాన్ని మేల్కొల్పడం ద్వారా సామాజిక పరివర్తనలకు సాగే పోరాటం విజయవంతం కావడానికి కళ తన వంతు దోహదం అందచేస్తుంది. నిజమైన సాహిత్యం, చిత్రలేఖనం, సంగీతం - ఇవి సమాజం విలువలనూ, మనుషుల ఆలోచనాధోరణినీ ప్రభావితం చేస్తాయి. అందులో సందేహంలేదు. ఆధునిక వర్గ పోరాట పరిధిలో సంస్కృతి అన్నది ముఖ్యమైన పోరాటరంగం అంటాను. వర్గ పోరాటం మన జీవితాల్లోని అన్ని పార్శ్వాలకూ పరివ్యాప్తమై వుంది.

బూర్జువా సిద్ధాంతవేత్తలకు చాలా కాలంగా యీ విషయం తెలుసు. అందుచేతనే, కళాత్మక సమాజంలోని ప్రగతిశీల రాజకీయ ధోరణులను స్తంభీభూతం చేయడానికీ, బూర్జువా ప్రయోజనాలను కాపాడటానికీ వారు ప్రయత్నిస్తున్నారు. కళాకారులపై గూఢచారి నిఘా వేస్తున్నారు "పరిశుద్ధ కళ" తాలూకు భావనలకు లొంగిపోయేలా చేయడానికి వారిపై పెద్దఒత్తిడి తీసుకొస్తున్నారు; ఒక్క మాటలో చెప్పాలంటే, నూతన ఆలోచనా ధోరణి మొలకెత్తకుండా వుండడానికీ, పాలక వర్గ భావాల ప్రచారానికీ చెయ్యాల్సిందంతా చేస్తున్నారు

ఒక విషయం అంగీకరింపక తప్పదు. బెల్జియంతో సహా సర్వ పెట్టుబడిదారీ ప్రపంచంలోనూ కళాకారులకు తక్కువ రాజకీయ చైతన్యం వుంది. ఈ పరిస్థితిని దురదృష్టవశాత్తూ, బూర్జువా వర్గం తమ ప్రయోజనాలకు వాడుకుంటున్నది; తన తమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళడానికి యీ స్థితిని వుపయోగించుకుంటున్నారు. మొత్తంగా చూస్తే, పెట్టుబడిదారీ సమాజంలో బూర్జువా వర్గం దాడికి తేలిగ్గా గురయ్యే సామాజిక గ్రూపు ఎవరంటే మేధావులే. ప్రగతిశీల రాజకీయ శక్తుల

నుంచి వారికి మరింత తోడ్పాటు, సంఘీభావం అందించాల్సిన అవసరం ఉంది. వామపక్ష, ప్రగతిశీల పార్టీలు చేసే కృషిపైనా, వారు ప్రజాతంత్ర మేధావులను సమర్థించే తీరుపైనా అది ఎక్కువ ఆధారపడి వుంటుంది. అయితే ఇలాటి గడ్డు పరిస్థితుల్లో, ప్రగతిశీల వర్గం సేవలో తన ప్రతిభను వుపయోగించే కళాకారుల పాత్రను మనం తక్కువ అంచనా వేయరాదు.

కళాకారుని గురించి వివరాలు :

రోజర్ సామ్‌విల్లీ మామూలు కళాకారుడు కాదు. అతడు "కంట్రాకులోని కళాకారుడు". అనగా సోషలిజంకు కట్టుబడిన కంట్రాకులోని కళాకారుడు. అతని చిత్రాల, కుడ్య చిత్రాల శీర్షికలే అతని సామాజిక వైఖరి యేమిటో స్పష్టం చేస్తాయి. శీర్షికలు— "శాంతి విజయం" "అమెరికా! నీ పేరు వియత్నాం అంటాను" "పారిస్ కమ్యూన్‌కు నివాళి" "ట్రేడ్ యూనియన్ సమావేశం" "ఫ్రాన్స్‌లో వామపక్షం" వగైరా వగైరా.

సామ్‌విల్లీ 35 ఏళ్ళక్రితం రాజకీయాల్లో తన నిర్ణయం తీసుకున్నాడు. అప్పట్నుంచీ మంచి కాలంలోనూ, గడ్డు కాలంలోనూ, అన్ని కాలాల్లోను ఆయన కమ్యూనిస్టు పార్టీలోనే వుంటున్నాడు. ఆయన బెల్జియం కమ్యూనిస్టు పార్టీ సాంస్కృతిక కమిషన్ సభ్యులు; 'కెహెయర్స్ మార్క్సిస్టెస్' అనే పత్రిక సలహామండలి సభ్యులు; 'డ్రాపీరాగ్' అనే పత్రిక వుత్సవాల కార్యక్రమాన్ని రూపొందించడంలో చురుకైన పాత్ర నిర్వర్తిస్తున్నారు. బాయిట్స్‌ఫోర్టు ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో పట్టభద్రులయిన వారంతా తమ గురువు (రోజర్ సామ్‌విల్లీ)గారి అడుగుజాడల్లో బెల్జియం కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆ అకాడమీ నిర్వహణ బాధ్యతను రోజర్ సామ్‌విల్లీ నిర్వహిస్తున్నారు.

సామ్‌విల్లీ యిలా అన్నారు : "బెల్జియం సామాజిక రంగంలో ప్రముఖ పాత్ర నిర్వర్తించని పార్టీకి మీరెందుకు విధేయులుగా వున్నారు అని అప్పుడప్పుడు అడుగుతుంటారు. అయితే యీ ప్రశ్న నా కెప్పుడూ వుదయించలేదు. అందుకు కారణం నా రాజకీయ విశ్వాసాలు, సానుభూతి మాత్రమే కాదు; పార్టీలో నాకు ఉత్తమోత్తములు కనిపించడం కూడా కారణమే."

ప్రశ్న : 1958 నుంచి మీరు బాయిట్స్ ఫోర్ట్‌లోని ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అధినేతగా వుంటున్నారు. దాని స్వరూపం యేమిటి? ఇతర కళా సంస్థలకూ దానికీ గల తేడా యేమిటి?

సమాధానం : మొట్టమొదటిది – ఇది రాత్రిళ్ళు నడిచే సంస్థ. ఏదో వృత్తిలో యిదివరకే శిక్షణ పొందినవారే ఇందులో చేరతారు. 1970కి పూర్వం మాకు ప్రభుత్వ నిధులు ముట్టేవి. ఆ నిధులవల్ల విద్యార్థులకు కాన్వాసులు, ఎనామిల్స్,

బ్రష్షు వగైరా పరికరాలు యిచ్చేవాళ్ళం. తర్వాత మా ఆర్థిక పరిస్థితి క్షీణించి పోయింది. ఇలా రాత్రిపూట నడిచే కళా పాఠశాలల సంఖ్యను తగ్గించే విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తున్నది. ఇందులో అభ్యసించే వారిలో ఎక్కువమంది క్రింది తరగతులకు చెందినవారే.

1970 తొలి సంవత్సరాలలో బెల్జియం సామాజిక – ఆర్థిక జీవనంలోని పలు రంగాలలో తీవ్రమైన సంక్షోభం దెబ్బకొట్టింది. ఆ సంక్షోభ పర్యవసానమే మా చిక్కులు, ఇబ్బందులు. గతంతో పోల్చితే పరిస్థితి కాస్త బాగున్నమాట వాస్తవమే. ఈ పరిస్థితిలో పాలకవర్గం విద్యపైనా, సంస్కృతిపైనా బాగా ఖర్చు పెట్టింది. కానీ తిరిగి పరిస్థితి దిగజారేసరికి పాలకవర్గం ఆ ముసుగుకాస్త వదలి వేసి, తన నిజమైన ప్రజాతంత్ర వ్యతిరేక స్వరూపంతో బయటపడింది. విద్యా వ్యవస్థ క్షీణించింది; సాంస్కృతిక సంక్షోభం ప్రవేశించింది; సామాజిక ప్రయోజనాలపై పెట్టుబడి వర్గం తన దాడి ప్రారంభించింది; ఇది గమనించిన బెల్జియం ప్రజలు దేశంలోని పరిస్థితుల పట్ల తమకు మునుపుగల భావాలు కేవలం తప్పుల తడకల వంటివని గుర్తిస్తున్నారు.

ప్రశ్న : పశ్చిమ యూరప్‌లోని అనేక ప్రత్యేక జాతీయ సంస్కృతులను అమెరికా "సాంస్కృతిక సామ్రాజ్యవాదం" మింగివేస్తున్న ప్రమాదం ఎదురవుతున్నదని ఈనాడు బూర్జువా పత్రికలే తరుచుగా అంగీకరిస్తున్నాయి. ఈ ప్రమాదకర ధోరణిని ఎదుర్కోడానికి ఏం చేయాలంటారు. ?

సమాధానం : సహజంగానే అమెరికా సామ్రాజ్యవాదుల విధానాలు సాంస్కృతిక రంగానికి కూడా వ్యాపిస్తాయి. యూరప్‌లోకెల్లా బాగా "వలస క్రమానికి" గురైన దేశాల్లో బెల్జియం కూడా ఒకటి కాబట్టి యీ విషయంలో మా దేశాన్ని కూడా ఉదాహరణగా తీసుకోవచ్చు.

మా దేశం ఎంతమేరకు సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని కోల్పోయిందో మా దేశంలో క్రూయిజ్ మిసిలీల మోహరింపే స్పష్టంగా సూచిస్తున్నది. పైగా, అమెరికా సాంస్కృతిక సామ్రాజ్యవాదం బెల్జియం ప్రజల మేధస్సును మొద్దుపరచే సరుకులతో ముంచెత్తుతున్నది. మా సాంస్కృతిక విధానాలను శాసిస్తున్నది. ఫలితంగా చలనచిత్ర రంగం, లలితకళలు, సంగీతం, సాహిత్యం లాటి కళారంగాలకు పెద్ద హాని సంభవిస్తున్నది.

ఈ ప్రభావం యొక్క దుష్ఫలితాలేమిటో అందరూ స్పష్టంగానే చూడొచ్చు. 1976 నుంచి, బోధించే పాఠ్యాంశాల సంఖ్య తగ్గిపోతున్నది; వివిధ విద్యా కోర్సుల అభ్యసన వ్యవధి కూడా తగ్గిపోతున్నది. దెబ్బతింటున్న ప్రధాన పాఠ్యాంశాలు ఇవి – చరిత్ర, సాహిత్యం, కళ వగైరా. ఇవన్నీ కూడా ఆలోచించేందుకు, విశ్లే

షించేందుకు ప్రజలకు చక్కగా తోడ్పడేవి. చరిత్ర, సాహిత్యం, కళలు ఇవన్నీ ప్రజలు ఆలోచించడానికీ, విశ్లేషించడానికి వుత్తేజమిస్తాయి. ఇలా చేయడంలో పాలకవర్గాల ఉద్దేశాలు స్పష్టమే. ప్రగతిశీలమైన సంస్కృతీ పరివ్యాప్తి పెట్టుబడిదారీ వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదం తెస్తుందని వారు భావిస్తున్నారు. అందు చేతనే, అమెరికా సామ్రాజ్యవాదమూ, దాని విధానాలు మానవజాతికి ప్రథమ శత్రువని నేనెప్పుడో అన్నాను.

అమెరికా సైద్ధాంతిక ఒత్తిళ్ళను ఎదుర్కోడానికి తన యావచ్ఛక్తినీ వినియోగించడం ప్రతి కళాకారుడి బాధ్యత. ఉదాహరణకు - చిత్రకారుడు తన కళ సహాయంతో ఆ పని చేయవచ్చు; పత్రికల్లో వ్యాసం రాయవచ్చు; బెల్జియం ప్రభుత్వం లాగా తమ ప్రభుత్వంగనక అమెరికా సామ్రాజ్యవాదం ప్రభావానికి లోబడి వున్నట్లయితే, దానికి వ్యతిరేకంగా సాగే కార్యాచరణలో పాల్గొనవచ్చు.

ప్రశ్న : 1950 పూర్వార్థంలో అణ్వాయుధ యుగ ప్రారంభంలో సుప్రసిద్ధ అమెరికన్ రచయిత విలియం ఫాక్నర్ యిలా అన్నారు : "మానవుడు అంతం అవుతాడనడాన్ని నేను అంగీకరించను. మానవుడు మనగలగడమే కాదు, అతడు జయిస్తాడు" అయితే ఫాక్నర్ ఆమోదించడానికి నిరాకరించిన విపత్తు ఈనాడు సాధ్యమై కూర్చుంది. అనగా సామ్రాజ్యవాదులనుంచి అణు ప్రమాదం ఎదురవుతున్నది. ఈ సందర్భంగా మనకు భవిష్యత్తు వున్నదన్న విశ్వాసం మీకుందా ? మానవుడు మనగలగాలన్నా, జయించాలన్నా మనం ఏం చేయాలంటారు ?

సమాధానం : ఈనాడు ప్రపంచ సోషలిజం పుణ్యమా అని, యుద్ధోన్మాదంపై మానవత్వం చివరకు జయిస్తుంది; సామాజిక అన్యాయానికి అంతం పలుకుతుంది. కాబట్టి విలియం ఫాక్నర్‌తో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తాను.

మనం జయించక తప్పదు; ఎందుచేతనంటే అలా కాకపోతే మానవజాతి అంతమైపోతుంది; మన చర్చకు అర్థమే వుండదు. మన గ్రహవాసులకు సంతోషప్రదమైన భవిష్యత్తు వుండాలి. ఎన్ని అపజయాలు ఎదురైనప్పటికీ మానవాళి ఏనాడూ నిరాశా నిస్పృహలకు గురికాలేదు. ఈ ప్రపంచాన్ని మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారనడానికి ఈ చారిత్రక ఆశావాదమే స్పష్టమైన నిదర్శనం.

మరి ప్రపంచాన్ని మార్చడానికి జరిగే పోరాటంలో కళాకారుడు ఎలా పాల్గొనాలి ?

కళ విప్లవకర భావాన్ని మరింత ముందుకు తీసుకెళుతుందని నేను ఇంతకు మునుపే చెప్పాను. ముఖ్యమైన ప్రపంచ సమస్యలకు తన కళ ద్వారా ప్రతిస్పం

దించడం కళాకారుని ప్రప్రథమ బాధ్యత. బ్రూగెల్, మైకెలాంగెలో, రూబెన్స్, క్యారవాగియో, గోయా, సిక్విరాస్ వగైరా మహా కళాకారులు అలాగే ప్రతిస్పందించారు.

భావజాలానికీ, రాజకీయాలకూ, ఆర్థిక వ్యవహారాలకు కళాకారుడు దూరంగా వుండాలి, వుంటాడు అనే భావాన్ని పాలకవర్గం బాగా లోతుగా పాదుకొల్పింది. ఇలా లోతుగా పాదుకొల్పిన భావాలను కళాకారుడు పూర్తిగా తొలగించివేయాలి. శాంతికోసం, సామాజిక న్యాయంకోసం పోరాడేవారి సరసన అతడుండాలి. కార్యాచరణ ప్రారంభించడానికీ, తన శాస్త్రీయ విశ్వాసాల ద్వారా ప్రజానీకాన్ని ప్రభావితం చేయడానికీ కళాకారుడు ప్రారంభ కేంద్రంగా, సమీకరణ కేంద్రం వుండాలి. అది అతని విధ్యుక్త ధర్మం.

యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రపంచ కళాకారుల కళాఖండాలతో శాంతి భవనం ఒకటి నిర్మించాలని ప్రపంచ శాంతి సమితి సమాసమావేశంలో నేనొకసారి ప్రతిపాదించాను. అది ఖర్చుకోతోడిన పని కావచ్చు. అయినప్పటికీ శాంతికోసం ఎంతైనా వ్యయం చేయవచ్చు. ఈ అభిప్రాయాన్ని గనుక ఆచరణాత్మక ప్రతిపాదనగా తీసుకొచ్చినట్లయితే ఆధునిక ప్రముఖ కళాకారులందరూ ఆ ప్రతిపాదనను బలపరుస్తారన్న విశ్వాసం నాకుంది.

విముక్తి పోరాట గాథలు - వియత్నాం

—జనరల్ డాయ్ క్వాంగ్ ట్రుంగ్

(వియత్నాం కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు)

(1945 సెప్టెంబరులో జపాన్ లొంగిపోవటంతో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసింది. హిట్లర్ వ్యతిరేక మిత్ర రాజ్యాల సైన్యం, ప్రజలతోపాటుగా ఆక్రమిత దేశాల దేశభక్త యోధులు అనేక సాహసోపేత పోరాటాలు నిర్వహించిన ఫలితంగా జపాన్ సైనికవాదం ఓటమి పొందింది. ఈ విముక్తి పోరాటాలలో కమ్యూనిసులు అగ్రభాగాన నిలబడ్డారు. వియత్నాం, కొరియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్ పోరాటాల చరిత్రలను ఈ దిగువన ఇస్తున్నాం.- సం. క)

50 సం॥లు గడిచింది. కాని వియత్నాం ప్రజల విప్లవ పోరాటతత్వం కొనసాగుతూనే ఉంది. తరాలు మారుతున్నాయి. కాని, జపాన్ సైనికవాదానికి వ్యతిరేకంగా సాగిన పోరాట స్ఫూర్తి పోలేదు.

మా తరం ఆ దశలోనే పెరిగింది. సామ్రాజ్యవాదుల పాశవిక దమనకాండను మేము ఖండించాం. మేము మార్క్సిస్టు- లెనినిస్టు సిద్ధాంతాన్ని క్రమేణా అర్థంచేసుకున్నకొలదీ మాకు విముక్తి బాట స్పష్టంగా కానవచ్చింది. దోపిడీ నుండి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందటం మా ధ్యేయం. విప్లవ పోరాటం ద్వారా సుఖప్రదమైన జీవితాన్ని సాధించదలచాం.

ఆనాడు నా వయస్సు 12 సం॥లు. పాఠశాలకు హాజరవుతున్నాను. తరగతులు పూర్తి అయిన తరువాత అజ్ఞాతవాసంలోనున్న కార్యకర్తలకు నేను సహాయపడుతుండేవాడిని. అడవులలో మేము సమావేశ మవుతూండగా నేను కాపలా వుండేవాడిని. కరపత్రాలు పంచుతూ ఉండేవాడిని. వార్తాహరునిగా పనిచేస్తూ ఉండేవాడిని. ఫ్రెంచి వలసవాద వీరులను గురించి పాతతరం కామ్రేడ్స్ నాకు చెపుతూ ఉండేవారు. కార్మికుల పోరాట గాథలు నన్నెంతో ఉత్తేజపరచేవి. రైతాంగ

ఉద్యమం గురించి వారు చెపుతుండేవారు. సోవియట్ యూనియన్ గురించి వింటూ ఉండేవాణ్ణి. 1939 ఫిబ్రవరిలో ఇండో-చైనా కమ్యూనిస్టు పార్టీలో సభ్యునిగా చేరాను.

ఇండో-చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశాలు 1939, 40 సం॥లలో ముఖ్యమైన తీర్మానాలు చేశాయి. జాతీయ విముక్తి పోరాటం ఉధృతం చేయవలసిన అవసరాన్ని అవి నొక్కి చెప్పాయి. ఇవి ప్రజలకు పెద్ద ప్రేరణను ఇచ్చాయి. స్వరాష్ట్రంలో కావో చాంగ్‌లో వియత్-మిన్ విప్లవకర సంస్థ శాఖలు అనేక గ్రామాలలో ఏర్పడినాయి. విప్లవోద్యమం నూతన పుంతలు తొక్కింది. అనేక ప్రాంతాలలో ప్రదర్శనలు, సభలు జరిగినాయి. ఇది 1941 లో. జపాన్‌కు వ్యతిరేకంగా ఫ్రెంచివారికి వ్యతిరేకంగా ప్రజలు విజృంభించారు. సైన్యంలో నిర్బంధ ప్రవేశాన్ని వ్యతిరేకించారు. ప్రజాతంత్ర హక్కుల సంరక్షణకు నిలబడ్డారు.

1940 సెప్టెంబరు 22 వ తేదీన జపాన్ దురాక్రమణదారులు ఇండో-చైనాలో ప్రవేశించారు. దానితో నిర్బంధ విధానం తీవ్రమయింది. ఫ్రాన్స్ ప్రభుత్వంతో జపాన్ ఒప్పందం చేసుకుంది. పార్టీ నాయకులు అనేకమంది అరెస్టు అయినారు. విప్లవ స్థావరాలు దెబ్బతిన్నాయి. నన్ను అరెస్టుచేసి కొద్దిమాసాల్లోనే 1941 ఫిబ్రవరిలో విడుదల చేశారు. నాకు వ్యతిరేకంగా వారికి కావలసిన సాక్ష్యం దొరకలేదు.

1941 జులైలో రాజకీయ గోష్టికి నేను హాజరయ్యాను పార్టీ తరగతులకు హాజరుకావటం నాకు యిదే ప్రథమం. కామ్రేడ్ హోచిమన్ ఉపన్యాసాలు ఇచ్చారు. గోష్ఠి ఏడు రోజులు కొనసాగింది మా పోరాట లక్ష్యాలను గురించి స్పష్టమైన అవగాహన ఏర్పడింది. సోవియట్ యూనియన్ పాత్ర, దాని ప్రాధాన్యత మాకు తెలిసింది. ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో వారితో కలిసి ఇండో-చైనా ప్రజలు ఎందుకు పోరాడాలో మాకు అర్థమయింది. అణగారిన ప్రజల నిజమైన స్నేహితుడు సోవియట్ యూనియన్ అని హోచిమిన్ తన ప్రసంగాల్లో నొక్కి చెప్పేవారు. ఇండో చైనాలో విప్లవం విజయం కొరకు అక్టోబరు విప్లవ మార్గ వెలుగులో పయనించాలని ఆయన వివరించేవారు.

మా స్వస్థాలకు తిరిగి వచ్చిన తరువాత పార్టీ ప్రాథమిక శాఖలను బలపరచాలని పోరాట దళాలను ఏర్పరచాలని సాయుధ పోరాటానికి సన్నాహంగా ప్రజా ఉద్యమం నిర్మించాలని మాకు సూచించారు.

1944 అక్టోబరులో నాకూ మరికొంతమందికి కొత్త బాధ్యతలను అప్పగించారు. విప్లవ సైనిక దళాలను ఏర్పాటుచేయటం, ప్రజలలో ప్రచారాన్ని

నిర్వహించటం వగైరా బాధ్యతలు యిచ్చారు. జపాన్ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, మేధావులను ఐక్య సంఘటనలోకి తీసుకురావటం ముఖ్యం. వియత్నాం విముక్తి సైన్యంలో ప్రచార దళాన్ని ఏర్పాటు చేసేందుకు నేను పూనుకున్నాను. 1945 ఫిబ్రవరి 4 వ తేదీన జపాన్ ఆయుధాగారంపై నౌకాదళం దాడిచేసింది. 20 మంది శత్రు సైనికులను మా దళం హతమార్చింది. పెద్ద ఎత్తున ఆయుధాలు వశమయినాయి. మార్చి 9 న జపాన్ సైనికదళాలను చుట్టుముట్టాం. వాటిని నాశనం చేశాం. ఏప్రియల్‌లో కోల్, గియంగ్ కనుమల్లో శత్రువుపై మేము దాడి చేశాం. విముక్తి సైన్యం కేంద్ర కార్యాలయం 1945 మే 15 వ తేదీన ఏర్పడింది. పార్టీ నిర్ణయం మేరకు అట్టి చర్య తీసుకోవటం జరిగింది. జపాన్ స్థావరాలపై పెద్దఎత్తున ఎదురుదాడికి పూనుకొన్నాం. ఆగస్టులో వారం రోజులపాటు రాత్రింబగళ్ళు మా దళాలు థాయ్, గుయన్ పట్టణ విముక్తికి పోరాడినాయి. విజయం సాధించాం. హనాయ్ నగరానికి మార్గం తెరవబడింది.

మంచూరియాలో జపాన్ క్వాంగ్‌టన్ సైన్యం రెడ్ ఆర్మీ చేతుల్లో ఓడిపోవటంతో ఛైర్మన్‌హోచిమిన్ దేశవ్యాపిత తిరుగుబాటుకు పిలుపు యిచ్చాడు. "మన జాతి చరిత్రలో ఇది ఒక మలుపు. సమయం వచ్చింది. దేశవ్యాపితంగా దేశభక్తి వీరులు విజృంభించండి. విముక్తిని సాధించండి.

1945 ఆగస్టు 14 న దేశవ్యాపిత తిరుగుబాటు జరిగింది. ఆగస్టు 19 న హనాయ్‌లో విజయం సాధించాం. ఆగస్టు 25 న దేశ వ్యాపితంగా అంతిమ విజయాన్ని సాధించాం. సెప్టెంబరు 2 వ తేదీన ఛైర్మన్ హోచిమిన్ చారిత్రాత్మక స్వాతంత్ర్య ప్రకటనను చదివారు వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ ఏర్పడింది.

వియత్నాం కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఆగస్టు విప్లవ సాంప్రదాయాలలో 30 సం॥లు పోరాడాం. మొదట ఫ్రెంచి వలస వాదులకు వ్యతిరేకంగా ఆ తరువాత అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జాతీయ స్వాతంత్ర్యం కొరకు వియత్నాం ఐక్యతకు సోషలిజంకు ఈ పోరాటం సాగింది. ★

కొరియా విప్లవం

చిఇన్‌డాక్

పాక్ ఇనోయ్‌సున్

1945 ఆగస్టు 15వ తేదీ మా దేశం స్వాతంత్ర్యం పొందింది. వలస వాదానికి వ్యతిరేకంగా దశాబ్దంపాటు పోరాటం సాగింది. కొరియా పురోగతిలో ఒక నూతనదశ ప్రారంభమయింది. నూతన స్వతంత్ర్య వ్యవస్థ నిర్మాణం ప్రారంభం అయింది.

జపాన్ వ్యతిరేక పోరాట విప్లవ సాంప్రదాయాలు కొరియా ప్రజలలో వేళ్ళూని ఉన్నాయి. మా నాయకుడు కిమ్‌ఇల్‌సున్ నేతృత్వంలో విముక్తిపోరాటం సాగింది.

కొరియా వర్కర్స్ పార్టీ ఆ విప్లవ సాంప్రదాయాలను ముందుకు తీసుకుపోతుంది. "పనీ, అధ్యయనం. జపాన్ వ్యతిరేక పోరాట సాంప్రదాయం." ఈ నినాదాలు దేశంలో అన్ని చోట్లా ప్రతిధ్వనిస్తాయి. ప్రజలలో విప్లవ భావాలు తొణికిసలాడుతున్నాయి. ప్రజల సృజనాత్మక చొరవ పెరుగుతున్నది. గత అనుభవాల ప్రాతిపదికగా మా ప్రజలు దేశ పునర్నిర్మాణంలో పాల్గొంటున్నారు.

కొరియా కమ్యూనిస్టులు నాడు, నేడుకూడా నిజమైన దేశభక్తులు-అంతర్జాతీయ వాదులు. మా నాయకుడు కిమ్‌ఇల్‌సున్ దీనిని పదే పదే వివరించేవారు. మా దేశంలో సోషలిజాన్ని త్వరితగతిన నిర్మించటం మా ధ్యేయం. ప్రపంచ విప్లవ క్రమానికి ఆ విధంగా మేము సహాయపడుతున్నాం.

జపాన్ వ్యతిరేక పోరాటంలో కొరియా కమ్యూనిస్టులు మూడు కర్తవ్యాలను నిర్వర్తించారు. పార్టీ శ్రేణులను బలపరచటం—విశాల జాతీయ ఐక్య సంఘటనను ఏర్పరచటం - సాయుధ దళాలను ఏర్పరచటం.

మా పార్టీ 1925లో పుట్టింది. ఆనాడు కొద్ది సభ్యులతో పార్టీ ఉండేది. పైగా వారిలో గ్రూపులు ఉండేవి. ఫలితంగా పార్టీ విచ్ఛిత్తి చెందింది. ఆ విధంగా 1928లో కొరియా కమ్యూనిస్టుపార్టీ ముక్కలుగా చీలిపోయింది. ఆ తరువాతఫ్యాక్టరీలలో. గ్రామాలలో. విద్యా సంస్థలలో రహస్య కమ్యూనిస్టు గ్రూపులు ఏర్పడినాయి. 1945 అక్టోబరు 10న కొరియా కమ్యూనిస్టుపార్టీ ఉత్తర కొరియా విభాగం ఏర్పడింది. కొరియా వర్కర్స్ పార్టీ స్థాపన ఆనాడే జరిగింది.

కఠిన అనుభవాలనుండి రాటుతేలిన కొరియా కమ్యూనిస్టులు పార్టీ పునర్నిర్మాణానికి పునాదులు వేశారు. సిద్ధాంత కృషికి సరియైన ప్రాధాన్యత యిచ్చారు. కార్మికులు, రైతులను ఐక్యపరచేందుకు పూనుకున్నారు. 1936లో పితృభూమి సంస్థ ఏర్పడింది. జపాన్ వ్యతిరేక జాతీయ సంఘటనగా అది ఆ తరువాత మారింది. కమ్యూనిస్టులను తీర్చిదిద్దేందుకు ఆ సంస్థ తోడ్పడింది.

జపాన్ వ్యతిరేక సాయుధ పోరాటకాలంలో మేం నీళ్ళలో చేపలాగా ప్రజలతో మెలిగాం. వారిపై మాకు పూర్తి విశ్వాసం వుంది. మా బలంలో మాకు నమ్మక ముంది.

ఆనాడు సాధించిన అనుభవం ప్రాతిపదికగా, దేశ విముక్తి అనంతరం ప్రజలను సమీకరించేందుకు, ఐక్య ప్రజాస్వామిక జాతీయ సంఘటనలో వారిని ఐక్యపరచేందుకు కృషి చేశాం. ఐక్య సంఘటన 1945 చివరిలో ఏర్పడింది. దీనిలో రైతాంగ పార్టీలు. పెటీ బూర్జువా పార్టీలు మధ్యస్థాయి బూర్జువాజీ భాగస్వాములుగా వున్నాయి. కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహించింది. కొన్ని మతసంస్థలు కార్మిక సంసలు కూడ దీనిలో చేరాయి.

నేటి మా ధ్యేయం దేశాన్ని ఐక్యపరచడం; కొరియా ప్రజాస్వామిక కాన్ఫెడరల్ రిపబ్లిక్‌ను ఏర్పాటు చేయడం.

హిట్లర్ జర్మనీ, జపాన్ సైనికవాదం ఓడిపోయాయి. దీనిలో సోవియట్ యూనియన్ నిర్ణాయక పాత్ర నిర్వహించింది. ఫాసిజం దాస్యం నుండి అనేక దేశాలను సోవియట్ యూనియన్ కాపాడింది. అణగారిన ప్రజల విముక్తికి అపార సహాయం చేసింది.

జపాను సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కొరియా విముక్తి సైన్యంతో పాటు సోవియట్ సైన్యం భుజం భుజం కలిపి పోరాడింది. సోవియట్ సైనికులు. మా దేశ గడ్డపై అసువులు బాశారు.

నేటి అంతర్జాతీయ పరిణామాలలో యీ సంఘీభావాన్ని సదా గుర్తుంచు కోవాలి. అమెరికా, జపాను, దక్షిణ కొరియాల మధ్య సైనిక పొత్తు ఏర్పాటుకు అమెరికా సామ్రాజ్యవాదం తీవ్ర కృషి చేస్తున్నది.

గత సంవత్సరం అమెరికా సామ్రాజ్యవాదం, వారి పశ్చిమ కొరియా తాబేదార్లు నిర్వహించిన సైనిక విన్యాసాలలో జపాను సైనిక దళాలు పరిశీలకుని హోదాలో పాల్గొన్నాయి.

మా దేశంలో సోషలిజం పురోగతికి, కొరియాలో ఉద్రిక్తత నివారణ. మాతృభూమి ఐక్యత, ఆసియాలోనూ, యావత్ ప్రపంచంలోనూ శాంతి పరిరక్షణతో ముడిపడి వున్నాయి.

సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాద పథకాలను ఓడించేందుకు, ప్రపంచ శాంతి పరిరక్షణకు సోషలిస్టు దేశాలమధ్య, కమ్యూనిస్టుపార్టీ లన్నింటి మధ్య సుదృఢ ఐక్యతను పెంపొందించుకోవాలి. దీనిలో మాకు పూర్తి విశ్వాసం వుంది. మార్క్సిజం-లెనినిజం పతాకం క్రింద, శ్రామికవర్గ అంతర్జాతీయత, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం ధ్యేయాలతో, సోషలిస్టు దేశాలతో సహృద్భావ, స్నేహ, సహకారాల విస్తృతికి మా ప్రజలు సర్వ ప్రయత్నాలు చేస్తారు. ★

ఇండోనీషియా కమ్యూనిష్టులు

ఎస్. సుడిమాన్

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మూడున్నర సంవత్సరాలపాటు ఇండోనీషియా జపాను ఆక్రమణలో వుంది. ఆనాడు డచ్ వలసవాదాల ఆధిపత్యంలో ఇండోనీషియా వున్నందున డచ్ ఇండియా అని దానిని పిలిచేవారు.

"ఉదయిస్తున్న సూర్య సామ్రాజ్యం" సైనికులు ఇండోనీషియాపై దాడి చేశారు. "తెల్ల వలసవాదాల నుండి ఆసియా ప్రజల" విముక్తి కొరకు అనే నినాదంతో యీ దుర్మార్గానికి పాల్పడ్డారు. జపాను తనకుతానుగా "పెద్దన్న"గా ప్రకటించుకుంది. ఇతర ఆసియా ప్రజలతోకలిసి "మహాతూర్పు ఆసియా" నిర్మించటం తన ధ్యేయమని చెప్పుకుంది.

ఈ నినాదాలు మొదట్లో ప్రజలలో కొంత భ్రమలు కల్పించాయి. కొంత మంది జాతియవాదులు దీనికి సహాయపడ్డారు. వారు స్వాతంత్ర్యం కొరకు పోరాడ లంటూనే దురహంకార భావాలను ప్రచారం చేశారు. కమ్యూనిజం పట్ల ద్వేషం పెంచుకున్నారు. కాని జపాన్ సైనికవాదుల నిజస్వరూపం బయట పడేందుకు ఎంతో వ్యవధి అవసరం లేకపోయింది. వారి ధ్యేయం "విముక్తి"కాదు నిర్దాక్షిణ్య వలసవిధానం. నిజరూపం వెల్లడి కావటంతో జపాను వ్యతిరేక ప్రజా ప్రతిఘటన ప్రారంభమయింది. కమ్యూనిస్టులు చొరవ ప్రదర్శించారు. డచ్ వలసవాదులకు వ్యతిరేకంగా పోరాడిన సుదీర్ఘ అనుభవం వారికి వుంది.

రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభానికి ముందు, అజ్ఞాత వాసంలో, కఠోర నిర్బంధంలో పనిచేస్తున్న ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ, కొమింటర్న్ 7వ మహాసభ తీర్మానాలననుసరించి జాతీయ ఐక్యసంఘటన నిర్మాణం కొరకు కృషి చేసింది. యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా, ఫాసిజం, సైనిక వాదానికి వ్యతిరేకంగా, విస్తృత శక్తులను యీ ఐక్య సంఘటనలోకి సమీకరించటం ధ్యేయంగా వారు పనిచేశారు, జాతీయవాద విప్లవ గ్రూపులు. ఇస్లామిక్ గ్రూపులతో కలిసి

పనిచేశారు. ఆ తరువాత వివిధ దేశభక్తియుత రాజకీయ గ్రూపులతో "ఇండోనీషియా పొలిటికల్ యలయన్స్" ఏర్పడింది.

ఒకే ఒక కార్మికవర్గ పార్టీలోకి ఐక్యపరచే లక్ష్యంతో కమ్యూనిస్టులు ప్రయత్నించినా అది సాధ్యపడలేదు. వలస పాలకులు అనేక సంవత్సరాలుగా దమనకాండ సాగించిన ఫలితంగా, ఆ తరువాత జపాన్ దురాక్రమణదారులు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పాశవిక నిర్బంధ విధానం అమలుపరచిన కారణంగా కమ్యూనిస్టుపార్టీ శాఖలు, కమిటీలు దేశమంతా ముక్కలయినాయి. సుశిక్షితులైన నాయకులు కొరవడినారు.

అయినా, కమ్యూనిస్టులు పట్టుదలతో జాతీయ సహకారానికి పనిచేశారు. జపాను వ్యతిరేక పోరాటంలో విస్తృత శక్తుల ఐక్యతకు వారు నిలబడ్డారు. కార్మికులు, మేధావులు, విద్యార్థులలో చురుకుగా పనిచేశారు. సమ్మెలు నిర్వహించారు. రైతాంగ నిరసన వుద్యమాలను నడిపారు.

సుకర్నో నాయకత్వాన జాతీయ వాదులలోని విప్లవకర శక్తులు, చట్టబద్ధ రాజకీయ పోరాటాన్ని సాగిస్తున్నాయి. దానికి కమ్యూనిస్టుల పోరాటం పెద్ద ప్రేరణను యిచ్చింది. 1927లో ఏర్పడిన ఇండోనీషియా నేషనల్ పార్టీ సంస్థాపకులలో సుకర్నో ఒకరు. ఆ పార్టీకి ఆయన అధ్యక్షుడు.

1945 ఆగస్టులో మా దేశ ప్రజలు స్వాతంత్ర్యం సాధించారు.

ఈ రోజున కమ్యూనిస్టుపార్టీ రహస్యంగా జీవిస్తున్నది; పోరాడుతున్నది. యీసారి అభివృద్ధి నిరోధక, సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. గత అనుభవం మాకు సహాయకారిగా వుంది. పార్టీ పునర్నిర్మాణానికి ఇది దోహదం చేస్తున్నది.

1965 లో కమ్యూనిస్టులపై సాగించిన బీభత్సకాండ, హత్యాకాండ వలన యావత్ పార్టీ పైనుండి క్రిందకు చెప్పనలవికాని నష్టాలకు గురయింది. విప్లవ సంస్థలు ధ్వంసమయినాయి. మాతో సన్నిహితంగా వుంటూ వచ్చినవారు, నిర్బంధ కాండ భయంతో దూరమయ్యారు.

ఇట్టి భయానక పరిస్థితులలో, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని 1970 దశకం ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీలోని మార్క్సిస్టు-లెనినిస్టు శక్తులు పార్టీ కేంద్ర నాయకత్వాన్ని పునర్నిర్మాణం చేశాయి. అయితే. అనేక సమస్యలు యింకా మిగిలినాయి. అభివృద్ధి నిరోధకుల దాడివల్లనూ, మావోయిస్టుల విచ్ఛిన్నకర పంథావల్లనూ, చాలామంది కమ్యూనిస్టులు యింకా పార్టీ నిర్మాణం వెలుపల వున్నారు.

ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుతం కమ్యూనిస్టు శ్రేణుల ఐక్యత కొరకు కృషిచేస్తున్నది. ఐక్యతా నినాదం యిచ్చింది. వారితో సంబంధాలు పెట్టు కుంటున్నది. మార్క్సిజం - లెనినిజంకు కట్టుబడినవారికి పార్టీలో పునః ప్రవేశం కల్పించడానికి తోడ్పడుతున్నది.

ఇండోనీషియాలోని ప్రజాతంత్ర, దేశభక్తియుత శక్తుల సహకారం కొరకు మన పార్టీ ప్రయత్నిస్తున్నది, ఇది నిజానికి కష్టసాధ్యమైన పని. అయితే సుహార్తో ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత పంథా, సామ్రాజ్యవాదంతో దాని రాజీ ప్రజ లలో అసంతృప్తిని రేకెత్తిస్తున్నది. ఇది క్రమంగా ప్రజాతంత్ర శక్తులకు, కమ్యూనిస్టులకు మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తున్నది.

ప్రజాస్వామ్యం కొరకు సాగే పోరాటం ప్రస్తుతదశలో, కార్మికులు, రైతు లతో పాటు జాతీయ దేశభక్తియుత బూర్జువాజీ, మేధావులు కూడ ప్రముఖపాత్ర వహిస్తారు. ఇది ప్రతిపక్షాల కార్యాచరణకు పునాది. ఇస్లాం వేదిక దీనికి వుప యోగపడుతున్నది. ఇండోనీషియా ప్రజలలో అత్యధికులు ఇస్లాం మతస్థులు. అది చట్టబద్ధ సంస్థ.

ప్రజాతంత్ర ప్రతిపక్షాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నది. సమిష్టి కార్య క్రమం ప్రాతిపదికగా ప్రజాతంత్ర శక్తులు ఐక్య సంఘటన అవసరమని కమ్యూ నిస్టుపార్టీ విశ్వసిస్తుంది. కమ్యూనిస్టుల మధ్య అంతర్జాతీయ సంఘీభావం పెంపొందాలి. ★

మాతృభూమికోరకు - ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టులు

— జో స్ లా వా

(ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు)

జపాను దండయాత్ర ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టులకు ఆశ్చర్యం కల్గించలేదు. 1930 దశకం ప్రారంభంలోనే యిట్టి ప్రమాదం గురించి హెచ్చరిక చేయడం జరిగింది. దేశ రక్షణ పాటవాన్ని పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కమ్యూనిస్టులు ప్రజాభిప్రాయాన్ని సమీకరించారు. కాని అధికారులు యీ విషయాన్ని అమెరికాకు వదిలివేశారు.

1942 జనవరి 2 వ తేదీన దేశ రాజధాని మనీలా నగరంలోకి దురాక్రమణదారులు ప్రవేశించారు. ఫిలిప్పీన్స్‌లోగల అమెరికా చివరి స్థావరం మే 7 న పడిపోయింది. దేశంలో ఒకే ఒక పార్టీ ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటనకు కృతనిశ్చయాన్ని ప్రకటించింది. ముందుగానే కార్యకర్తలను వివిధ పనులకు కేటాయించాం. పార్టీ నాయకత్వంలో రెండవ శ్రేణిని సిద్ధం చేశాం. మొదటిశ్రేణి నాయకత్వం ఒకవేళ అరెస్టయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తిచేశాం. ఆ తరువాత పరిణామాలు యీ చర్యలు ఎంతసక్రమమైనవో నిరూపించాయి.

ఐక్యసంఘటన నిర్మాణానికి కలిసిరావలసిందిగా ప్రజాతంత్ర శక్తులకు కమ్యూనిస్టులు పిలుపిచ్చారు. 1942 ఫిబ్రవరిలో జపాను వ్యతిరేక జాతీయఐక్య సంఘటన రూపొందింది. 1942 మార్చిలో జపాను వ్యతిరేక సైన్యం "హుల్‌బాలాహప్" ఏర్పడింది. గ్రామీణ పేదలు, కార్మికులు దీనిలో ప్రధాన భాగస్వాములు. వారితోపాటు మేధావులు, విద్యార్థులు, మహిళలు కూడ వున్నారు.

ప్రతిఘటనా సైన్యంలో పార్టీ రెగ్యులర్‌గా రాజకీయ కార్యకలాపాలను నిర్వహించింది. ప్రతి ఒక్క గెరిల్లా యూనిట్ కమాండ్‌లో ఒక కమ్యూనిస్టు

రాజకీయ అధికారి వున్నాడు. గెరిల్లా దళాలకు ప్రత్యేక తరగతులను నడిపారు. గెరిల్లా యుద్ధ తంత్రంతోపాటు వర్గ పోరాటం, జాతీయ విముక్తి ఉద్యమం గురించిన అంశాలు బోధించడం జరిగేది.

గెరిల్లా దళాల ప్రజా పునాదిని విస్తృతపరచడం ప్రథమ కర్తవ్యంగా ముందుకొచ్చింది. కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘాన్ని రద్దుచేసి దాని స్థానే రక్షణ దళాలను ఏర్పాటుచేసింది. ఇది ప్రజా సైన్యానికి రిజర్వ్‌గా వుంటుంది. గెరిల్లా దళాలకు సమాచారాన్ని సేకరించటం, ఆహారం, డబ్బు అందించడం, వార్తాహరు లను కాపాడటం దీని కార్యకలాపాలుగా వుండేవి పట్టణాలలోకూడ కమ్యూనిస్టులు పనిచేశారు.

ప్రజల పూర్తి మద్దతు లేకుండా ప్రతిఘటనా కార్యక్రమం విజయవంతం కాదని కమ్యూనిస్టుల విశ్వాసం.

గెరిల్లా సైనిక దళాల్లో రాజకీయ చైతన్యవంతులను మాత్రమే తీసుకునే వారు. ప్రజలతో ఎలా మెలగాలో గెరిల్లా దళాలకు బోధించేవారు, గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాముల దోపిడీనుండి పేదలను కమ్యూనిస్టులు రక్షించేవారు. భూమి కౌలును తగ్గించేందుకు భూస్వాముల చేత అంగీకరింపచేసేవారు. జపానీయులు జప్తు నుండి పంటను రక్షించేవారు.

తత్ఫలితంగా ప్రజల గౌరవాన్ని సానుభూతిని ప్రజా సైన్యం పొందగలి గింది. కమ్యూనిస్టుల ప్రతిష్ఠ ఇనుమడించింది. కమ్యూనిస్టు సైన్యం నిర్మాణకౌశ లంపై ప్రజలలో విశ్వాసం ఏర్పడింది. 1945 ప్రారంభంలో వారి దళాల్లో పది వేల మంది సైనికులు, అధికారులు ఉన్నారు. రిజర్వు దళాలుగా 30,000 మంది ఉన్నారు. మొత్తం యుద్ధ కాలంలో గెరిల్లా దళాలు 25,000 మంది శత్రు సైనికు లను చంపారు, అనేక ప్రాంతాలను విముక్తి చేశారు.

జపనీస్ ఆక్రమణదారులు కమ్యూనిస్టులను తమ ప్రథమ శత్రువుగా ప్రక టించారు. పార్టీ ప్రథమ శ్రేణి నాయకత్వాన్ని అరెస్టు చేశారు. పార్టీ అధ్యక్షులు క్రిసెంటో ఎవంజలిస్టర్‌ను ఉరితీశారు. దాదాపు ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా పట్టుబడినంత పనయింది. ఇది 1943 మార్చిలో జరిగింది. ఒక ముఖ్య మహా సభకు పొలిట్‌బ్యూరో ఆర్గనైజేషన్ డిపార్ట్‌మెంట్ అధిపతిగా నేను హాజరయ్యాను. అరణ్యంలో ఒక రహస్య కేంద్రంలో అది జరుగుతోంది.

సమావేశం ప్రారంభమయిన రెండు గంటల అనంతరం పరిసర ప్రాంతంలో జపాన్ సైనిక దళాలు కనిపించాయి. మహాసభ కార్యక్రమాన్ని అర్థాంతరంగా ముగించేశాం. మేము చిన్న గ్రూపులుగా విడిపోయాం. నేను, మరో ఇద్దరం చిట్ట

చివరన ఆ ప్రదేశాన్ని వదలి బయలుదేరాం. చీకటి సమయం. అంతా ప్రశాంతగా ఉన్నట్లు కనిపించింది. కాని ఆకస్మికంగా జపానీయుల కేకలువిన్నాం. ఆప్రాంతాన్ని జపాన్ సైనికులు తుడిచివేస్తున్నారు. మేము దట్టంగా ఎదిగిన దుబ్బుల్లో పడు కున్నాం. మాకు కొద్ది అంగుళాల దూరంలో జపనీయులు గాలిస్తూ వెళ్ళిపోయారు.

కొద్ది సమయం అనంతరం ఇతర కామ్రేడ్స్ మమ్ములను కలిశారు. ఆ ప్రాంతాన్ని జపానీయులు చుట్టుముట్టినట్లు మాకు అర్థమయింది. చక్రబంధనం నుండి బయటపడేందుకు 10 రోజులు వేచిఉన్నాం. మహా సభలో పాల్గొన్నవారంతా సురక్షితంగా తప్పించుకున్నట్లు మాకు తెలిసింది. పట్టుబడినవారిలో నాకు అత్యంత ఆత్మీయుడు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు విశిల్లానో యనాన్స్‌లో ఒకరున్నారు. నాకు పార్టీ సభ్యత్వాన్ని సిఫార్సు చేసింది ఆయనే. స్థానిక రైతుల సమక్షంలో ఆయనను తుపాకీ సన్నీలతో పొడిచి చంపారు. జపాన్ వ్యతిరేక నినాదాలిస్తూ ఆయన .. లిపోయారు.

ప్రారంభం నుండి ఇతరులతో రాజకీయ సహకారాన్ని మన పార్టీ ఏర్పరుచు కుంది. జాతీయ విముక్తి పోరాటంలో మేధావులు, మధ్యతరగతి ప్రజలు, దేశ భక్తియుత బూర్జువా సేక్షనులు పాల్గొన్నారు. వీరితో కలిసి పనిచేసేందుకు మాపార్టీ కొమింటర్న్ ఏడవ మహాసభ నిర్ణయాలు ఎంతో తోడ్పడినాయి. 1930 నుండి పార్టీలో ఉన్న ఒంటెత్తు విధానాన్ని అధిగమించగలిగాం. ఆ తరువాత కాలంలో మా పార్టీ ప్రతిష్ఠ ప్రభావం ఎంతగానో పెరిగాయి. నేడు మా పార్టీ సామ్రాజ్య వాద వ్యతిరేక దేశభక్తియుత సంఘటన నిర్మాణానికి కృషిచేస్తున్నారు. ఫిలిప్పైన్స్ స్వాతంత్ర్యం, శాంతి, ప్రజాస్వామ్యం, సామాజిక ప్రగతి లక్ష్యాలుగా ఉన్నాయి.

★

సిద్ధాంత సమస్యలు

[ఫ్రెడిరిక్ ఏంగెల్స్ 90 వ వర్థంతి, 165 వ జయంతి సందర్భంగా :

ఏంగెల్స్ సైద్ధాంతిక వారసత్వమూ, వర్తమాన కాలం

డా. స్తెపాన్ తితారెంకొ

పిహెచ్. డి. (చరిత్ర)

పునరుజ్జీవనోద్యమం "దిగ్గజాలు అవసరమైన యుగంగా వుండింది; అది ఆలోచన, వుద్రేకం, స్వభావాలరీత్యా, పాండిత్యంలో సర్వతోముఖ ప్రతిభరీత్యా దిగ్గజాలను సృష్టించింది" అని శాస్త్రీయ కమ్యూనిజానికి ఆద్యుల్లో ఒకరైన, కార్ల్‌మార్క్స్‌కు సహచరుడు, మిత్రుడు అయిన ఫ్రెడరిక్ ఏంగెల్స్ ఒకసారి అన్నాడు. ఈ చిత్రణను స్వయాన ఏంగెల్స్‌కే వర్తింపజేయవచ్చు.

సామాజిక పోరాటరంగంలో కార్మికవర్గం ప్రత్యక్షం కావడమనేది మార్క్స్, ఏంగెల్స్‌లను సృష్టించిన యుగానికి విలక్షణగుణంగా వుండింది. ఏంగెల్స్ అసాధారణ భౌతికవాద తత్వవేత్త, ఆర్థికవేత్త, చరిత్రకారుడు, గొప్ప పత్రికా రచయిత. ఆయనకు కనీసం రెండు డజన్ల విదేశభాషలు తెలుసు. పెట్టుబడిదారీ సమాజాన్ని విప్లవాత్మకంగా మార్చగల భౌతిక, నైతిక, బౌద్ధికశక్తిగా కార్మికవర్గాన్ని తీర్చిదిద్దే ఆశయానికి ప్రచండవిప్లవకారుడైన ఏంగెల్స్ తన యావజ్జీవితాన్ని అంకితంచేశాడు. 1842 లో ఇంగ్లండ్‌లో తన కుటుంబ పారిశ్రామిక సంస్థకు ప్రతినిధిగా వుంటూ ఏంగెల్స్ కార్మికుల పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసు

కోవడం మొదలెట్టి, సోషలిజమూ, పోరాటమూ మాత్రమే కార్మికవర్గ భవిష్యత్తుకు మార్గాన్ని ఆవిష్కరిస్తాయనే నిర్ధారణకు వచ్చాడు. మూడేళ్ళ తర్వాత "ఇంగ్లండ్‌లో కార్మికవర్గ పరిస్థితి" అనే పేరుతో ఏంగెల్స్ తన పుస్తకాన్నొకదాన్ని ప్రచురించాడు. అందులో ఆయన సోషలిస్టు విప్లవం అనివార్యమని రుజువుచేశాడు.

1844 లో ఏంగెల్స్ మార్క్స్‌ను కలుసుకొన్నాడు; అప్పటినుండీ వారిద్దరి మధ్యా యెంతో విజయవంతమైన సహకారం ప్రారంభమయింది. వారు రెండు మౌలికమైన రచనలు చేశారు. అవి — "పవిత్ర కుటుంబం, లేక విమర్శనాత్మక విమర్శపై విమర్శ", "జర్మన్ భావజాలం". ప్రపంచంపట్ల,సామాజిక జీవితంపట్ల భావవాద దృక్పథంపై ఆ రచనల్లో వారు చావుదెబ్బతీసి నూతన భౌతికవాద సిద్ధాంతానికీ, శాస్త్రీయ సోషలిజానికీ పునాదులు వేశారు.

1848 లో మార్క్స్, ఏంగెల్స్‌లు తమ ప్రఖ్యాత "కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక"ను ప్రచురించారు. ఈ చిన్నపుస్తకం అనేక సంపుటాలకు దీటైనది. "స్పష్టతతో, అద్భుతమైన మేధాశక్తితో యీ రచన ఒక నూతన ప్రపంచభావనను, అంటే దృఢమైన భౌతికవాదాన్ని రూపొందించింది; యిది సామాజిక జీవిత రంగానికి కూడా పరివ్యాప్తమయింది; ఈ రచన అత్యంతసమగ్రమైన, ప్రగాఢమైన అభివృద్ధి సిద్ధాంతంగా గతితర్కాన్ని రూపొందించింది; వర్గపోరాట సిద్ధాంతాన్ని, ఒక నూతన, కమ్యూనిస్టు సమాజ సృష్టికర్త అయిన శ్రామికవర్గ ప్రపంచ-చరిత్రాత్మక విప్లవకరపాత్రకు సంబంధించిన సిద్ధాంతాన్ని రూపొందించింది" అని లెనిన్ రాశాడు.

తత్వశాస్త్రానికీ, సామాజిక శాస్త్రానికీ, చరిత్రకూ, రాజకీయ అర్థశాస్త్రానికీ, చట్టానికీ, రాజ్యానికీ, ప్రకృతిశాస్త్రాలకూ, సైనిక కళకూ, మతానికీ, సాహిత్యానికీ, కళలకూ సంబంధించిన సమస్యలను ఏంగెల్స్ అద్భుతంగా విశ్లేషించాడు. ఈ రంగాలన్నిటిలో ఆయన మౌలికంగా చరిత్రాత్మక ప్రాముఖ్యంగల భావాలను వ్యక్తంచేశాడు. యీనాడు యే విద్యావంతునికైనాసరే ఏంగెల్స్ రచనలను అధ్యయనం చేయకతప్పదు.

ఉదాహరణకు, "యాంటీ డ్యూరింగ్", "ప్రకృతి గతితర్కం" అనే పుస్తకాలను తీసుకుందాం. మొదటి పుస్తకంలో మార్క్సిజంపై జరిగిన సమగ్రమైన వాదోపవాదాలున్నాయి; అందులో ఆయన మార్క్సిజాన్ని పొందికగల బోధగా, అభిప్రాయాల వ్యవస్థగా విశదీకరించాడు. మార్క్సిజానికి చెందిన అన్ని అంశాలనూ, అంటే తత్వశాస్త్రాన్నీ, రాజకీయ అర్థశాస్త్రాన్నీ, శాస్త్రీయ కమ్యూనిజాన్నీ ఆ రచనలో ఆయన విశ్లేషించాడు. ఏంగెల్స్ వాటిని ప్రజారంజకం చేయడమే

గాకుండా, అనేక నూతన భావాలతో పరిపుష్టం చేశాడు; యివి మార్క్సిస్టు శాస్త్రాన్ని ముందుకు తీసుకెళ్ళాయి.

ఈ రెండు రచనల్లో భౌతికవాద గతితర్కాన్ని వివరించడంపట్ల ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబర్చాడు. దానిపై మితవాద, అతివాద మార్క్సిస్టు విమర్శకులు యిప్పటికీ వివాదం లేవనెత్తుతున్నారు. గతితర్కాన్ని కేవలం మానవుని బౌద్ధిక కార్యకలాపాలకు మాత్రమే వర్తింపజేయాలనీ, అందువల్ల అది ఆత్మగతమైనదనీ, అందువల్లే దాన్ని ప్రకృతికీ, సామాజికాభివృద్ధికి వర్తింపజేయవీలులేదనీ మితవాదులు అంటున్నారు; కాగా గతితర్కాన్ని సామాజిక సంబంధాలకు మాత్రమే వర్తింపజేయాలని అతివాదులు అంటున్నారు.

మానవుని గతితార్కిక ఆలోచన అనేది ప్రకృతిలోని, సమాజంలోని గతితార్కిక ప్రక్రియలకు ప్రతిబింబమని ఏంగెల్స్ యీ రెండు రచనల్లో తిరుగులేని విధంగా రుజువుచేశాడు. ఈ వస్తుగత గతితర్కంలేకుంటే, ఆత్మగత గతితర్కం వుండేదికాదు.

ఏంగెల్స్ రచనలు మార్క్సిజపు వారసత్వంలోభాగం; ప్రాణి పుట్టుక, పరిణామమూ, వివిధ చారిత్రకదశల్లోని సామాజిక నిర్మాణాలూ, రాజ్యం, వర్గాల పుట్టుకా, అర్థశాస్త్రానికీ, రాజకీయాలకు మధ్యగల సంబంధమూలాంటి అనేక కీలకమైన సమస్యలను గురించిన శాస్త్రీయ సాధికార సమాచారం యీ రచనల్లో వుంది.

మౌలికమైన రచన అయిన "కుటుంబం, ప్రైవేటుఆస్తి, రాజ్యాలపుట్టుక"లో ఏంగెల్స్ చరిత్రను విశ్లేషించి, బూర్జువా సిద్ధాంతవేత్తలు శాశ్వతమైనదీ, స్థిరమైనదీ అని ప్రకటించిన ప్రైవేటు ఆస్తి, రాజ్యమూ కృశించిపోతాయని సందేహానికి తావులేకుండా రుజువుచేశాడు. లెనిన్ యీ రచనను "ఆధునిక సోషలిజానికి చెందిన మౌలిక రచనల్లో ఒకటిగా" పరిగణించాడు.

మార్క్సిస్టు రాజకీయ అర్థశాస్త్ర మౌలిక సూత్రాలనూ, దాని విషయాన్నీ, పద్ధతులనూ, దాని చారిత్రక ప్రాముఖ్యతనూ రూపొందించిన ఘనత చాలావరకూ ఏంగెల్స్‌కు దక్కుతుంది. మార్క్స్ చిత్తుప్రతిగా, అసంపూర్ణంగా వదలిపెట్టిపోయిన "పెట్టుబడి" రెండవ, మూడవ సంపుటాలను ప్రచురణకు సిద్ధంచేసి ఏంగెల్స్ నిజంగానే బ్రహ్మాండమైన కృషిసల్పాడు. ఏంగెల్సే యీ కృషి చేయకుండావుంటే "పెట్టుబడి" రెండవ, మూడవ సంపుటాలను గురించి మానవాళికి దాదాపు యేమీ తెలిసివుండేదికాదు.

పెట్టుబడిదారీవిధానం అంతంకావడానికి అనివార్యంగా దారితీసే, చివరకు దాని స్థానంలో ఒక నూతన, మరింత ప్రగతిశీల సామాజిక వ్యవస్థ రావడానికి

దారితీసే పెట్టుబడిదారీ విధాన నియమాలను ఏంగెల్స్ తన అనేక రచనల్లో విశ్లేషించాడు. శాస్త్రీయ కమ్యూనిజం అనేది దాని ప్రత్యర్థులు చెపున్నట్టుగా ఆత్మగత వూహాగానంకాదు ఏంగెల్స్ అభిప్రాయం ప్రకారం యిది బూర్జువాసమాజంలో పెట్టుబడిదారులకూ, వేతన కార్మికులకూ మధ్యగల వర్గశత్రుత్వాలను గురించిన, వుత్పత్తిలో అరాచకత్వాన్ని గురించిన పరిశీలన ఫలితం.

బూర్జువా సమాజంలోని వైరుధ్యాలూ, అందులో జరిగే వర్గపోరాటమూ ప్రజల దుర్బుద్ధి ఫలితంకావు. అవి పెట్టుబడిదారీవిధాన అభివృద్ధిలో అంతర్నిహితమైవున్నాయి. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందేకొద్దీ ధనికులకూ, పేదలకూ మధ్యగల శ్రమకూ, పెట్టుబడికీ మధ్యగల సంబంధాలు ప్రకోపిస్తాయి. ఈ శత్రుత్వాలు తీవ్రతరమయ్యేకొద్దీ బూర్జువారాజ్యం అంతకంతకూ ఎక్కువగా సమాజవ్యవహారాల్లో జోక్యం కలుగజేసుకుంటుంది. అది సైన్యాన్ని, పోలీసును, వగైరాలను ప్రయోగించడంద్వారా అంతకంతకూ యెక్కువగా దమనకాండకూ, సైనిక, అధికార నిరంకుశ పీడనకూ పూనుకుంటుంది. ఈ అధికారం మొత్తం సమాజాన్నీ, రాజ్యాన్నీ ముంచివేసేటంతటి ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని ఏంగెల్స్ రాశాడు.

అమెరికా యిందుకు చక్కటి తార్కాణం. అక్కడ రాజ్యం సైనిక-పారిశ్రామిక సముదాయంతో సంలీనంకావడమేగాక దానికి లోబడివుంటోంది. సైనిక-పారిశ్రామిక సముదాయం అంతకంతకూ ఎక్కువగా దేశీయ, విదేశాంగ విధానాన్ని నిర్ధారించే పెత్తందారీ శక్తిగా మారుతోంది. అమెరికా ప్రభుత్వసంస్థల పాత్ర నామమాత్రమైపోయిందని ఇంటర్నేషనల్ హెరాల్డ్ట్రిబ్యూన్ పేర్కొనడంలో ఆశ్చర్యమేమీలేదు.

1870 దశకంలోనే యూరప్‌లో సైనికవాద ప్రాబల్యంవున్నట్టు ఏంగెల్స్ రాశాడు. "సైన్యం రాజ్యానికి ప్రధాన లక్ష్యమూ, అంతిమ లక్ష్యమూ అయిపోయింది; దేశదేశాల ప్రజలు, సైనికులకు సరఫరా చేయడానికీ, వారికి తినబెట్టడానికీ మాత్రమే మనుగడసాగిస్తున్నారు (....). యేదేమైనప్పటికీ యీ సైనికవాదం తనగొయ్యి తానే తవ్వుకుంటోంది" అని ఆయన రాశాడు.

జర్మనీ యుద్ధమంటూచేస్తే ప్రపంచ యుద్ధమే చేస్తుందని ఏంగెల్స్ ఆశ్చర్యం గొల్పేవిధంగా భవిష్యత్ దర్శనంచేసి జోస్యం చెప్పాడు. ఆ జోస్యం అద్భుతమైనదని లెనిన్ పేర్కొన్నాడు.

ఏంగెల్స్ మరణించిన తర్వాత రెండు దశాబ్దాలకు మొదటి ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లింది. ఆ తర్వాత రెండవ ప్రపంచయుద్ధం వచ్చింది. అది ఫాసిజం ఓట

మికీ, ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ ఆవిర్భావానికీ, వలసవిధాన పతనానికీ దారి తీసింది.

చారిత్రక రంగంనుండీ తనంత తానుగా వుపసంహరించుకోడానికి యిష్టం లేని పెట్టుబడిదారీవిధానం మొండిగా సైనిక శక్తిని పట్టుకుని వేలాడుతోంది; తన షరతులను బలవంతంగా యితర దేశాల ప్రజలపై రుద్దే ప్రయత్నంలో అది అధునాతన ఆయుధ వ్యవస్థల్లో ఆధిక్యత సంపాదించడానికి ప్రయత్నం చేస్తోంది. ఏంగెల్స్ కాలంలో వున్నట్టుగా యూరప్‌లోని ఆయుధాగారాలను, స్థావరాలను క్రూప్ ఫిరంగులతో, మౌజెర్ రైఫిళ్ళతోగాకుండా, యిప్పుడు పెర్షింగ్, క్రూయిజ్ మిసిలీలతో, సామూహిక విధ్వంసక ఆయుధాలతో నింపుతున్నారు.

మానవాళి మనుగడకే ముప్పుతెచ్చేటంతటి స్థాయికి అభివృద్ధి నిరోధక సామ్రాజ్యవాద వర్గాలు సైనికవాదాన్ని పెంచి పోషించాయి. కానీ, పెట్టుబడిదారీ విధానాన్ని దృష్టిలో పెట్టుకుని ఏంగెల్స్ అన్నట్టుగా తన చర్యల ఫలితాన్నుండీ యేదీ తప్పించుకోలేదు. మానవుణ్ణి మానవుడు దోచుకోవడంపై ఆధారపడిన వ్యవస్థ "తన స్వయంకృతాపరాధాల పర్యవసానాలనుండీ తప్పించుకోలేదు." సోషలిజం మాత్రమే, శ్రామిక ప్రజలందరికీ నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుగల యీ సమాజంమాత్రమే, పెట్టుబడిదారీ విధానానికి యేకైక ప్రత్యామ్నాయం. యీ విషయాన్ని మార్క్స్, ఏంగెల్స్‌లు భవిష్యద్దర్శనం చేశారు.

ఏంగెల్స్ పేరు సర్వదా మార్క్స్ పేరు పక్కనే వుంటుంది; యెందుకంటే మార్క్సిజానికి ఏంగెల్స్‌చేసిన దోహదం లేకుండా మార్క్సిజాన్ని వూహించుకోలేము.

★

సోవియట్‌లో భారతీయ అధ్యయనం - 5

— ఏటుకూరు బలరామమూర్తి

బౌద్ధయుగ పూర్వ భారతీయ అధ్యయనం సోవియట్‌లో రెండు అన్వేషణ మార్గాలద్వారా సాగింది.

బౌద్ధ, సాంఖ్యధోరణులు వృద్ధిచేసిన తాత్విక ప్రతిపాదనల బీజాలు అంతకు పూర్వమే 6 శతాబ్దాలక్రితం రూపొందిన ఉపనిషత్తులలో అస్పష్టంగానైనా ఉండక పోతాయా అనేది ఒక అన్వేషణ.

ఉపనిషత్తులు, వేదాలు - ఇంకా వెనక్కు వెళ్ళి హరప్ప నాగరికతనాటి చారిత్రిక పరిస్థితులకు, నాటి తాత్వికభావ ప్రపంచానికిగల సంబంధం ఏమి అనేది రెండో ప్రశ్న.

ప్రపంచానికంతా మూలం స్థితి అని ఉపనిషత్తులు, గతి అని బౌద్ధం ప్రవచించాయి. ఉపనిషత్తులలోని ఆత్మ, పరమాత్మ భావనలు నిరాకార, నిర్గుణ, నిరామయ జడాత్మక ధోరణికి, బౌద్ధంలోని గతిభావన, పరిణామాత్మక, ప్రవాహ సదృశ, నిత్య నూతన పురోగామి భావనకు త్రోవ తీయటానికి ఇదే కారణం. కాగా ఉపనిషత్తులలో అక్కడక్కడా గతి ప్రధాన భావ బీజాలు లేకపోలేదు.

ఈశావాస్య మిదం సర్వం

యత్కించిత్ జగత్యాం జగత్

అని ఈశావాసోపనిషత్తులోని సూక్తం.

జగత్ అనగా నిత్య పరిణామశీలం, చలనరూపం. దృశ్యమాన ప్రపంచం యావత్తూ చలనశీలం. అందులోని ప్రతి పరమాణువు (యత్‌కించిత్) కూడా చలనశీలమే. చలనశీలమైన పరమాణు పూరితమైన ఈ బ్రహ్మాండం యావత్తూ ఈశ్వరునితో నిండిఉంది.

పై భావననుండి రెండు నిర్ధారణలు చేయవచ్చు. చలనశీలత మౌలికం. ఈశ్వర భావన అందుకు పర్యాయపదం మాత్రమే.

బౌద్ధం ఇందులోని ప్రథమాంశాన్ని స్వీకరించి, ఈశ్వరభావాన్ని పదాన్ని, సైతం తిరస్కరించింది. గతితార్కిక దృష్టిని రూపొందించింది.

ఉపనిషత్తులలో ఏదో ఒకటి రెండుచోట్ల మాత్రమే పై చలనశీల భావన ఉన్నందున, అత్యధిక సూక్తులలో చలనరాహిత్య, నిర్గుణ పరబ్రహ్మ భావనే ప్రధానమైనందున, సాంప్రదాయకులు మరో విధంగా వ్యాఖ్యానంచేశారు. దృశ్యమాన జగత్తు అంతా చలనశీలం. నిజమే. కాని దీనికి అతీతంగా, ఆవరిస్తూ చలనరహిత ఈశ్వరభావ పరిష్వంగం ఉన్నది అని. శంకరాచార్యుని వ్యాఖ్యానం ఇలా సాగుతుంది.

నిర్దిష్టత నుండి అనిర్దిష్టతకు, ప్రత్యేకతనుండి సాధారణతకు పయనించటం, ఊహించటం తత్వశాస్త్ర ప్రత్యేకత. భావ పరిణామక్రమంలో ఇది అత్యవసరమైన ముందడుగు. సాధారణాంశాన్ని భావించినమీదట దానికి ఆలంబనమైన నిర్దిష్ట రూపాన్ని విసర్జించి, విస్మరించి, కేవలం స్వైరభావ విహారం చేయటంతో భావవాద తాత్విక ధోరణి ఆవిర్భవించింది.

ఆత్మ సర్వ వ్యాపితం. అది నిరాకారం తద్భావన, జ్ఞానసాధనకు మార్గం-ఈ ఉపనిషత్ తాత్వికధోరణి, అధర్వణవేదంలో మార్మికతను స్వీకరించింది. ఆత్మ పరమాత్మ - ఇత్యాది భావనలన్నీ నామరూపాలు మాత్రమే. వస్తువులు కావుగదా !

ఇంతటితో ఆగలేదు. అద్వైతం అంటే ఒకటి. ద్వైతంరెండు, త్రిగుణాలు మూడు. దిక్కులు నాలుగు. పంచభూతాలు ఐదు. ఇలా చెప్పుకుపోతే ప్రతి భావ సముదాయం ఏదో అంకెగా క్లుప్తీకృత మౌతుంది. భావాన్ని వదలి అంకెను మాత్రం స్వీకరించి, దానికొక మార్మికత, అతిలోకత్వం ఆపాదించటంతో మార్మికత తల ఎత్తింది. ఇట్టి మార్మికత మొదట్లో ఇంద్రజాల విద్యలో ఉండేది. అదే తిరిగి దర్శనమిచ్చింది. ఇదొక విషచక్రం. ప్రాచీన భావవాద తాత్విక ధోరణులు ఈ విష చక్రంలో నుండి బైట పడలేకపోయినాయి. కనుకనే అద్వైతంలో శ్రీ చక్రం చోటు చేసుకుంది. జ్ఞాన ప్రధాన మైనతాత్విక ధోరణి మార్మిక, తాంత్రిక ప్రధానమైన శ్రీచక్రంతో రాజీ పడ్డది.

ఈ బలహీనత అధ్వరణ వేదంలోనే కనిపిస్తుంది. బౌద్ధం సైతం దీనికి బలిగాక తప్పలేదు, బుద్ధుని బోధలు మహాయాన వ్యాఖ్యానంలో దర్శనమిచ్చే ప్రతి గ్రంథంలోనూ. నామ, రూప ఏవ "పేరు, ఆకారం మాత్రమే" అనగా సారం ఏమీలేదు అనే శూన్యతా భావం ప్రవేశించింది.

వైదిక కర్మలకు అతి ప్రాధాన్యమిచ్చే పూర్వ మీమాంస. దేవాతా భావనను త్రోసిపుచ్చింది. అగ్ని. ఇంద్రుడు. వాయువు లాంటిపదాలు ఆలంబనలు మాత్రమే నిజానికి అలాంటి దేవతలులేరు. ఉన్నా వారితో నిమిత్తం లేకుండానే మంత్రాలకు అతీత శక్తి ఉంది.

మంత్రాల అర్థం తెలియనక్కర లేదా? అక్కర లేదు. స్వరం. ధ్వని ముఖ్యం. ఇలా పోయి పోయి పూర్వమీమాంస. మార్మికతలో మునిగిపోయింది.

మార్మికతనుండి తాత్వికత, అందులోవి అస్పష్టత ఫలితంగా తిరిగి మార్మికత ఆవహించటం, వైదిక, అవైదిక తాత్విక ధోరణులన్నిటి సామాన్య లక్షణం.

ఈ సామాన్య లక్షణం ఇటీవల సోవియట్ పరిశోధకుల దృష్టి నాకర్షిస్తున్నది.

నిజానికి భారతీయ తత్వశాస్త్ర ప్రత్యేకతే ఇది. దీనిని చూసే పాశ్చాత్య తత్వవేత్తలు హెచ్చుమంది. భారతీయ తత్వశాస్త్రంలో, పాశ్చాత్య తత్వశాస్త్రంలో వలె శుద్ధ తాత్వికత లేదని కనుక ద్వితీయ శ్రేణికి చెందినదని భావించారు. ఈ భావన సరికాదు. భారతీయ తత్వశాస్త్ర ప్రత్యేకతను బలహీనతగా ఎంచటానికి కారణం, పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని పరమ ప్రమాణంగా భావించుటవల్ల.

ఈ పోలికే తప్పు. కొన్ని చారిత్రక కారణాలవలన. యూరోపియన్ తత్వశాస్త్రం ఒక మార్గాన భారతీయ తత్వశాస్త్రం మరొక మార్గాన నడిచాయి.

ప్లేటో, అరిస్టాటిల్‌లు యూరోపియన్ భావవాద తత్వశాస్త్రానికి మూల పురుషులు, గ్రీక్ మతధోరణుల నుండి వేరుపడి వారు తత్వశాస్త్రాన్ని రూపొందించారు. కనుకనే సృష్టికర్త- దేవం అనే మాటలు వారి రచనలలో దాదాపు లేవు. ఆత్మ అనే మాట (soul) ప్లేటో రచనలలో ఉన్నా భారతీయుల ఆత్మభావనకు. దానికి వ్యత్యాసం ఉంది. ఆత్మ ఒక భావన మాత్రమే. జీవన చక్రం నుండి మోక్షం సంపాదించటం ఏకైక లక్ష్యం అనే భారతీయ ఆత్మభావనకు దీనికి సంబంధంలేదు. మతం నుండి తత్వశాస్త్రం ఆనాడే యూరపులో వేరైంది.

భారతదేశ పరిస్థితి వేరు_జ్ఞాన సంపాదన తత్వశాస్త్ర ఏకైక లక్ష్యమని చెప్పినవారు ఉపనిషత్కారులు, పాశ్చాత్యుల శుద్ధ తత్వశాస్త్రం ఉపనిషత్తులలో లేకపోలేదు. "సత్యం. జ్ఞానం. అనంతం. బ్రహ్మ" "తత్వమసి" "ప్రజ్ఞానం బ్రహ్మ"అనే మాటల్లో జ్ఞానమే సర్వస్వమనే భావన ఉంది. అయితే, ఆత్మ పరమాత్మ. అని.జీవం. పరబ్రహ్మ అని. ఈ రెంటి అద్వైత సాధన జీవిత లక్ష్యం అనే అంతస్సూత్రం ఉపని షత్తులలోనూ ఉంది. అదొక బలహీనతగా భావించ

రాదు. వేలాది సంవత్సరాలుగా. జీవితం, మృత్యువు-వీటి సారాంశం ఏమిటి అనే అనంతమైన వెదుక భారతీయ ప్రత్యేకత. అది బలహీనతకాక వ్యక్తిఔన్నత్య సాధనా చిహ్నమని సోవియట్ తత్వపరిశోధకులు గుర్తిస్తున్నారు.

ఈ గుర్తింపు ఫలితంగానే వారు భారతీయ పరిశోధనకు విశేష ప్రాధాన్య మిస్తున్నారు. తాత్వికంగా భావవాదం, భౌతికవాదం కంటె క్రిందిమెట్టేకాని వేలాది సంవత్సరాలుగా భావవాదం, మేధావులను ఆకట్టుకోవటానికి కారణం ఏమిటి? ఏదో తెలియని, మనశ్శాంతి, వ్యక్తి ఔన్నత్యం. సమాధిస్థితి, ప్రశాంతతలకు భావ వాదం చిహ్నంగా నిలవటం.

కర్మలేని జ్ఞానం అద్వైతంగాను, జ్ఞానంలేని కర్మ పూర్వ మీమాంసగానూ-వికృత రూపంలో వేరు పడటంతో జ్ఞానకర్మ సమన్వయానికి గాను గీతా రచన సాగింది.

నిష్కామ కర్మ భావన అలా వచ్చింది. కర్మచేయాలి, గుడ్డిగాకాదు. తెలిసి మరీ చేయాలి. అనగా జ్ఞాన సమన్వితంగా చేయాలి. కాని కర్మఐన మరుక్షణం నుండి ఫలితం ఏమిటి అనే మానసిక ఆందోళన, కూడదు. అదే అన్నిరకాల అసం తృప్తికీ కారణం, కర్మ ఐన తర్వాత, ఆ విషయం పూర్తిగా విస్మరించి అరిషడ్వ ర్గాలను తనలో ఇముడ్చుకొని సమాధి స్థితుడు కావాలి. అదే స్థితప్రజ్ఞత్వం.

ఈ తాత్విక భావనకూడా సోవియట్ పరిశోధకులను విశేషంగా ఆకర్షి స్తున్నది.

ఉపనిషత్తులలో ఇంతటి మహోన్నత తాత్విక భావసృష్టి ఎలా జరిగింది. నాటి సామాజిక చారిత్రక పరిస్థితులు ఏవి అనే అన్వేషణ మార్గంలో సోవియట్ పరిశోధకులు వేదకాల చరిత్రపై దృష్టి సారించారు.

భారతీయ రచనలు

ఈ సమస్యపై భారతీయ పండితుల రచనలన్నీ వారు విశిష్ట శ్రద్ధతో పరిశీ లించారు.

శ్రీ ఎస్. ఎ డాంగే రచించిన "ఆదిమ కమ్యూనిజం నుండి బానిసత్వం వరకు భారతదేశం" అను గ్రంథం "భారతీయ చరిత్ర-ఒక పరిచయం" అను డి. డి. కోశాంబి గ్రంథం. ఆర్. యస్. శర్మ రచించిన "ప్రాచీన భారతదేశంలో శూద్రులు", "భారతీయ ఫ్యూడలిజం" అను గ్రంథాలు తదితరాలు విశేష ఆసక్తిని రేకెత్తించాయి పై గ్రంథాలన్నీ రష్యన్ భాషలోకి అనువాదం పొంది, పెక్కు పునర్ముద్రణలు పొందాయి.

యజ్ఞ, యాగాది క్రతువులకు శ్రీ డాంగే యిచ్చిన సామాజిక వ్యాఖ్యకు పరిశోధకులు విశేష ప్రాధాన్యం యిచ్చారు. కాగా ప్రాచీన సమాజ చిత్రణలో, పని విభజన, సరుకుల మారకం, గ్రామీణ వ్యవస్థ విచ్ఛిత్తిలాంటి రూపాలు అతి త్వరలో మార్పు చెందినట్లు ఆయన చేసిన వ్యాఖ్య అతిశయోక్తిగా భావించారు. కేవలం సాహిత్య ఉదాహరణలపై ఆధారపడి పురావస్తు పరిశోధనల ప్రస్తావనే లేకపోవటం మరో లోపం.

కోశాంబి, ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల ప్రాతిపదికపై పరిశోధన సాగించారు వ్యవసాయ పనిముట్లను వెలికితీసి కాలనిర్ణయం చేశారు. నిస్సందేహంగా వీరిది దృఢమైన ప్రాతిపదిక. కోశాంబి రచనలు పదుల సంఖ్యలో భారతీయ చరిత్రకారులకు పరిశోధనాశక్తిని కలిగించాయి. ప్రస్తుతం విశ్వవిద్యాలయ అధ్యాపకులుగా ఉన్న పెక్కుమంది పరిశోధకులు కోశాంబిని గురుతుల్యుడుగా భావిస్తున్నారు.

కాగా, వీరి గ్రంథంలో కూడా సోవియట్ పండితులు ఒక పరిమితిని గమనించారు. చాలా సందర్భాలలో వీరు వర్గాన్ని, వర్ణాన్ని ఒకటిగా చిత్రించారు. భూస్వామ్య వ్యవస్థకుగల రాజకీయ, న్యాయ సంబంధ పునాదికి అధిక ప్రాధాన్యమిచ్చి, ఆర్థిక పునాదిపై తగినంత పరిశోధన చేయలేదు.

ఇలాగే ఇతర భారతీయ పండితుల గ్రంథాలపై కూడా వారు నిశిత పరిశీలన, ఆదరపూర్వక ఆమోదం వెలిబుచ్చుతూనే వున్నారు.

ఆర్య, అనార్య ఘర్షణ, హరప్ప నాగరికతా ప్రాధాన్యత అనేవి ప్రాచీన చరిత్రకు సంబంధించిన రెండు జటిల సమస్యలు.

ఆర్యులు మధ్యాసియా ప్రాంతం నుండి క్రీస్తు పూర్వం 2000-3000 మధ్య భారతదేశంలో ప్రవేశించి వుంటారనే విషయంలో ఎవరికీ భేదాభిప్రాయం లేదు. అంతకు పూర్వమే హరప్ప నాగరకతా విలసనం ఉండేదనికూడా అంతా అంగీకరిస్తున్నారు.

కాగా హరప్ప నాగరికతా విధ్వంసనకు, ఆర్యుల దండయాత్రలే ప్రధాన కారణమా ? ఆర్య, అనార్య ఘర్షణలుగా చిత్రితమైనవన్నీ పరాయి ఖండం నుండి వచ్చినవారికి, అంతకు పూర్వమే భారతదేశంలో స్థిరపడిన వారికి ఘర్షణలా అనే విషయంలో పాశ్చాత్య చరిత్రకారుల వ్యాఖ్యలను సోవియట్ పరిశోధకులు ఆమోదించటంలేదు.

హరప్ప నాగరికతకు మెసొపొటేమియా నాగరికతకు సంబంధమున్నమాట వాస్తవం. అయితే నగర నిర్మాణకళను, మెసొపొటేమియా నుండి దిగుమతి చేసు

కాని హరప్ప నగర నిర్మాణం జరిగిందనే వాదనను సోవియట్ పరిశోధకులు ఆమోదించరు విదేశాలనుండి ఆదానం ఉండవచ్చు. కాని నాగరికతా విలసనకు మూలం స్వదేశంలోని ఉత్పత్తి శక్తుల సంబంధాలలో ఉంటుంది. ఆ దృష్ట్యా హరప్ప నాగరికతను అధ్యయనం చేయాలని సోవియట్ పరిశోధకుల భావన.

మెసొపొటేమియా బానిస వ్యవస్థపై ఆధారపడిన సమాజం. హరప్ప శిధిలాల ద్వారా, వర్గ వ్యత్యాసాలు అక్కడా వున్నట్లు స్పష్టమౌతున్నది. కాగా మెసొపొటేమియా బానిస వ్యవస్థకు, హరప్పాకు కొంత తేడా ఉన్నది.

మెసొపొటేమియా నాగరికత ఎడారి మధ్య నీటిబుగ్గలాగా, టైగ్రెస్, యూఫ్రిటెస్ నదీతీరాలలో వికసించింది. హరప్ప నాగరకత సింధునదీ తీరాన వికసించింది. కాగా సింధు పరిసర ప్రాంతం అప్పటికి ఎడారి కాదు. కీకారణ్యాలు, జీవనదులు, కొండలు ఉన్న ప్రాంతం. ఈ భౌగోళిక పరిస్థితులు నాటి సామాజిక పరిస్థితులపై ప్రభావాన్ని కల్పించాయి.

మెసొపొటేమియాలోని బానిసలకు పారిపోదామన్నా దిక్కులేదు. ఎడారిలో మాడిపోవలసిందే. భారతదేశంలో అలా కాదు. అడవులలోకి పారిపోయి ఆటవిక జీవనం గడపవచ్చు. ఈ వ్యత్యాసం ఆదినుండి అంతంవరకు భారతీయ బానిస వ్యవస్థ కాఠిన్యానికొక విరుగుడుగా, పాక్షికంగానే కావచ్చు పనిచేస్తూ వచ్చింది.

హరప్ప నాగరికతా విధ్వంసనానికి ఆర్యుల దండయాత్రలే ప్రధాన కారణమా అనేది రెండో ప్రశ్న. ఔను అని పాశ్చాత్య చరిత్రకారుల సమాధానం. పాక్షికంగా మాత్రమే ఔను అని సోవియట్ పరిశోధకుల భావన.

హరప్ప వ్యవస్థ, ఆటవిక తెగల మధ్య వికసించిన పట్టణ నాగరికత. నగర నిర్మాణం, లోహ పరిశ్రమ, ఆయుధాల నిర్మాణం, నౌకాయానం, వ్యవసాయం, అన్నీ అభివృద్ధి చెందినమాట నిజమే. కొన్ని తెగలకు మాత్రమే ఈ విద్యలు తెలుసు. ఇతర తెగలకు తెలియవు, వారు చెప్పరు. తెగల స్వార్థం అందుకు కారణం. ఎదుగూ బొదుగూ లేక ఆ విద్యలు నశించాయి దాంతో నగరాలు నశించాయి. తెగల యుద్ధాలు ఈ వినాశనానికి మూలకారణం. ఇది పూర్తిగా అంతరంగిక సమస్య. వీరందరూ అనార్య తెగలే.

తెలిసిన విద్యను వారసత్వంగా తరువాతివారి కివ్వటం ఆనాడు లేదు. మహా అయితే తమ కుటుంబీకులకు చెప్పేవారు. వాగ్రూపమైన అనుభవ విద్య. కనుక తెలిసింది మరచిపోవడం, తిరిగి మొదటినుంచి ప్రారంభించటం నాటి పద్ధతి. పునరపి జననం, పునరపి మరణం అంటే యిదే. ఒక్కొక్కసారి పాతది సర్వనాశనమై పునఃసృష్టి జరిగేది. దానినే, ప్రళయం, పునః సృష్టి అనేవారు.

మయుడనే నగర నిర్మాత అందరూ చావగా మిగిలిపోయినవాడు. ధర్మ రాజుకు మయసభ నిర్మించిన గాథ ఇందుకు తార్కాణం.

దేవదానవ యుద్ధాలు, సురాసుర సంఘర్షణలు, రాక్షస సంహారం లాంటి గాథలన్నీ ఆర్య, అనార్య ఘర్షణలుగా చిత్రించటం పాశ్చాత్యుల పద్ధతి. అవి తెగల యుద్ధాలు నిజమే. కాని అన్నీ స్వదేశీయులైన అనార్యులకు, విదేశీయులైన ఆర్యులకు జరిగిన యుద్ధాలు కావు. స్వదేశీ, విదేశీ పదాలు కల్పించి ప్రాచీన భారత చరిత్రకు పాశ్చాత్యులు వక్రీకరణ యిచ్చారు. ఈ తెగలన్నీ ఆనాటికే భారతీయత పొందాయి, విదేశీ అనే న్యూనతను పోగొట్టుకున్నాయి.

ఆంతరంగిక భౌతిక కారణాలు ప్రధానంగాను, బాహ్య కారణాలు ద్వితీయంగాను, హరప్ప నాగరికతా పతనానికి కారణమనే నిర్ణయానికి సోవియట్ పండితులు వచ్చారు. పెక్కుమంది భారతీయ పరిశోధకులు నేడు ఇదే నిర్ణయానికి వస్తున్నారు.

హరప్పకు పూర్వమే దక్షిణ భారతంలోనూ, తూర్పు భారతంలోనూ పాత రాతియుగ నాగరికతా చిహ్నాలున్నాయి. ఇందుకు ఆర్యులు కారకులు కారుగదా ? దీని నిర్మాత లెవరు అనేది మరో సమస్య.

ఆర్యులకంటే ముందే ద్రావిడులు భారతదేశంలో ఉన్నారు. వీరు ఏ ఆది కాలంలోనో ఆఫ్రికా ఖండం నుండివచ్చిన వారే. ఆ స్మృతులు పూర్తిగా లుప్తమైనందున స్వదేశీయులు అంటున్నాము. మరో ప్రవాహం ఆగ్నేయాసియా నుండి తరలివచ్చిన ముండా తెగవారు. వీరు పాత రాతియుగ నిర్మాతలని సోవియట్ పరిశోధకుల భావన.

భారతీయ సంస్కృతిలో ఆర్యుల పాత్ర ఎంతో, అనార్యుల పాత్ర అంత బహూశా ఇంకా ఎక్కువేనేమో. ఏది ఎవరిది, ఏ నిష్పత్తి ఎంత అనే తేల్చటం బహుకష్టం. ఏమంటే ఆర్య, అనార్య తెగల సమ్మేళనం భారతజాతి ఆవిర్భావంలో మూలసూత్రం. నిజానికి అన్ని దేశాలలోనూ తెగల సమ్మేళనం ద్వారానే జాతులు ఆవిర్భవించాయి. సమ్మేళనం అంటే శాంతియుత సమన్వయం కాకపోవచ్చు. ఘర్షణ, లొంగుబాటు, సర్దుబాటు, అనులోమ, విలోమ, వివాహాలు, ఉత్పత్తి సాధనాల పరస్పర మార్పిడి, విద్యల మారకం, సంస్కృతీ ఆదాన ప్రదానాలు, లాంటి వన్నీ వందలు, వేలు సంవత్సరాలు జరిగి, ఒక జాతిగా రూపొందారు. పూర్వ కాలం తెగల యుద్ధాలు, ఆధిక్యతా న్యూనతా భావాలున్నట్లే, వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థల ఫలితంగా అంతరాలు, తారతమ్యాలు ఈనాటికీ కొనసాగటం భారత సమాజ ప్రత్యేకత. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని, కులాలను, వర్ణాలను ఏవో ప్రాచీన తెగలకు ముడిపెట్టి పాత చరిత్రను సంఘర్షణా ప్రధానంగా చిత్రిస్తు

న్నారు. సాంప్రదాయ ఛాందస చరిత్రకారులు, తమ ఆధిక్యతను చాటుకునేందుకు మరో దిశనుండి అగ్రవర్ణాల పవిత్రతా సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నారు. ఈ రెండు పెడధోరణుల ఫలితంగా ప్రాచీన భారత చరిత్రలో వక్రీకరణలు జరుగుతున్నాయి. ఈ రెండు వక్ర ఆలోచనా పద్ధతులను సోవియట్ మార్క్సిస్టు పరిశోధకులు నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నారు.

ఈ రంగంలో కృషి చేస్తున్న ప్రముఖులు. బొంగార్డ్ లెవిన్. వీరి గ్రంథం "ప్రాచీన భారత నాగరికత, తత్వశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, మతం" (1980) ఎంతో విశిష్టమైన ఉద్గ్రంథం. ఎం. ఏ. ఆస్కరోవ్, వి. ఐ. సరియానిడి, వి ఎ, లిట్విన్ స్కి, ఎ. యం. మండలేష్టన్, ప్యాంకోవా - తదితరులు ఈ రంగంలో కృషి చేస్తున్న ప్రముఖులు.

మధ్య ఆసియాలోని ఏ నిర్దిష్ట ప్రాంతంనుండి ఆర్యులు భారత దేశానికి వచ్చారు అనే అంశంపైన పరిశోధనలు జరుగుతున్నాయి. ఇరానియన్, ఆర్యన్ తెగలకు సన్నిహితత్వం దృష్ట్యా, ప్రాచీన ఆసియా మైనర్‌నుండి ఇరాన్ మీదుగా ఆర్యుల వలస జరిగి ఉంటుందని హెచ్చుమంది భావిస్తున్నారు. కె. స్మిర్నోవ్, వై. కుజ్మినాగారలు "ఇటీవలి త్రవ్వకాలదృష్ట్యా ఇండో-ఇరానియన్ల మూలస్థావరం" అనే గ్రంథాన్ని (1977) "సిధియానుండి భారతదేశానికి" అని బొంగార్డ్ లెవిన్, గ్రాంటోవస్కిలు (1974)లో మరో గ్రంథాన్ని వెలువరించారు. ఈ రెండూ ఎంతో ప్రామాణిక గ్రంథాలు.

అన్నిటికంటె చిక్కైన ఆఖరు సమస్య హరప్ప శిథిలాలలో కనపడే లిపి విశ్లేషణ.

1920-30 దశకంలో ఈ లిపి విశ్లేషణకై జాన్‌మార్షల్ అతని శిష్యులు తొలి ప్రయత్నం చేశారు. 400 రకాల నమూనాలను వీరు సేకరించారు. ఈ నమూనా లింకా పునశ్చరణ ఔతూవచ్చాయి ఇది చిత్ర లిపి అనే నిర్ణయానికి వచ్చారు. ఏ యితర భాషా సంబంధమైన లిపికి దీనితో పోలిక లేదన్నారు. కొంత కాలంపాటు ఈ సమస్యపై శ్రద్ధ తగ్గింది.

1964 నుండి ఈ సమస్యపై సోవియట్ పరిశోధకులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక విభాగం అంతకుముందే సోవియట్ విజ్ఞాన పరిశోధనా కేంద్రంలో ఉంది. సైబర్నిటిక్స్ యంత్రాలు కూడా ఉన్నాయి. వివిధ విజ్ఞాన విభాగాల సహకారంతో కొనసాగిన యీ కృషికి ప్రొఫెసర్ వై. నారోజోవ్ నాయకత్వం వహించారు. ప్రాచ్య పరిశోధన, లిపిశాస్త్రం శాస్త్రీయ, సాంకేతిక సమాచారం ఇత్యాది విభాగాలు వారంతా సహకరించారు, శ్రీ నారోజోవ్ అంతకుముందే మాయా లిపిని (దక్షిణ అమెరికా) విశ్లేషించి ఉన్నారు.

హరప్ప లిపి శాసనాలపై కుడినుండి ఎడమకు. సీళ్ళపై ఎడమనుండి కుడికి వ్రాయబడి వుంది సీలు అనగా ముద్రలు వేయడానికి ఉపయోగించే చిహ్నాలు. దానిపైన ఎడమనుండి కుడికి అంటే, ఆచరణలో కుడినుండి ఎడమకే వస్తుంది; ప్రముఖ భారతీయ పురావస్తు పరిశోధకులు బి. బి. లాల్ కూడా అదే సమయంలో దాదాపు అదే నిర్ణయానికి వచ్చాడు. కంప్యూటర్ల సహాయంతో మాటలకు చివర వచ్చే ప్రత్యయాలను పసిగట్టి క్రమబద్ధం చేశారు. క్రియా పదాలను, విశేష్యాలను విశ్లేషించారు. తరచు క్రియాపదాలకు, విశేష్యాలకు పొందిక లేకపోవటం గమనించారు.

ఇలా తేలిన సమాచారాన్ని అనాటి సింధునదీ ప్రాంతంలో ఉన్న ఇతర భాషా రూపాలతో. ముండ, ద్రావిడ, సంస్కృత, కుటుంబ భాషలతో పోల్చారు.

ఈ పరిశోధన ఫలితంగా హరప్ప లిపి. ద్రావిడ లిపికి సన్నిహితంగా వున్నట్లు తేలింది. అంతకుముందు పరిశోధకులు యింతటి పరిశోధన చేయక పోయినా ఇదే అభిప్రాయానికి వచ్చారు.

ఏ ద్రావిడభాషా లిపి అనేది మరో సమస్య. ఈనాడు ద్రావిడభాష లన్నీ క్రీ॥ తర్వాత లేక క్రీ॥పూర్వం 2.3 శతాబ్దాలలో రూపుదిద్దుకున్నవి. (అన్నిటికంటె ప్రాచీనమైన తమిళ లిపి క్రీ॥ పూ॥ 3 వ శతాబ్దికి ఏర్పడ్డది అని అంటారు). కన్నడ లిపి చాలా ఆలశ్యంగా క్రీ॥ తర్వాత పదో శతాబ్దికి రూపొందింది; కనుక హరప్ప కాలంలో విభజన చెందని ద్రావిడ లిపిని వాడే జాతి అక్కడఉండి ఉండాలి.

హరప్పవాసులు సంవత్సరాన్ని ఆరు రుతువులుగా విభజించారు. ఇందులో మూడు పెద్దవి, మూడు చిన్నవి చిన్న రుతువులకు మేక, ఎద్దు, పులిచిహ్నాలు. పెద్ద రుతువులకు మొసలి, తేలు, జీబ్రా (నీటి గుర్రం) చిహ్నాలు.

జంతువులను బలిఇచ్చే దృశ్యాలు, పశుసంపదను సూచిస్తున్నాయి. నాటి సమాజంలో ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలున్నట్లు సుస్పష్టం. ఈ వ్యత్యాసాలు ఆర్యుల రాకతో వచ్చాయనుకోవటం పొరపాటు అసలు వీరినుండే వ్యత్యాస భావాలను ఆర్యులు అలవరుచుకున్నట్లు తోస్తుంది.

మద్రాసుకు చెందిన పండితుడు మహదేవన్, హరప్ప పరిశోధన లన్నింటినీ సమగ్రంగా వివరించే గ్రంధం వ్రాశాడు. సోవియట్ పరిశోధనల ప్రస్తావన అందులో ప్రముఖంగా ఉన్నది.

ద్రావిడుల మూలస్థానం ఏది అనేది మరో సమస్య. దక్షిణ భారతదేశం వారి తొలి స్థావరమని, ఏదో కారణాన వారు ఉత్తరాదికి తరలివెళ్ళారని ఎక్కువ

మంది భావిస్తున్నారు. వివిధ ద్రావిడ భాషల పరిణామ చరిత్ర ఆధారంగా ఈ నిర్ణయం చేస్తున్నారు.

కాగా సోవియట్ పరిశోధకులు మరో అభిప్రాయం ప్రకటిస్తున్నారు.

వివిధ ద్రావిడ భాషలు రూపుదాల్చకముందే, పూర్వ ద్రావిడ లిపి, భాష లోనే 'అప్పు' 'బాకీ తీర్చుట', 'దొంగతనం' 'ముండ', 'పనివాడు, బానిస' లాంటి పదాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ నాగరికత వృద్ధిచెందిన మీదట ఏర్పడే పద జాలం. కేవలం భాషాపరమైన పరిశోధన మాత్రమేగాక, పురావస్తు ఖననం, జంతు, వృక్ష, ప్రకృతి వాతావరణ సంబంధ భావాలను వ్యక్తంచేసే శబ్దాల పోలికను చూచినప్పుడు, హరప్ప ప్రజలు అవిభక్త ద్రావిడ కుటుంబంలో అప్ప టికే అభివృద్ధి చెందిన దశలో వున్నట్లు కనిపిస్తుంది. కనుక దక్షిణాదినుండి ద్రావి డులు ఉత్తరానికి వ్యాపించారనే వాదనను పునర్విమర్శ చేసుకోవాలని, బహుశా ఒకదానితో ఒకరు సంబంధం లేకుండా ఉత్తర దక్షిణ ప్రాంతాలలో స్థానిక పరి స్థితుల ప్రాబల్యంతో ఈ లిపి భాష, నాగరికత, వృద్ధిచెందాయేమో అనే నిర్ణయా నికి వస్తున్నారు. ఇదే అంతిమ నిర్ణయమని ఇప్పుడే చెప్పలేము.

మధ్య ఆసియాలో విస్తారంగా జరిగిన పురాతత్వ పరిశోధనలను, భారతదేశం లోని పురాతత్వ పరిశోధనలను పోల్చి చూస్తే, వేదాలలో వర్ణితమైన మృతదేహ ఖనన ఆచరణ, సరిగ్గా అదే రూపంలో పెక్కు మధ్యాసియా దేశాలలో కనిపిస్తు న్నది. ఈ త్రవ్వకాలన్నీ క్రీ. పూ. 2 వేల నాటివి ఆర్యులు ఆ కాలంలోనే భారత దేశానికి వలస వచ్చారని చెప్పటానికి ఇలాంటి ఉదాహరణలు ఉపకరిస్తాయి.

మరో రంగంలో కూడా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. క్రీ. పూ. 2వేల ప్రాంతంలో మధ్యాసియానుండి ఆర్యులు భారతదేశం వస్తే, బౌద్ధ యుగంలో భారతీయ భిక్షకులు, వర్తకులు పెద్దఎత్తున మధ్యాసియాకు వెళ్ళారు. మంగోలియా, ఆసియా మైనర్, తూర్పు సోవియట్ ప్రాంతంలో విస్తారంగా జరుగుతూన్న త్రవ్వకాలు, గుహలలోని శిల్పాలు, చిత్రకళ స్పష్టంగా బౌద్ధ సంస్కృతీ ప్రభా వాన్ని కలిగి ఉంది. ఈ రంగాలలో అపారమైన కృషిని సోవియట్ పరిశోధకులు సాగిస్తున్నారు.

కుషానులు, శకులు, మధ్యాసియానుండి బౌద్ధ యుగానంతరం భారతదేశంలో ప్రవేశించారు. భారతజాతిలో హిందువులుగానో, బౌద్ధులుగానో లీనమైపోయినారు.

అపారమైన ఈ పరిశోధనను కొనసాగించడానికి 1980 లో సోవియట్, భార తీయ చరిత్రకారుల, పురావస్తు పరిశోధకుల సంయుక్త సంఘం ఒకటి ఏర్పడ్డది. భారతదేశం తరపున జి.ఆర్. శర్మ, జి.సి. పాండేలు ఇందులో సభ్యులు. 1982లో

అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఒక సదస్సు జరిగింది. లెనిన్‌గ్రాడ్ పురావస్తుశాల (హెర్మిటేజ్) డైరెక్టరు బి. పియొత్రోవస్కీ ఇందులో పాల్గొన్నారు.

ముగింపు

సోవియట్ పరిశోధన యావత్తూ సహజంగానే మార్క్సిస్టు చారిత్రక విశ్లేషణా దృష్టితో సాగుతున్నది. విప్లవ పూర్వదశలో జరిగిన పరిశోధనలు సైతం. ఓల్డెన్‌బర్గ్ లాంటి వారి ఆధ్వర్యంలో, మార్క్సిస్టు చారిత్రక దృష్టికి సన్నిహితంగా ఉండటం గమనార్హం.

భారతీయ సామాజిక చరిత్ర అధ్యయనానికి సహజంగానే సోవియట్ పండితులు విశేష ప్రాధాన్యం యిస్తున్నారు.

విషయ సేకరణలో వస్తుగత దృష్టి, అన్వయంలో చారిత్రక దృష్టి, ప్రాచీన భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలపై అపారమైన గౌరవభావం, సోవియట్ భారతీయ పరిశోధకు లందరిలోనూ సామాన్య లక్షణం.

[ఫిబ్రవరి, జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు 1985 కమ్యూనిజం సంచికలలో వెలువడిన అయిదు వ్యాసాలు జి. బొంగార్డ్ లెవిన్, ఎ. విగాసిన్‌లు రచించిన "భారత దర్శనం - సోవియట్‌లో భారతీయ నాగరికతా అధ్యయనం 1984" అనే గ్రంథం ఆధారంగా వ్రాసినవి.]

★

ప్రజలలో పార్టీ పని విధానం

సోదర పార్టీల ప్రతినిధుల అంతర్జాతీయ గోష్టి

పార్టీ పని సమర్థతను పెంచేది ఎలా? ఈ సమస్యపై గతంలో కొన్ని వ్యాసాలు వెలువడినాయి. కమ్యూనిస్టు పార్టీ మొత్తంగా నిర్వహించవలసిన రాజకీయ - సైద్ధాంతిక - నిర్మాణ కార్యకలాపాలను కూడా ఆ వ్యాసాల్లో చర్చించటం జరిగింది.

విభిన్న రంగాల్లో కమ్యూనిస్టుల పని సమర్థతకు గీటురాయి ఏమిటి? పార్టీ ప్రజా సమీకరణ శక్తిని, ప్రభావాన్ని పెంచుకోవటం ఎలా? ఈ సమస్యలపై ఇటీవల బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ గోష్ఠి యొక్క సారాంశాన్ని దిగువ ఇస్తున్నాం.

పదకొండు సోదర పార్టీల ప్రతినిధులు దీనిలో పాల్గొన్నారు. అర్జెంటైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లనవో, బ్రెజిల్ కేంద్ర కమిటీ సభ్యులు జర్టెల్, బల్గేరియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి అనానోవ్, సైప్రస్ కేంద్ర కమిటీ సభ్యులు స్టాలో, జర్మన్ సోషలిస్టు యూనిటీ పార్టీ ప్రతినిధులు మిర్టిషన్, ఎల్మర్‌మ్యుల్లర్, మిడిరేండర్స్. లెబనీస్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ సాంభోన్, పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోపస్ శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రాజా కొల్యూరీ, సూడాన్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి సలీమ్, టర్కీ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఇలెరి ప్రభృతులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

ఈ గోష్ఠిని మాన్‌ఫ్రెడ్ హెరాల్డ్ (జర్మన్ పార్టీ సభ్యుడు) ప్రారంభిస్తూ కమ్యూనిస్టు పార్టీల రాజకీయ, సిద్ధాంత, నిర్మాణ కృషి ఆయా చారిత్రక పరిస్థితుల బట్టి నిర్దేశితమవుతుందని ఆయన అన్నారు. ప్రవర్తిత సోషలిజం నిర్మాణంలో కొన్ని పార్టీలు నిమగ్నమై ఉండగా గుత్త వ్యతిరేక ప్రజాస్వామ్య పోరాటం కొరకు మరికొన్ని పార్టీలు పోరాడుతున్నాయి. అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలను ప్రతిఘ

టిస్తూ మరికొన్ని పార్టీలు పనిచేస్తున్నాయి. కనుక పార్టీ పని సమర్థత గీటురాళ్ళు భిన్నంగా ఉంటాయి. అయితే ఆయా ప్రత్యేక పరిస్థితుల్లో భిన్నంగా ఉన్నప్పటికీ పార్టీ సిద్ధాంత పటిమ, నిర్మాణ బలం, పార్టీ యొక్క ప్రభావం ఆ పార్టీకి శ్రామిక ప్రజలతోగల సంబంధాలను బట్టి నిర్దేశితమవుతాయి. ప్రజలతో గరిష్ఠ సంబంధాల వల్లనే విజయాలను సాధించగలుగుతాం. ప్రజలతో సజీవ సంబంధాలు కలిగి ఉండాలని లెనిన్ పదే పదే చెప్పారు.

బల్గేరియా ప్రతినిధి అనియోవ్ పార్టీ పని విధానాన్ని వివరించారు. నూతన పరిస్థితులలో నూతన సమస్యలు తలెత్తుతాయి. దానినుండి నూతన కర్తవ్యాలు రూపొందుతాయి. నేటి సామాజిక, ఆర్థిక, రాజకీయ. సిద్ధాంత సమస్యలు గతం కన్నా చే సంక్లిష్టంగా ఉన్నాయి. వీటిని సక్రమంగా, సమగ్రంగా పరిశీలించాలి వీటిని పరిష్కరించేందుకు శ్రమజీవుల సృజనాత్మక చొరవ, చైతన్యం, నిర్మాణం, క్రమశిక్షణ ఉన్నత స్థాయిలో ఉండాలి.

ప్రజల అవసరాలు, మనోభిప్రాయాలు, ప్రయోజనాలను తెలుసుకునేందుకు వారిని వేధిస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నిస్తున్నది ప్రజాభిప్రాయాన్ని సమగ్రంగా అధ్యయనం చేస్తున్నది సామాజిక శాస్త్ర, సమాచార కేంద్రాన్ని ఇటీవల పార్టీ కేంద్ర కమిటీ ఏర్పాటుచేసింది. ప్రతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యేక శాఖలు పనిచేస్తున్నాయి. వినిమయ వస్తువుల నాణ్యత, వినోద సౌకర్యాలు, క్రీడలు, నూతన వాణిజ్య కేంద్రాలు, సర్వీసు సెక్టారు, వగైరా సమస్యలపై నేడు దృష్టి కేంద్రీకరించబడింది.

పార్టీలో ఆంతరంగిక ప్రజాస్వామ్యం విసరించబడుతున్నది. విమర్శ, ఆత్మవిమర్శ పెంపొందుతున్నది. అన్ని స్థాయిల్లోనూ సమిష్టి నాయికత్వ సూత్రాన్ని అమలు జరిపేందుకు కృషి ఉంది. నిర్బిషిన్ ప్రసంగిస్తూ పార్టీ పని సమర్థత పెంపొందటానికి పార్టీ ఐక్యత, సిద్ధాంత, నిర్మాణ పటిష్టత అత్యంత ఆవశ్యకాలని ఆయన అన్నారు. పార్టీ ఆంతరంగిక జీవితగుణాన్ని నిరంతరం పెంపొందించవలసిన అవసరం ఉంది. అప్పుడే లెనినిస్టు ప్రమాణాలను చేరుకోగలుగుతాం. పార్టీ శాఖ ఎక్కడైతే సజీవంగా పనిచేస్తుందో సృజనాత్మక కార్యకలాపాలు నిర్వహిస్తుందో అక్కడ ఫలితాలు మంచిగా ఉంటాయి. పని ఆసక్తికరంగా ఉంటుంది. ఉదాహరణకు సోషలిస్టు యూనిటీపార్టీ కార్యక్రమాన్ని రూపొందించే క్రమంలో 1984 సం॥లో పార్టీ నాయకులు 14 లక్షలమంది కమ్యూనిస్టులతో వ్యక్తిగతంగా మాట్లాడారు.

పార్టీ కార్యకర్తల పరిపక్వత పెరుగుతున్నది. కార్యకర్తల ఎంపిక, శిక్షణ ఒక ముఖ్య కర్తవ్యంగా ఉంది.

సిద్ధాంత కృషి సమర్థతను పెంచేందుకు జర్మన్ సోషలిస్టు యూనిటీ పార్టీ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రజలతో వ్యక్తిగత సంబంధాలను పెట్టుకోవటం ఒక ముఖ్య అంశం. ఆందోళనా, ప్రచార రూపాలను మెరుగుపరుచుకోవాలి. నోటిమాట ద్వారా ప్రచారానికి ప్రాధాన్యత పెరుగుతున్నది. నూతన సమస్యలకు కమ్యూనిస్టులు స్పందించాలి. బలమైన వాదనలు చేయగలగాలి. దీనికిగాను ప్రతి ఒక్కరి రాజకీయ శిక్షణ స్థాయి నిరంతరం పెరుగుతుండాలి. ప్రజలు ఎదుర్కొంటున్న చిక్కు సమస్యలను పరిష్కరించేందుకు మన ముందున్న మార్గం ఇది ఒక్కటే. ప్రజలలో పనిచేసేటప్పుడు ఎంతో ఓర్మిని, సహనాన్ని ప్రదర్శించాలి. వారిని అర్థం చేసుకునే శక్తి కలిగి ఉండాలి

జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ యూరప్ మధ్యన కీలక స్థానంలో వుంది. సోషలిజం, పెట్టుబడిదారీ వ్యవస్థల సరిహద్దులలో ఆ దేశంవుంది. నిరంతర సిద్ధాంత పోరాటానికి అది లోనవుతున్నది అన్య వర్గభావాలు బయట నుండి చొప్పించబడుతున్నాయి. వీటన్నింటినీ ప్రతిఘటించవలసిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుకు వుంది. సుశిక్షితులైన ప్రచారకులను, ఆందోళనాకారులను పార్టీ కేంద్ర కమిటీ తయారు చేస్తున్నది. అన్యవర్గ అభిప్రాయాలపై పోరాడే శక్తిని కమ్యూనిస్టులు పెంపొందించు కుంటున్నారు. పార్టీ సమావేశాలలోను, పార్టీ ఎడ్యుకేషను ద్వారాను ఇది సాధ్యమౌతున్నది. ప్రజా సంబంధాల శాఖలను పార్టీ స్థాపించినది. పార్టీ నాయకత్వ కమిటీల నుండి ఇన్ని శాఖలకు ఒక క్రమపద్ధతిలో సమాచారం అందించుచున్నారు. సిద్ధాంత రంగంలో సమరశీలురుగా తీర్చిదిద్దేందుకు పార్టీ సభ్యులకు కావలసిన శిక్షణ ఇస్తున్నారు ఇదేదో కాల పట్టికను అనుసరించి జరుగుతున్న కార్యక్రమం కాదు. అవసరాలకు అనుగుణంగా జరుగుతున్నపని. అవసరమైతే కమిటీ ప్రతిరోజూ సమావేశమై వర్గశత్రువు సిద్ధాంత దాడిని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన విధానాన్ని రూపొందించుకొంటుంది. ఇక్కడ ఒక ఉదాహరణను పేర్కొనవచ్చును. బెర్లిన్‌లో ఎలక్ట్రోడు ఫ్యాక్టరీవున్నది. 1945 కు ముందు ఇది సీమెన్స్ కంపెనీలో భాగంగా వుండేది. ఈ పరిశ్రమలో పని సంక్లిష్ట స్వభావంగలిగినది. ఈ ఫ్యాక్టరీ కార్మికులకు హెచ్చు వేతనాలు ఇస్తామని పశ్చిమ బెర్లిన్ ఎరచూపింది. కాని అత్యధిక కార్మికులు ఈ వ్యామోహానికి గురికాలేదు. ఆ పరిశ్రమ నేడు అనేక క్రొత్త విజయాలను సాధించింది. వారి సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అనేక రెట్లు పెరిగాయి.

పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి దోమింగోస్ లోపస్ మాట్లాడుతూ తమ పార్టీ విభిన్న పరిస్థితులలో పనిచేసిన అనుభవాలను విశదీకరించారు. అజ్ఞాత వాస కాలంలోను, ఆ తరువాత చట్టబద్ధంగాను ప్రభుత్వంలో భాగస్వామిగాను, పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ అనేక అనుభవాలు గడించింది. 1974 ఏప్రియల్

విప్లవానికి ముందు దాని సభ్యత్వం కొద్ది వేలకే పరిమితమై యుండేది. మే, జూన్ మాసాలలో 30 వేలకు పెరిగింది. 1976 డిసెంబరు నాటికి ఒక లక్ష్యం చేరు కొంది. ఆ తరువాత అది రెటింపయింది. సభ్యులలో 60 శాతం కార్మిక వర్గానికి చెందినవారు వున్నారు. గత సంవత్సరం 10 వేల మంది క్రొత్త సభ్యులు చేరారు. వారిలో అత్యధికులు యువకులు, మహిళలు.

పార్టీ నిర్మాణంలో లిస్బన్ జిల్లా అన్నింటికన్నా పెద్దది. ట్రేడ్ యూని యన్ కార్యకలాపాలు, మున్సిపల్ కార్పొరేషన్ యువకులు, మహిళలు, వ్యాపా రస్తులు, సాంకేతిక నిపుణులు సమస్యల పరిష్కారానికి పార్టీ విభిన్న కమిటీలు ఏర్పాటు చేశాయి. కేథలిక్కులతో సంబంధాలు పెంచుకొనేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది శాంతి ఉద్యమానికి ప్రత్యేక కమిషను వుండేది. లిస్బన్ ట్రేడ్ యూనియన్‌లో 70 శాతం కార్మికులు సభ్యులుగా చేరారు. స్థానిక పరిపాలనా సంస్థలలోకి 15 వందలకు పైగా కమ్యూనిస్టులు ఎన్నికోబడ్డారు. నేడు దేశంలో అణ్వాస్త్ర వుద్యమం వ్యాపిచెందుతున్నది. దీనికి ఛోదకశక్తిగా కమ్యూనిస్టుపార్టీ పని చేస్తున్నది. దేశ జాతీయ, అంతర్జాతీయ విధానాలలో మౌలిక మార్పుల కొరకు పార్టీ పోరాడుచున్నది.

యుద్ధ వ్యతిరేక శక్తులతో, వ్యక్తులతో కమ్యూనిస్టులు కలిసి పని చేస్తు న్నారు. అణు యుద్ధానికి వ్యతిరేకంగా, శాంతి వుద్యమంలో కమ్యూనిస్టులు నిర్వ హిస్తున్న పాత్ర పూరించలేనిది.

ప్రశ్న :- పార్టీల స్థాయిలో ఎవరితో కమ్యూనిస్టు పార్టీకి సంబంధాలు వున్నాయి ? దాని ఫలితాలు ఏమిటి ?

సమాధానం :- ప్రస్తుతం పోర్చుగీసు డెమాక్రటిక్ మూవ్‌మెంటుతో పార్టీ స్థాయిలో సంబంధాలు వున్నాయి. ఎన్నికలలో రెండు పార్టీలు కలిసి పాప్యులర్ యూనిటీ ఎలయన్స్ ఏర్పడింది. దానిలో యితర స్వతంత్ర గ్రూపులు కూడ వున్నాయి. ఈ పొత్తు ప్రభావం 2+2—4 కన్నా ఎక్కువ విస్తృత విభాగాలు యిందులో పాల్గొన్నాయి. ఉదాహరణకు 1982 మునిసిపల్ ఎన్నికలలో ఉమ్మడిగా 60,000 మంది అభ్యర్థులు నిలబడగా అందులో సగానికి మించి హెచ్చుగా ఏ రాజ కీయ పార్టీకి చెందనివారు. సోషలిస్టులు కూడ అందులోవున్నారు. ఈ పొత్తులో పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ నిర్ణాయక పాత్ర వహిస్తున్నది.

ప్రశ్న :- సామాజిక-ఆర్థిక సమస్యలపట్ల పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీ వైఖరి ఏమిటి ?

సమాధానం :- ప్రస్తుత ప్రభుత్వం గుత్త పెట్టుబడిదారులకు, భూస్వా ములకు అనుకూలంగా వ్యవహరిస్తున్నది. నేటి ఆర్థిక సంక్షోభం దాని ఫలితమే.

కనుక ఏప్రియల్ విప్లవం విజయాలను పరిరక్షించటం నేటి పరిస్థితులలో కీలక కర్తవ్యంగా వుంది. దేశం ఎదుర్కొంటున్న యిట్టి సమస్యలపై యితరులతో ముఖ్యంగా, ఆయా రంగాల ప్రముఖులతో, కార్మికులతో, యితర పార్టీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నాం, గోష్ఠులు నిర్వహించుతున్నాం. ఉదాహరణకు దేశ ఆర్థిక సంక్షోభానికి పరిష్కార మార్గం ఏమిటి? అనే అంశంపై 1985 మార్చిలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఒక మహాసభ జరిగింది. దానిలో యితర పార్టీలవారు కూడ పాల్గొన్నారు.

కార్మికుల తక్షణ సమస్యలపై ఫ్యాక్టరీల మూసివేతకు ప్రత్యామ్నాయ సూచనలపై వివిధ స్థాయిలలో కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తున్నది. దీని కొరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నాం. ఫ్యాక్టరీలను ఆక్రమించటం, నిరాహార ప్రదర్శనలు, రోడ్డుల దిగ్బంధనం వగైరా పోరాట రూపాలను చేపట్టాం. వేలాది మంది సమరశీల రాజకీయ కార్యాచరణ అనుభవాన్ని పొందుతున్నారు. పార్టీ పని సమర్థతకు యిది ఒక సూచిక.

ఎన్నికలలో పార్టీ సంపాదించే ఓట్ల సంఖ్యను బట్టి దాని సమర్థతను అంచనా కట్టవచ్చునా? అన్న ప్రశ్నకు సమాధానంగా అర్జెంటైనా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి జోస్‌లనావో యిలా అన్నారు.

పార్టీ సమర్థతకు ఇది ముఖ్యమైన కొలమానం. అర్జెంటైనాలో ప్రజాస్వామిక సంస్థలు పునర్నిర్మాణం అనంతరం ఎన్నికలు జరిగాయి. యిది రిపబ్లిక్ జీవితంలో ఒక ప్రధాన పరిణామం. జాతీయ, సామాజిక విముక్తి సంఘటన నిర్మాణానికి కమ్యూనిస్టు పార్టీ చేసే కృషికి యిది దోహదకారో లేక నిరోధమో కాగలదు.

ఎన్నికల ఫలితాలు, ఓటర్లలో కమ్యూనిస్టుపార్టీకి గల ప్రతిష్ఠ పెరుగుదల లేక తరుగుదలను సూచిస్తాయి. కాని ప్రజలలో కమ్యూనిస్టులకు వుండే వాస్తవిక ప్రభావాన్ని యిది సూచించదు. ఉదాహరణకు అర్జెంటైనాలో 1983లో ఎన్నికలు జరిగాయి. రెండు రాజకీయ పార్టీల మధ్య ప్రధాన విభజన జరిగింది. ఇతరులు పక్కకు నెటబడ్డారు. అంచనాలకు చిహ్నంగా యీ పరిణామం జరిగింది. కమ్యూనిస్టుపార్టీ 67 సంవత్సరాల నాడు అవతరించిన నాటి నుండి అది ఎన్నికలలో పాల్గొనడమే అరుదు. యీ విషయంలో బూర్జువా పార్టీల అనుభవం అపారం.

ఎన్నికల పోరాట సమర్థతను పెంచేందుకు అర్జెంటైనా కమ్యూనిస్టులు ఈ క్రింది నిర్ధారణలకు వచ్చారు.

(1) ప్రజా సంబంధాలు, ప్రచారంకుగల ప్రాధాన్యతను గుర్తించటం:వాటి ప్రత్యేక లక్షణాలను అర్థం చేసుకోవటం.

(2) బూర్జువా పార్టీల చేతుల్లో ప్రచార సాధనాలు వుంటాయి. కమ్యూనిస్టులు ప్రజలతో నేరుగా సంబంధాలు పెట్టుకొని వారితో పనిచేయాలి. పార్టీకి ఓటు యివ్వవలసిందిగా వారిని ఒప్పించాలి; వాస్తవిక సమాచారం యివ్వడంతో పాటు ప్రచారకుని నైతిక ప్రతిష్ట కూడ ముఖ్యం.

(3) ప్రజల ప్రయోజనాల కొరకు పోరాడే వ్యక్తిగా మన అభ్యర్థిని ఓటర్లు గుర్తించాలి.

(4) ప్రచార సాధనాలు ముఖ్యంగా టెలివిజన్ ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. టెలివిజన్‌లో ఒకసారి ప్రత్యక్షమయితే వేల ఓట్లు అదనంగా పొందే అవకాశం వుంది. లేదా కోల్పోవచ్చు. అందుచేతనే టెలివిజన్‌లో అగపడే అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ అవసరం. బూర్జువా పార్టీలు ఈ రంగంలో చాలా ముందున్నాయి.

ప్రశ్న :- ప్రభుత్వ ప్రచార సాధనాల ప్రసారాలలో కమ్యూనిస్టులకు అవకాశం యిస్తున్నారా?

సమాధానం ;- ప్రజా ఒత్తిడివల్ల కమ్యూనిస్టులకు అట్టి అవకాశం యిచ్చారు. రేడియో, టెలివిజన్ కార్యక్రమాలలో వారు పాల్గొంటున్నారు.

సోషలిజం వాస్తవికత గురించి, సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఖండిస్తూ క్యూబా, నికరాగువాలకు సంఘీభావంగా ప్రజాభిప్రాయ సమీకరణకు, కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారు.

బ్రెజిల్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి జెర్వల్ ప్రసంగిస్తూ, జాతీయ భద్రతా చట్టంకింద కమ్యూనిస్టుపార్టీని నిర్మించడం నేరంగా తలంచుతున్నారు. కాని బ్రెజిల్‌లో పౌరులు కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగి ఉన్నందున శిక్షార్హులు కారు. బ్రెజిల్ పార్టీకి ఉన్న స్థానమిదని జెర్వల్ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ సుదీర్ఘకాలం అజ్ఞాతవాసంలో ఉంది. మారిన నేటి పరిస్థితులకు ఆనాటి అనుభవం సరిపోవడంలేదు. నూతన కర్తవ్యాల నిర్వహణ దృష్ట్యా పార్టీ నిర్మాణాన్ని పెంపొందించుకునేందుకు ఒక బృహత్పథకాన్ని రూపొందిస్తున్నాం. దేశంలో నేడున్న రాజకీయ పరిస్థితి, కమ్యూనిస్టు శ్రేణులలో ఉన్న స్థితి, దేశ ప్రత్యేక పరిస్థితులు వగైరా అంశాలు నివేదికలో ప్రతిబింబిస్తాయి. తక్షణ కార్యాచరణ కూడా అది రూపొందిస్తుంది.

కమ్యూనిస్టుల ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. గత సంవత్సరం మే నెలలో బ్రెజిల్ కమ్యూనిస్టుపార్టీపై నిషేధం రద్దుచేయబడింది: కమ్యూనిస్టు పార్టీ, ఇతర పార్టీలతో కూడిన డెమొక్రటిక్ అలయెన్స్ ప్రజలలో ప్రత్యేకస్థానాన్ని

పొందింది. దాని ప్రతిష్ఠ కూడా ప్రజల్లో ఇనుమడించింది. ఆరు దశాబ్దాలుగా కమ్యూనిస్టులు అనేక సామాజిక, రాజకీయ పోరాటాలను నిర్వహించారు.

నేడు కమ్యూనిస్టులు బహిరంగంగా పనిచేస్తున్నారు. కాని పూర్తి చట్టబద్ధ హక్కులు ఏర్పడలేదు ప్రజాతంత్ర జాతీయ శక్తులతో కూడిన విశాల ఐక్య సంఘటన శ్రామికవర్గ రాజకీయ నాయకత్వం కొరకు శక్తివంతమైన పోరాటం జరపవలసి ఉంటుంది. ప్రస్తుత స్థితిలో కేవలం కార్మిక, రైతు పొత్తు పైన గతంలో వలే పార్టీ కేంద్రీకరించడంలేదు. శ్రామికవర్గంపై ఆధారపడుతూ సామ్రాజ్యవాద వ్యతిరేక, గుత్త వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేకశక్తుల ప్రయోజనాలను వివిధ వర్గాల స్థానాలను కమ్యూనిస్టుపార్టీ విశదీకరిస్తుంది. దీనికిగాను రెండు పార్టీలు ఒకటి చట్టబద్ధ, ఒకటి రహస్య పార్టీలు అవసరంలేదు. బ్రెజిల్ కమ్యూనిస్టుపార్టీకి పూర్తి చట్టబద్ధత ఏర్పడాలి.

ప్రశ్న ఈ సూత్రీకరణతో ప్రమాదం లేదా? బ్రెజిల్ పాలకవర్గంలో అభివృద్ధి నిరోధక ధోరణులు ఉన్నమాట వాస్తవం కాదా?

సమాధానం : పెట్టుబడిదారీ రాజ్యాంగయంత్రంలో కమ్యూనిస్టులకు పూర్తి భద్రత ఉండజాలదు కాని నేడున్న పరిమితుల్లోనే ప్రజల సమరశీలతపైన ఆధారపడి మౌలిక రాజకీయ స్వాతంత్ర్య హక్కులు పొందగలుగుతామనే విశ్వాసం మాకుంది. చట్టబద్ధత ఏర్పడడంతో కమ్యూనిస్టులపై వేధింపు కొంతవరకు తగ్గింది. పూర్తి చట్టబద్ధతకు నేడు మా పార్టీ కృషి చేస్తుంది.

శ్రీలంక కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి రాజా కొల్లూరి గోష్ఠిలో పాల్గొంటూ పార్టీ ఐక్య సంఘటన ఎత్తుగడలను వివరించారు పార్టీపని, సమర్థత, దాని విజయానికి గీటురాళ్ళుగా, తరచు పార్టీ సభ్యత్వం పెరుగుదల, ఎన్నికల విజయాలు, పార్టీ పత్రిక సర్క్యులేషన్ పెంపుదల వగైరాలను పరిగణిస్తారు. అయితే పార్టీ ప్రాథమిక ఆశయాలలో పురోగతి సాధించలేక పోయినట్లయితే ఈ సూచికలన్నీ నిరర్థకాలుగానే మిగిలిపోతాయి. సరైన వర్గ పంథా, రాజకీయ పొత్తులు ఏర్పరచుకొనటం కీలక అంశంగా ఉంది. ప్రజలను పార్టీవైపు తిప్పుకోవటం ముఖ్యం.

మా దేశానికి సంబంధించినంతవరకు జాతీయ సర్వం సహాధికారాన్ని రక్షించుకోవటం, ప్రజాతంత్ర హక్కులను కాపాడడం, జాతీయ ఐక్యత తక్షణ కర్తవ్యాలుగా ఉన్నాయి. ప్రజల తక్షణ కర్తవ్యాల కొరకు జరిగే పోరాటంతో వీటిని మేళవించాలి 1984లో శ్రీలంక కమ్యూనిస్టుపార్టీ శ్రీలంక పీపుల్స్ పార్టీ, లంక సమసమాజపార్టీ, లంక ఈక్వల్ సొసైటీ పార్టీ ఇంకా ఇతరులు కలిసి సంయుక్త కార్యాచరణను నిర్వహించారు. బండారునాయకె నాయకత్వాన ఉన్న శ్రీలంక ఫ్రీడం

పార్టీతో సహకారం నెరపుకునే ప్రశ్న మా ముందు ఉంది. అది బూర్జువా ప్రతిపక్ష పార్టీ.

బహుళ వర్గాల పొత్తుతో ప్రతివర్గం తన ప్రయోజనాలను ముందుంచుతుంది. సమిష్టి లక్ష్యాల కొరకు జరిగే పోరాటం వర్గ వైరుధ్యాలను వెనక్కి నెడుతుంది. కాని అవి కొనసాగుతాయి. శ్రామికవర్గేతర శక్తులు తరచు కార్మికవర్గాన్ని పక్కకు నెడతాయి. దాని స్థానాన్ని బలహీన పరుస్తాయి. అందుచేతనే కమ్యూనిస్టుపార్టీ తన ప్రత్యేక ప్రతిపత్తిని కాపాడుకోవడం ముఖ్యం.

వివిధ పార్టీలతో పొత్తు ప్రకటించడంతో కార్మికవర్గపార్టీ తన స్వతంత్రతను కోల్పోదు. అది తన స్వాతంత్ర్య వ్యక్తిత్వాన్ని కలిగివుంది. తనవిధానాన్ని రూపొందించు ంటుంది. చిత్తశుద్ధిగల భాగస్వామిగా ఉంది. ఉ ంటుంది. అంగీకృత అంశాలను అది బలపరుస్తుంది. సహజంగానే కొన్ని పరిమితుల్లో వ్యవహరించవలసి ఉంటుంది. కమ్యూనిస్టులు తమ ప్రత్యేక రాజకీయ వ్యక్తిత్వాన్ని కోల్పోతే ప్రజలు దానిని విడనాడతారు బలమైన భాగస్వాముల వైపు వెళతారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలను మార్పు చేసుకోగల నైపుణ్యాన్ని పార్టీ కలిగి ఉండాలి. ఉదాహరణకు 1970-77 మధ్యకాలంలో మేమొక పెద్ద తప్పిదం చేశాం. జాతీయ బూర్జువాజీ యొక్క సామ్రాజ్యవాద వ్యతిరేక అంశాలు బలహీనపడుతున్న క్రమాన్ని గుర్తించడంలో మేము విఫలమైనాం. దానివల్ల పార్టీకి నష్టం ఏర్పడింది.

మా విజయాలు, పొరపాటు అంచనాలను విశ్లేషణ చేసిన తరువాత మేం ఒక నిర్ధారణకు వచ్చాం. మూల్యం చెల్లించైనా జనాకర్షణ కొరకు పార్టీని ముందుకు తోయడం ద్వారా ప్రజల్లో పలుకుబడిని పెంచలేము. పని సమర్థత పెరగదు. ఉన్న పరిస్థితులను వాస్తవికంగా విశ్లేషణ చేయాలి. సరైన వ్యూహం, యెత్తుగడలు రూపొందించుకోవాలి; వాస్తవిక స్నేహితులను ఎంపిక చేసుకోవాలి. కమ్యూనిస్టులను సమీకరించాలి; దీనిపైన పార్టీ విజయాలు ఆధారపడి ఉంటాయి

సైప్రస్ పార్టీ ప్రతినిధి స్టావ్రో మాట్లాడుతూ నిర్దిష్ట పరిస్థితులను సక్రమంగా అంచనా వేయడం ద్వారా దానికి తగిన పోరాట రూపాలను ఎన్నుకోవటం ద్వారానూ మనం ఎక్కువ సత్ఫలితాలు పొందగలమని అన్నారు. అప్పుడే మన పని ఫలప్రదం కాగలదు. మా దేశంలో 4 శాతం భూభాగం టర్కిష్ సైనికుల ఆక్రమణలో ఉంది. ఈ దురాక్రమణ 10 సంవత్సరాలుగా సాగుచున్నది. అనేక సైనిక స్థావరాలు నెలకొల్పబడినాయి. మా తక్షణ కర్తవ్యం సోషలిస్టు పరివర్తన కాదు.

సైప్రస్‌లో వామపక్ష ట్రేడ్ యూనియన్ పక్షం బలీయంగా వుంది నిర్మాణ శక్తి కలిగింది. దేశ రాజకీయ జీవితంలో నిర్ణయాత్మక పాత్ర వహిస్తుంది. ట్రేడ్

యూనియన్ల మధ్య ఐక్యత సృష్టించటం మా లక్ష్యం. మా పార్టీ వ్యవసాయ సంస్కరణల కొరకు పోరాడుతున్నది గ్రామీణ పేదలకు భూమి పంపిణీ జరగా లంటున్నది.

నేటి తక్షణ రాజకీయ కర్తవ్యం సైప్రస్ ఒక స్వతంత్ర రాజ్యంగా మన గలగటం. దేశంలో టర్కిష్‌లో సైన్యాల ఉపసంహరణ జరగడం, విదేశీ స్థావరా లను రద్దుచేయడం దేశ స్వాతంత్ర్యం సమర్ధతను కాపాడటం.

దేశంలో జాతి సంఘర్షణలను నివారించి సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని మా పార్టీ కోరుతున్నది. టర్కిష్ సైనికులతో సాయుధ సంఘర్షణ మా విధానం కాదు.

ప్రశ్న:— దేశంలో మీ పార్టీ పార్లమెంటు లోపల వెలుపల అత్యంత పెద్ద పార్టీ కదా, దేశంలో దాని స్థానాన్ని వివరిస్తారా ?

సమాధానం :— 1951 పార్లమెంటరీ ఎన్నికలలో మా పార్టీకి 33 శాతం ఓట్లు వచ్చాయి. ఇతర పార్టీలకన్నా ఎక్కువ సీట్లు గెలిచాము. మా పార్టీకి ప్రభుత్వంలో ఎటి స్థానాలు లేవు. కానీ మేము లేకుండా దేశపాలన సాగదు. 1982 ఏప్రియల్ పాలక డెమోక్రటిక్ పార్టీతో సహకరించాము. కాని దేశాధ్యక్షుడు మిత వాద శక్తులకు లొంగుబాటు ప్రదర్శించాడు. దాని ఫలితంగా 1984 లో చీలిక వచ్చింది. ఆ తరువాత పరిస్థితి మరింత దిగజారింది, అయితే కమ్యూనిస్టులు ప్రజా ప్రయోజనాలకు నిలబడ్డారు. ఉదాహరణకు. ఇంటి అద్దెలు పెంచడాన్ని పార్ల మెంటు నిషేధించింది. అది కమ్యూనిస్టుల ప్రతిపాదన. అదే విధంగా ప్రజాహిత చట్టాలను తీసుకొని వచ్చేందుకు కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారు.

టర్కీ కమ్యూనిస్టు పార్టీ 50 సంవత్సరాలుగా రహస్య జీవితాన్ని గడుపు తున్నదని ఆ పార్టీ ప్రతినిధి అలీ ఇల్లరీ అన్నారు. పార్టీ నేడు ప్రభుత్వ నియం తృత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నది. ప్రజల నుండి కమ్యూనిస్టుపార్టీని వేరు చేయాలని కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు. అయితే ట్రేడ్‌యూనియన్లలో, యువకులలో పార్టీ పలుకుబడి విస్తారంగా యుంది. పార్టీ రహస్య శాఖలు ఫ్యాక్టరీలలో విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్నాయి. 1982 లో పార్టీపై ప్రభుత్వం పెద్ద దెబ్బతీసింది. ఆ తరువాత పార్టీ కోలుకొంది, పార్టీ ఒక పత్రిక నడుపుతుంది. వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ పత్రిక పంపిణీ కూడా జరుగు చున్నది. పార్టీ ఒక రహస్య రేడియో స్టేషను కూడా నిర్వహిస్తున్నది. పోస్టు కార్డుల ద్వారా, టెలిఫోను పిలుపుల ద్వారా పార్టీ సంధాను వివరిస్తున్నది. 1984 డిశంబరులో 5 రాజకీయ పార్టీలతో వామపక్ష ఐక్యసంఘటన ఏర్పడింది. ప్రస్తుతం

బూర్జువా ప్రతిపక్ష పార్టీలతో సంభాషణలు సాగిస్తున్నది. నియంతృత్వానికి వ్యతిరేకంగా విశాల ఐక్యసంఘటన నిర్మించటం మా ధ్యేయం.

టర్కీ కమ్యూనిస్టుపార్టీ పని విధానంలోవున్న సమస్యలు, బలహీనతలను కామ్రేడ్ ఇలారి వివరించారు. ప్రభుత్వం దమననీతిని అనుసరిస్తున్నది. వాగాడంబరాన్ని ప్రదర్శిస్తున్నది. కార్మికవర్గం చొరవను వ్యక్తం చేయలేకపోతున్నది. అయితే క్రమేణా బలపడుతున్నది. పార్టీకి యీ రంగంలో అనుభవం పెద్దగాలేదు. రైతుల వెనుకబాటుతనం, అణచివేత, సంఘ నిర్మాణానికి హక్కులు లేకపోవటం కారణంగా వారిలో పనిచేయటం ఒక పెద్ద సవాలుగా వున్నది. గ్రామీణ ఉపాధ్యాయులు, నియంతృత్వ వ్యతిరేక శక్తుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలోకి పార్టీ వ్యాప్తి చెందుతున్నది.

ప్రజలను ఉద్దేశించి చేసే ప్రసంగాల గురించి ఆయనిలా అంటున్నారు.

ఎవరిని వుద్దేశించి మాట్లాడుతున్నామో స్పష్టమైన అవగాహన లేకుండా మన వుపన్యాసకులు వ్యవహరిస్తున్నారు ఇది పెద్ద పొరపాటు. "ప్రజా సమూహం" అనేది విశాల భావన ఏ కర్తవ్యం? ఎవరిని ఉద్దేశించి ? యివి సదా గుర్తుంచుకోవాలి. పారిశ్రామిక కార్మికులు, వేతన ఉద్యోగులు, లేదా విద్యార్థులు ఎవరు ?

ఉదాహరణకు టర్కీలో శాంతి ఉద్యమం ప్రస్తుత దశలో, మేధావులను ఆకర్షించుతున్నది. చట్టబద్ధంగా నిర్వహించే క్రీడలు వగైరా యువకులను ఆకర్షించుతున్నది.

ప్రజల చైతన్య స్థాయి. నిర్మాణ స్థితిపై కమ్యూనిస్టుల పని సమస్తం ఆధారపడి వుంటుంది.

సూడాన్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి అహమద్ సలీం మాట్లాడుతూ 1971లో పార్టీ నిషేధించబడిన అనంతరం ఒక సంవత్సరానికి పార్టీని పునర్నిర్మాణం చేసుకోగలిగామని అన్నారు. కేడర్ల శిక్షణ, పార్టీ నాయకత్వాన్ని పెంపొందించుకోవడం, రహస్య కార్యకలాపాల యంత్రాంగాన్ని సృష్టించుకోవడం వగైరా కార్యక్రమాన్ని కేంద్ర కమిటీ రూపొందించింది. ప్రజలలో పనిపై దృష్టిని కేంద్రీకరించింది.

తొలిదశలో ముయేరి నియంతృత్వాన్ని బహిర్గతం చేయటంపై మా ప్రచార కార్యక్రమం కేంద్రీకరించబడింది. పార్టీ తక్షణ కర్తవ్యాలను ప్రజలలో వివరించాం. ఆ తరువాత పార్టీ సిద్ధాంత రంగాన్ని మెరుగుపరుచుకునేందుకు కృషిచేశాం. వర్గ సంఘాలు, ప్రజా సంఘాలను నిర్మించేందుకు ప్రయత్నించాం.

పార్టీ నిర్మాణ పటిష్టతకు రహస్య కార్యకలాపాలు సాగించేందుకు రెండు ప్రధాన అంశాలు ముఖ్యం. పార్టీలో స్థిరత్వం ఉండాలి. ప్రజలలో విభిన్న రూపాల్లో చురుగ్గా పనిచేయాలి. పార్టీ వీటికొరకు ప్రయత్నం చేసింది.

సుమేరి నియంతృత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాట దశలో ప్రజల రాజకీయ, ఆర్థిక హక్కులకొరకు పోరాడారు. ప్రతి ప్రజాతంత్ర విజయం మరి కొన్ని నూతన అవకాశాలను కల్పిస్తున్నది. ఇది ప్రజలు గుర్తించేలా మనము చేయాలి. కమ్యూనిస్టులు నిరంతరం తమ కార్యక్రమాలను, నినాదాలను ప్రజలకు వివరించాలి. రాజకీయ చైతన్యం కలిగిన సెక్షన్లకు మార్క్సిజం, లెనినిజం సూత్రాలు వివరించాలి. పార్టీలో చేరేలా వారికి నచ్చజెప్పాలి. ప్రజలు తమ స్వానుభవం నుండి పోరాటానికి సంసిద్ధం అవుతారు. ప్రజలకు ఎవరు నాయకత్వం వహిస్తారు అనే దానిపై పోరాట విజయం ఆధారపడి ఉంటుంది. సద్యోజనిత అసంతృప్తి వెల్లువ ప్రజల రాజకీయ సంకల్పాన్ని ప్రతి బింబిస్తున్నది. కార్మికవర్గ పాత్ర నిత్య కార్యక్రమాల్లో రూపొందించటంలో ఉంటుంది.

ప్రస్తుతం మా పార్టీ బహిరంగ, రహస్య కార్యకలాపాలను ఎంతో నైపుణ్యంతో జోడించి నిర్వహిస్తున్నది. కార్మికవర్గంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ప్రజలను రాజకీయంగా చైతన్యవంతులను చేయటం, బలాన్ని కూడ గట్టుకోవడం, నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలద్రోయటం మా తక్షణ కర్తవ్యాలు.

జర్మన్ సోషలిస్టు యూనిటీ కేంద్ర కమిటీ సభ్యులు రోలాండ్ బాయర్ చర్చను సమీక్షించారు గోష్టిలో పాల్గొన్నవారు విభిన్న అనుభవాలను, తెలియ చేశారు. పార్టీ పంథా సరియైనదేనని శ్రమ జీవులకు నచ్చచెప్పాలని ఆయన అన్నారు. వారికి నాయకత్వం వహించాలి.

లెనిన్ చెప్పిన ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి.

పార్టీ పంథాకు శాస్త్రీయ పునాది వుండాలి. పార్టీ పని సమర్థత దానితో ముడి పడివుంది. సమాజ పరిణామక్రమాలను అంచనా కట్టడంలో సూక్ష్మీకరించటం జరగరాదు. ప్రజల విప్లవానుభవాలను నిరంతరం అధ్యయనం చేయాలి, సిద్ధాంత నిర్ధారణల ఆచరణలో క్రమపద్ధతులో సానబెట్టి సరియైనవి అవునో, కాదో పరిశీలించాలి; అదేవిధంగా రాజకీయ నిర్ధారణలు – జీవితానుభవం ప్రాతిపదికగా అవసరమయితే, సకాలంలో మార్పులుచేయాలి. తప్పులు దిద్దుకోవాలి.

వర్గ పోరాటం గురించిన సుప్రసిద్ధ మార్క్సిస్టు సూత్రీకరణ మనకందరకూ తెలుసు. సిద్ధాంత, రాజకీయ, ఆర్థిక రంగాలలో సాగే వర్గ పోరాటాన్ని సమ న్వయం చేయాలి. అవి పరస్పర సంబంధం కలిగినవి. పార్టీ పని సమర్థత యీ

మూడు అంతర్భాగాల ఐక్యతపై ఆధారపడివుంటుంది. దీని అర్థం వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేయాలి, వ్యూహాత్మక భావాలను రూపొందించుకోవాలి; లక్ష్యాలను సాధించే మార్గాలను, పద్ధతులను స్పష్టీకరించాలి; కర్తవ్యాల నిర్వహణకు శ్రమజీవులను సమీకరించాలి.

పార్టీసిద్ధాంత, నిర్మాణ కార్యకలాపాలమధ్య సన్నిహిత ఐక్యతకు నిరంతరం కృషి జరగాలి. మారుతున్న పరిస్థితులతో నిరంతరం తూగాలి. పార్టీ పని విధానం, అంతర్గత జీవితం, దాని వాతావరణాన్ని మెరుగుపరుచుకోవాలి. జీవితంనుండి ఎదురయ్యే ప్రశ్నలకు వాస్తవిక సమాధానాలు యివ్వగలగాలి. ★

సమాచార సామ్రాజ్యవాదం: ప్రపంచాన్ని మ్రింగాలనే దురాశ

—పెట్రు ముజికా
(వెనిజులా కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు)

ఇటీవల నేను విశ్వ విద్యాలయంలో ఒక ప్రసంగం చేశాను. సామ్రాజ్య వాద ఆధిపత్యం యొక్క నూతన రూపాలు అనే అంశంపై మాట్లాడాను. సైనిక-పారిశ్రామిక సముదాయం గురించి వివరించాను. అది సాంస్కృతిక రంగంలోకి ఎలా చొచ్చుకుపోయిందో కూడా తెలిపాను. నా ప్రసంగం అనంతరం ఒక విద్యార్థి ఒక ప్రశ్న అడిగాడు. పెట్టుబడిదారీ విధాన స్వభావం మారినట్లుగా భావించ వచ్చునా ? "ఏమాత్రం కాదు" అని నేను జవాబు ఇచ్చాను దాని దోపిడీ విధానం మార్పులేనిది; మంచి లేదా చెడు అనే పెట్టుబడిదారీ విధానమ టూ ఏదీలేదు కార్ల్ మార్క్స్ వర్ణించినట్లుగానే అది నేటికీ వున్నది కాని గుంటనక్క వలె పెట్టుబడి దారీ విధానం నటనతో వ్యవహరిస్తున్నది. శాస్త్రీయ సాంకేతిక విప్లవ యుగంలో అది అన్ని సాంకేతిక సాధనాలను విస్తృతంగా వుపయోగించుకొంటున్నది. దాని వ్యవస్థను కాపాడుకొనేందుకు పెట్టుబడిదారీవర్గం ప్రయత్నించుచున్నది.

దీర్ఘకాలిక ఆలోచన అనంతరం నేను అట్టి నిర్ధారణకు వచ్చాను. పెట్టుబడి దారీ వ్యవస్థకు టెలివిజన్ నేడు ఒక స్వయం చలనం యంత్రంగా వుపయోగపడు చున్నది. టెలివిజన్ గురించి మాట్లాడుతున్నాము అంటే దాని విస్తృత అర్థంలో ట్రాన్సిస్టర్, సమాచార ఉపగ్రహం కూడా దానిలో యిమిడిఉన్నాయి. బూర్జువా సమాచార యంత్రాంగమంతటికి అది వర్తిస్తుంది.

మారిన క్రొత్త పరిస్థితులతో (ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం పెద్ద మార్పులకు లోనుకాలేదు. డబ్బు సంచుల పెత్తన కొనసాగుతూనేయున్నది. కానీ పెట్టుబడిదారీ ప్రపంచంలో విస్తృత ప్రజాకర్షణను పొందడానికి క్రొత్త పద్ధతులను.

ప్రవేశపెట్టారు. దేశాధ్యక్ష స్థానానికి పోటీచేసే అభ్యర్థికి తన సిద్ధాంత రాజకీయ కార్యక్రమాన్ని ఇప్పుడు ప్రచారంలో పెట్టడంలేదు. తన చిత్రణ (Image) ను చెల్లుబాటు చేసుకొనే ప్రయత్నంపై కేంద్రీకరణ వుంది. వాణిజ్య ప్రకటనలలో వలే కొనుగోలుదారుని ప్రభావితం చేసేందుకు సకల సాధనాలను ఎలా వుపయోగించుతారో, అలాగే ఆకర్షణీయమైన రూపాన్ని రుద్దటం ద్వారా వోట్లను సంపాదించుకునే ప్రయత్నంలో వున్నారు 1974 లో జరిగిన ఒక ఘటన ఇప్పటికీ నా మనస్సులో మెదులుతున్నది. అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన కార్లోస్ పెరెజ్ పార్లమెంటు భవనం నుండి కాలినడకన అధ్యక్ష భవనానికి చేరుకొని అక్కడ ప్రమాణ స్వీకారం చేశారు. అదే సంవత్సరం అదే సమయంలో ఫ్రాన్సు అధ్యక్షుడు డిస్కార్డు డి. ఈస్టింగ్ జాతీయ శాసన సభాభవనం నుండి అధ్యక్ష భవనానికి నడచివెళ్ళి అక్కడ ప్రమాణ స్వీకారం చేశారు. ఎవరు ఎవరిని అనుకరించారు. బహుశా ఎవరూ ఎవరిని' అనుకరించకవుండకపోవచ్చు సలహాదారుల సూచనలతో జరిగి వుండవచ్చు

జో మెక్‌గిన్నిస్ అనే రచయిత వ్రాసిన పుస్తకం "The selling of the President." నేడు విస్తృత ప్రచారంలోవుంది ఉత్తర అమెరికా ఓటరును గురించిన వాస్తవ చిత్రీకరణ అందులోవుంది. మానవాతీత శక్తిలో అతనికి నమ్మకం వుంది. తాను ఎన్నుకొనే పాలకులు తన కంటే చాలా వున్నతులునే భ్రమలో వుంటాడు. ఇట్టి కుసంస్కార మనస్తత్వాన్ని గతంలో రిచర్డ్ నిక్సన్ సహాయకులు పూర్తిగా వుపయోగించుకొన్నారు. నిక్సన్ అధికారానికి రాగలిగాడు. వాస్తవానికి నిక్సన్ ఒక సాధారణ "కుటుంబ వ్యక్తిగా" కనిపిస్తాడు. కానీ ఆయన సహాయకులు టెలివిజన్ నుపయోగించుకొని ఆయనను ఒక మహా రాజనీతిజ్ఞుడుగా ఉత్తర అమెరికా ప్రజలకు చూపగలిగారు.

అధ్యక్ష అభ్యర్థి యొక్క ప్రసంగం. వ్యక్తీకరణ అస్పష్టంగా వుండరాదు ఉచ్చారణ దోషం, అస్పష్టత లాంటి లోపాలుంటే వాటిని దిద్దుబాటుచేసి టెలివిజనులో అందంగా చూపుతారు. అభ్యర్థి రూపాన్ని కూడా అందంగా తీర్చిదిద్దుతారు. ముఖవర్చస్సులో ఏదైనా లోపంవుంటే ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరిజేస్తారు. అందమైన చిరునవ్వుతో కూడిన అభినయాన్ని నేర్పుతారు. చూపులకు ఆకర్షణీయంగా అనిపించేలా శ్రద్ధ తీసుకొంటారు. మెక్‌గిన్నిస్ చెప్పినట్లుగా – ఒక విధమైన శైలి నేడు కీలకాంశగా మారింది. ప్రచార సాధనాలు, ముఖ్యంగా టెలివిజన్ ఓట్లను సంపాదించే ఒక అలంకరణగా మారింది.

పెట్టుబడిదారీ దేశాలలో అధ్యక్ష అభ్యర్థులు ఇట్టి అమెరికా పద్ధతులను అనుకరిస్తున్నారు. అంతేకాదు, అమెరికా ప్రవీణులు అనేక దేశాలలోనే క్రిస్టియన్

డెమాక్రటిక్ నాయకులకు, సోషల్ డెమోక్రాట్లకు సలహాదారులుగా వుపయోగపడు తున్నారు. ప్రజాభిప్రాయాన్ని మలచడంలో టెలివిజన్ ప్రచార ప్రకటనలలో వీరి సలహాలకు చాలా ప్రాధాన్యతను ఇస్తున్నారు. 1978 లో నేను కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష స్థానానికి పోటీ చేశాడు ఆనాడు అలంకారికంగా ఒక విషయం చెప్పాను. నూనె గనులు జాతీయకరిణతోపాటు అధ్యక్ష ఎన్నికలు కూడా జాతీయం చేయాలి. అని ప్రతిపాదించారు. అయితే అది జరగలేదనుకోండి. ఫ్రాన్సు ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, స్వీడన్ తదితర దేశాలలో ప్రచార సాధనాల పాత్ర ప్రముఖంగా వుంది.

1984 లో రీగన్ ఎన్నికలలో ప్రచారోద్యమానికి ఒక చక్కని ఉదాహరణ. రీగన్ ప్రతిరూపాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంలో టెలివిజన్ ఒక కీలకపాత్ర వహించింది. టెలివిజన్‌లేని పక్షంలో రీగన్ వృత్తిపరంగా నటుడు కాని పక్షంలో తన ప్రత్యర్థి మండేలాను ఆయన ఓడించి వుండేవాడు కాదు. అభ్యర్థి వ్యక్తిత్వం కన్నా ఆయన ప్రతిరూపానికి ఆకర్షితులై ఓటర్లు అనుకూలత తెలిపినట్లు చాలా మంది ప్రవీణులు నేడు అంగీకరిస్తున్నారు. అమెరికా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గస్‌హాల్ చెప్పినట్లుగా ప్రజలు రీగన్ విధానానికి ఓటు చేయలేదు. ఆయన మేకప్‌కు, టెలివిజన్‌లో కనబడే ఆయన చిత్రణకు 50 కోట్ల ప్రచార వుద్యమానికి వారు ఓటు వేశారు. వారు హాలీవుడ్ నమూనా ప్రచారానికి ఓటు వేశారు. టెలివిజన్ ద్వారా ఓటర్లు ఆ వ్యక్తిని ఆయన విధానాల నుండి వేరుచేసి చూస్తున్నారు. ఆ వ్యక్తికి అతని విధానాలకు మధ్య ప్రజల ఆలోచనలో చీలిక వుంది. రీగన్ - రీగనిజం మధ్య గీత ఏర్పడింది. ఆ విధంగా రీగన్ ప్రజల వోట్లు పొందాడు. ఇది వాస్తవం.

రీగన్ ప్రచారోద్యమ అధిపతి జేమ్స్ లేక్ యిటీవల మాట్లాడుతూ "మాటల కంటే బొమ్మలు ముఖ్యం" అని చెప్పాడు. నూటికి 60 శాతం మంది టెలివిజన్ సమాచారం నుండి వారి భావాలను ఏర్పరచుకొంటున్నారు. వక్త ఏం మాట్లాడు తున్నది ఏమిటి అనేది ముఖ్యం కాదు. ఆయన బొమ్మ ముఖ్యం.

ఇది ఒక విధంగా కృత్రిమంగా అధ్యక్షుని రుద్దటం కాగలదు. అమెరికా జీవన విధానాన్ని ఒక నమూనాగా యితర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు అమెరికా మేకప్ ప్రవీణులు నేడు ఇజ్రాయిల్‌లో కనిపిస్తున్నారు. మనీలా అధ్యక్షుడు మార్కోస్‌కి సహాయపడుతున్నారు. సెనిగాల్, బాంకాక్, బ్యూనోస్ ఎయిర్స్ లాంటి రాజధానీ నగరాలలో వారు తరచు దర్శనమిస్తున్నారు.

సాంస్కృతిక రంగంలోకి సామ్రాజ్యవాదం చొచ్చుకుపోయిన పరిణామంపై అనేక గ్రంథాలు వెలువడినాయి. నేను ఒక సుదీర్ఘ వ్యాసం రాశాను. అమెరికా

ప్రచురణాలయాలపై అమెరికా సైనిక పారిశ్రామిక సదుపాయం పెత్తనం నేడు నెలకొనివుంది. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్, స్పెయిన్, ఫ్రాన్సు యితర దేశాలలో కూడా యిదే పరిస్థితి నేడు నెలకొని వున్నది.

పెటుబడిదారీ అభివృద్ధి ప్రస్తుత దశలో "సాంస్కృతిక సైనికీకరణ" ఒక ప్రధాన ధోరణిగా వుంది. "స్వేచ్ఛా" సమాజం మూల స్తంభాలలో వార్తా ప్రసార స్వేచ్ఛ ఒకటి.

నిర్నిరోధక, పక్షపాత రహిత సమాచార మార్పిడి, స్వేచ్ఛా భావాలపై పెట్టుబడిదారీ వాణిజ్యం, విద్యా వ్యవస్థ, విధానం, ఆత్మిక సమన్వయం, భద్రత ఆధారపడి వుంది అని బూర్జువా సిద్ధాంతవేత్తలు చెపుతూండేవారు.

ఇక్కడ ఒక పాత వివాదం కొనసాగుతోంది. ఒక నూతన ప్రపంచ సమాచార వ్యవస్థ కొరకు ఒకవైపు డిమాండ్ చేస్తున్నారు. రెండోవైపు సాంస్కృతిక రంగంలో అమెరికా తన ప్రధానం కొనసాగిస్తున్నది, ప్రచార సాధనాలు, అంతర్జాతీయ వార్తా సంస్థలు, సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలు, రేడియో ప్రసార కేంద్రాల సహాయంతో వాషింగ్టన్ తన సామ్రాజ్యవాద విధానాన్ని ఆ రంగంలో కొనసాగిస్తున్నది. 19 వ శతాబ్దం చివరి దశ నుండి పెంపొందిన వలసవిధాన విస్తరణ, యితర పద్ధతులలో, యీ రంగంలో సమాచార రంగం ఆ విధంగా కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా జీవన విధానం ప్రచారకులు ఒక కొత్త నినాదం యిచ్చారు. అది "అడ్డంకులను కూల్చండి". అమెరికా దేశీ, విదేశీ విధానాలను యితర దేశాలపై అధికారపూర్వకంగా రుద్దటం ప్రారంభమయింది. మూడవ ప్రపంచ దేశాల ప్రజలు తమ స్వానుభవంలో యిది గుర్తించారు. సినిమా తెరపై టార్జాన్ ప్రత్యక్షమయ్యాడు. ప్రేక్షకుల వినోదం కొరకు మాత్రమేకాక, ఒక ప్రత్యేక తరహా భావాల ప్రతిబింబంగా అతని చిత్రీకరణ జరిగింది. పైకి, ఎట్టి హానిలేని వినోద, హాస్యభరితంగా వుండే ఆపాత్రలు నిజానికి సామ్రాజ్యవాద జాత్య సిద్ధాంతానికి ప్రతీకగా అవి వుంటున్నాయి.

కనుకనే నూతన సమాచార వ్యవస్థ కొరకు వుద్యమం ప్రారంభమయింది. తృతీయ ప్రపంచ ప్రజలు బాహాటంగానే యీ విషయమై తమ అభిప్రాయాలను తెలుపుతున్నారు.

పెటుబడిదారీ విధానం స్వభావం మారలేదు. కాని నేడు గతంలో వుపయోగించిన దుడుకుతనంతోపాటు ప్రజాభిప్రాయాన్ని సిద్ధాంత మూసలో తయారు చేసేందుకు అతి సున్నిత మార్గాలను వుపయోగిస్తున్నారు. ఒకవైపు నికరాగువా సరిహద్దులలో అమెరికా యుద్ధ నౌకలు విన్యాసాలు చేస్తుంటాయి. రెండోవైపు నికరాగువా విప్లవ ప్రభుత్వం గురించి నిందలు, కాకమ్మ కథలను ప్రచారంలో పెడతారు.

నంబూద్రిపాద్‌గారూ లోగడ ఏం రాశారూ?

సి.పి.ఐ._సి.పి.ఐ. (ఎం) మధ్య సాగుతున్న ప్రస్తుత సంవాదం సందర్భంగా సి.పి.ఐ. (ఎం) నాయకులు చీలికకు ముందు "పదేళ్ళుగా సాగిన పార్టీ అంతరంగిక పోరాటం" గురించి ప్రస్తావిస్తున్నారు. సి.పి.ఐ.(ఎం) ప్రధాన కార్యదర్శి ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ కూడా యిటీవల ఆ విషయం ప్రస్తావించారు. "పీపుల్స్ డెమోక్రసీ" 23వ వార్షికోత్సవం సంచికలో (జూన్ 20) రాసిన వ్యాసంలో ఆయన పై విషయం ప్రస్తావించారు.

1964లో పార్టీ చీలిక అనంతరం నంబూద్రిపాద్ "సి.పి.ఐ. కార్యక్రమంపై నోట్" అన్న శీర్షికన రచించిన పత్రంలోని కొన్ని భాగాలను ఈ క్రింత యిస్తున్నాం :

జాతీయ స్వాతంత్ర్యాన్ని. సార్వభౌమాధికారాన్ని పదిలపరచడానికి తీసుకున్న అన్ని సానుకూల చర్యలను కాపాడ్డానికి మరింత ముందుకు తీసుకెళ్ళడానికి (బూర్జువా వర్గంతో సహా)జాతీయ ప్రజాస్వామ్య సంఘటన నిర్మించడానికి అవకాశం వుందనడం అందుకే. ఆర్థికాభివృద్ధిలోని పెట్టుబడిదారీ స్వభావం మూలంగా తలెత్తే వైరుధ్యాలను పరిష్కరించడానికి గాను కార్మిక, కర్షక మైత్రిని పటిష్టపరచాల్సిన అవసరం వుందనడం కూడా అందుకే....

జాతీయ ప్రజాస్వామ్యానికీ, బూర్జువా ప్రజాస్వామ్యానికీ తేడా వున్నదని వాటి మధ్య ఘర్షణ వున్నదని పరిస్థితిలోని గతితార్కిక స్వభావం స్పష్టం చేస్తున్నది. ఎందుచేతనంటే, పార్లమెంటరీ ప్రజాతంత్ర సంస్థల ముసుగులో వుండే బూర్జువా నియంతృత్వం అన్నది కార్మిక-కర్షక మైత్రిలో వుండదు. కార్మిక_కర్షక మైత్రి, జాతీయ ప్రజాస్వామ్యానికి వెన్నెముక లాంటిది. బూర్జువా ప్రజాస్వామ్యం యొక్క అంతస్సారం బూర్జువా నియంతృత్వమే.

"అదే సమయంలో జాతీయ ప్రజాస్వామ్యం అంటే శ్రామిక ప్రజాస్వామ్యం కాదు. ఎందుచేతనంటే జాతీయ ప్రజాస్వామ్యంలోని కీలకమైన స్థానాలను ఆక్ర

మించేది బూర్జువా వర్గమే బూర్జువా వర్గమూ, శ్రామికవర్గమూ, యిరువురూ అధికారాన్ని పంచుకునే రాజ్యాంగయంత్ర వ్యవస్థ అది. కాబట్టి సహజంగానే రెండు వర్గాలు కూడా తన సొంత వర్గాధిముఖ్యం యివ్వడానికే అధికార వ్యవస్థలో పాల్గొంటాయి. దానిని మామూలు బూర్జువా ప్రజాస్వామ్యం (నియంతృత్వం)గా మార్చడానికి బూర్జువావర్గం ప్రయత్నిస్తే, శ్రామికవర్గ ప్రజాస్వామ్యంగా మార్చడానికి శ్రామికవర్గం ప్రయత్నిస్తుంది.

పెట్టుబడిదారీ సమాజ పూర్వపు అవశేషాలను నాశనం చేయడంలోనూ, భారతదేశం తమకు లొంగివుండేలా చేయడానికి విదేశీ గుత్త సంస్థలు సాగించే ప్రయత్నాలను భగ్నం చేయడంలోనూ ఇరువర్గాలకూ ఆసక్తి వుంది.

"పెట్టుబడిదారీ సమాజ పూర్వ శృంఖలాల నుంచి విదేశీ గుత్త సంస్థల శృంఖలాల నుంచి దేశాన్ని విముక్తం చేయడానికేకాక, అదే సమయంలో పెట్టుబడిదారీ విధానాన్ని అభివృద్ధిపరచి గుత్త పెట్టుబడిదారీ విధాన దిశలో దానిని మార్చడానికి బూర్జువా వర్గం చేసే యత్నాలకు వ్యతిరేకంగా పోరాడటానికి సైతం ఇది బూర్జువా వర్గంతో శ్రామికవర్గం ఐక్యం కావాల్సిన ఆవశ్యకతకు దారితీస్తుంది. (పుట-50)

అదే "నోట్"లో ఆయన చైనా కమ్యూనిస్టుపార్టీ చేపట్టిన వైఖరులపై ఇలా రాశారు :

"ఆ తర్వాత చాలా తీవ్రమైన పరిణామం సంభవించింది. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చొరవను మొదట సరిగానే హర్షించిన చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఆ తర్వాత అదే చొరవను వ్యతిరేకించే వైఖరి చేపట్టారు.

"సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ తెచ్చిన మలుపుల గురించి 1956 నాటి వారి వ్యాసాలు నిర్మాణాత్మక స్వభావం కలవికాగా, 1960 లో "లెనినిజం చిరకాలం వర్ధిల్లాలని" చైనా పార్టీ నాయకులు రాసిన వ్యాసం, 20 వ మహాసభ అంచనా పట్ల ముఖ్యమైన సందేహాలు గల అంతర్జాతీయ ఉద్యమంలోని వారందరికీ ఆయుధంగా తయారైంది.

"అప్పటినుంచి చైనా నాయకులు నిర్వర్తించిన పాత్ర, 1960 నాటి కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీల సమావేశంపట్ల వారి వైఖరి ప్రకటనపై సంతకం చేయడానికి ఆఖరు క్షణం వరకు నిరాకరించటం, ఆ ప్రకటనకు ఆ తర్వాత వక్రభాష్యం యివ్వడమూ, సోషలిస్టు శిబిరమూ, శాంతి ఉద్యమమూ యివి జాతీయ విముక్తి ఉద్యమాలకు వ్యతిరేకం అన్నట్లు చెప్పడమూ, కరేబియన్ ప్రాంతంలో సోవియట్ యూనియన్ తీసుకున్న చర్యను

మొదట 'దుస్సాహసికమైందిగానూ', ఆ తర్వాత 'లొంగిపోయిన స్వభావం' గలది గానూ నిందించడమూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఉమ్మడిగా అంగీకరించిన ప్రతిదానిని సవాలుచేసి నూతన కార్యక్రమాన్ని జూన్ 14 లేఖ యిచ్చినప్పటికీ అది మాస్కోలో జరిగిన ప్రయోగ నిషేధ ఒప్పందాన్ని నిరసించడమూ వగైరాలన్నీ చాలా తీవ్రమైన పరిస్థితిని సృష్టించాయి.

"అంతర్జాతీయ ఉద్యమంలో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ తర్వాత రెండవ స్థానాన్ని ఆక్రమిస్తున్న పార్టీ యిదంతా చేసింది కాబట్టి, అనేక కమ్యూనిస్టుపార్టీలు మార్క్సిజంనుంచి వైదొలగాయని ఆ పార్టీ నాయకులు ఖండిస్తున్నారు. కాబట్టి, అట్టి నాయకులను తొలగించి మరింత విప్లవకర నాయకులను ఆ పార్టీల్లో వుంచాలని పిలుపులు యిస్తున్నారు. కాబట్టి, అంతర్జాతీయ ఉద్యమం చీలిపోనున్నదా అన్న తీవ్రమైన భయాందోళనలు కలుగుతున్నాయి."

ఈ వైఖరులకూ, సి.పి.ఐ. వైఖరులకూ వ్యత్యాసం ఏమిటో తెలుసవలసిందిగా వారిని మేము అడగాలనుకుంటున్నాం. ★

వేతన - శ్రమ విధానంలో మార్పులు

రాబర్ట్ స్టేగర్ వాల్డ్

బోర్డు సభ్యులు, జర్మన్ కమ్యూనిస్టుపార్టీ [డి.కె.పి]

పెట్టుబడిదారీ సమాజంలో ప్రస్తుతం సంభవిస్తున్న కార్మికుల పరిస్థితులు, సామాజిక స్థితిగతులపై ప్రభావం కలిగించే వ్యవస్థాగత మార్పుల కారణంగా కొన్ని తీవ్రమైన సైద్ధాంతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో వున్న మార్క్సిస్టు అధ్యయనాల సంస్థకు చెందిన సామాజిక శాస్త్రవేత్తలు యీ క్రమాన్ని అధ్యయనంచేసి యీ క్రింది అభిప్రాయాలను తెలియచేశారు.

విప్లవ విజయానికి సంబంధించిన అంశాలు

కార్మికవర్గ చారిత్రక కర్తవ్యంమీద మౌలికాంశాల విషయాల్లో మార్క్సిస్టులు ఈనాడు ఒక వైఖరిని తీసుకొంటే మన విమర్శకులు–అటు "మితవాదులు" ఇటు "అతివాదులు"—ఇది పిడివాదం అని ప్రకటించేస్తారు. ఈ సమస్యలోని సారభూతాంశం, 19 వ శతాబ్దంలోనూ, 20వ శతాబ్దం మొదట్లోనూ కార్మికవర్గం అన్నది విప్లవాంశం అవునా కాదా అన్నది కాదనీ యీ రోజున పారిశ్రామిక పెట్టుబడిదారీ సమాజంలో కార్మికవర్గం విప్లవ శక్తిగానే ఉన్నదా, అన్నదేనని వారు వాదిస్తున్నారు. "నూతన సామాజిక శక్తులు" యీనాడు ఆ విప్లవశక్తి పాత్రను ఎందుకు తీసుకోరాదు అని వారు ప్రశ్నిస్తున్నారు. ఉదాహరణకు పశ్చిమ జర్మనీలో ఇలాంటి శక్తులున్నాయనీ అవి బడా పెట్టుబడిదారుల సామాజిక, ఆర్థిక విధానాల ప్రతికూల ధోరణులను, పోకడలను చురుకుగా నిరసిస్తున్నాయనీ, కార్మికులు మాత్రం తమ ఉద్యోగాల సంరక్షణలోనూ, తమ జీవన ప్రమాణాలను పెంచుకొనడంలోనూ, పెట్టుబడిదారీ వ్యవస్థ చట్రంలోనే తమ పని పరిస్థితులను మెరుగుపరచుకొనడంలోనూ ప్రధానంగా తలమునకలవుతున్నారని ఆరోపించబడుతూంది. అందువల్ల

విప్లవ శక్తులు ఎవరు అన్న కీలక సమస్యపై మార్క్సిస్టులు తిరిగి ఆలోచించరాదా?

అలాంటి వాదనలు పూర్తిగా నిరాధారమైనవి కాదన్నట్టుగా అగపడుతుంది. వాస్తవంగా కార్మికవర్గంతో సహా ప్రతిదీ అభివృద్ధి చెందుతూ వుంటుంది. మారుతుంటుంది. నూతనమైన, యింతవరకు పరిష్కరించనటువంటి సమస్యలను తెచ్చిపెడుతుంటుంది. ఈ అభిప్రాయాల ప్రాతిపదికగా వున్న మన విమర్శకుల వాదనలు ఎంత పసలేనివో మనకు యిట్టే అర్థమవుతుంది. ఎందుకంటే ఎవరు విప్లవ శక్తి అన్న విషయాన్ని ఏదో అప్పటికప్పుడు రూపొందించిన ఒక అంశంగా దిగదీసే ప్రయత్నాలకు వీరు ఒడిగడుతున్నారు. ఏదో ఒక సామాజిక శక్తియొక్క వాస్తవ రాజకీయ కార్యకలాపాలను వీళ్ళు ప్రమాణంగా చేసుకొంటున్నారు. ఇలాంటి వైఖరులకు లోనైన సిద్ధాంత అవగాహన లేదని యిట్టే తెలుస్తుంది. విద్యార్థులు పదేపదే నిరసనలు తెలియజేయడం, రాజకీయ నినాదాలు యివ్వడం అన్నది వాస్తవమే. అలాగే కార్మికులు ఆర్థిక పరిస్థితి మెరుగుదలను మాత్రమే కోరుతున్నట్లు కూడా కనపడుతుంది. అంతే దాని అర్థం కార్మికవర్గం తన చారిత్రక కర్తవ్యాన్ని వదలివేసిందని కాదు. ఈ సమస్య మరింత లోతైనది; పైపై మెరుగుల వైఖరులవల్ల లాభం వుండదు.

సూక్ష్మమైన చారిత్రక అవగాహనలో; మార్క్సిజం దృక్పథంతో పరిశీలిస్తే మొత్తంగా జనబాహుళ్యమే విప్లవశక్తి కార్మికవర్గానికి మాత్రమే విప్లవ చొరవ లక్షణం వుంటుందని చెప్పలేము. లెనిన్ యిలా అన్నారు: "విప్లవం అంటే మొత్తం పీడితులు, అసంతృప్తి శక్తులు జరిపే ప్రజా పోరాటం బద్దలుకావడం కంటే యింకొకటి కాదు. అందులో అనివార్యంగా, పెటీ బూర్జువా విభాగాలు, వెనుకబడిన కార్మికులు పాల్గొంటారు. అలాంటి భాగస్వామ్యం లేకుండా ప్రజా పోరాటం జరగడం అసాధ్యం. అది లేకుండా ఏ విప్లవం సాధ్యంకాదు. (వి ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సం. 22, పుట 350)

ఈ సర్వాంగీణ వివిధ సాంఘిక తరగతులు సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో కనిపిస్తున్న. తమ కోర్కెలను కూడా జోడిస్తున్న. పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా మరింత తరచుగా కార్యాచరణకు ఉద్యమిస్తున్న. సర్వోజనకమైన ఘర్షణలకు తలపడుతున్న. వివిధ ప్రజాతంత్ర చొరవలను ప్రారంభిస్తున్న పశ్చిమ జర్మనీకి కూడా అనువర్తించుతుంది. పాలక గుత్త పెట్టుబడిదారీ వర్గ విధానాలకు వ్యతిరేకంగా లక్ష్యించిన నిరసన రూపాలు బాగా వైవిధ్యం గలవి. అయితే జనాభాలో ఏదో ఒక తరగతి నిర్వహించే తీవ్రమైన కార్యాచరణ, పెట్టుబడిదారీ సమాజాన్ని ఒక సోషలిస్టు సమాజంగా పరివర్తన చెందించడంలో ప్రస్తుత కాలంలో

ఎవరు బౌద్ధిక, నైతిక శక్తిగా ప్రేరణ కార్యసాధకుడుగా తయారుకాగలడని సూచింపజాలడు.

పెట్టుబడిదారీ విధానం లేకుండా మనగలిగిన బడా పెట్టుబడిదారులకు వర్గ శత్రు వైనటువంటిది మాత్రమే- పెట్టుబడిదారీ విధానం యిది లేకుండా యేమీ చేయ లేదు. అలాంటి "ప్రేరణ" శక్తిగా, "కార్యసాధకుడు" గా కృషి చేయగలడు. అది పెట్టుబడిదారులకు వ్యతిరేకమైన యితర తరగతులను, వర్గాలను ఐక్యంచేసి నాయకత్వం వహించగలగాలి కూడా. ఈ లక్షణాలు పెట్టుబడిదారీ సమాజంలోని కార్మికవర్గానికే వున్నాయి.

ఒకప్పుడు లెనిన్ చెప్పింది యీనాటికీ వేదం.

"బూర్జువా పాలనను కూల్చివేయడాన్ని ఒక్క- పారిశ్రామిక వర్గమే పరి పూర్తి చేస్తుంది. ఇదొక ప్రత్యేకమైన వర్గం. తన జీవన ఆర్థిక పరిస్థితులు దానిని ఈ కర్తవ్య పరిపూర్తికి సన్నద్ధం చేస్తాయి. అలా పరిపూర్తి చేసేందుకు అవ కాశాన్ని, శక్తిని యిస్తాయి. ఒకవైపున బూర్జువాజీ బ్రద్దలై, విచ్ఛిన్నం అవుతుం డగా రైతాంగం, సకల పెట్టీ బూర్జువా గ్రూపులు కలసి సమైక్యమై, శ్రామిక వర్గాన్ని సంఘటితపరుస్తాయి. ఒక్క- శ్రామికవర్గం మాత్రమే, భారీ స్థాయి ఉత్ప త్తిలో దాని ఆర్థిక పాత్ర కారణంగా, బూర్జువాజీ దోపిడీచేసే, పీడించే, అణచివేసే ఈ దోపిడీ శ్రామికవర్గాన్ని చేసే దోపిడీకంటే ఎక్కు-వగా జరుగుతూ వుంటుంది. తమ విముక్తి కోసం స్వతంత్రంగా పోరాడలేనటువంటి సకల శ్రామిక, పీడిత ప్రజల నాయకుడుగా వుండగలుగుతుంది."

(వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సం. 25, పుటలు 403-404.)

సామాజిక రంగంలో ప్రవేశించే వివిధ సామాజిక వర్గాల లక్ష్యాలు చివరకు బూర్జువా వర్గం యొక్క- లేదా శ్రామికవర్గంయొక్క- ఆశలతో కలిసిపోయేందుకు సమకాలీన సమాజంలో బూర్జువావర్గం గానీ లేదా కార్మికవర్గం గానీ నిర్దిష్ట ఉత్పత్తి పద్ధతులను సృషించాయి, సృష్టించగలవు. బడా పెట్టుబడిదారుల ఆర్థిక, సామాజిక విధానాన్ని తిరస్క-రించే శ్రామికవర్గేతర గ్రూపులు యిందుకు అంగీకరిస్తాయి. ఎందుచేతనంటే తమ నిర్దిష్ట ప్రయోజనాలను కాపాడుకోవాలన్న ఉద్దేశ్యంతో వుంటాయి. కాబట్టి, ఈ నిర్దిష్ట ప్రయోజనాలు తరచుగా గుత్త పెట్టుబడిదారీ వ్యతి రేక కూటమి లక్ష్యాలతో ఘర్షణ పడుతుంటాయి. శ్రామికవర్గానికీ, వారికీ మధ్య గల ప్రధాన వ్యత్యాసం యిదే. తద్విరుద్ధంగా కార్మికవర్గ పోరాటంలో ఏ విధమైన యాజమాన్య ప్రయోజనాలు సంరక్షింపపడవు. ఆ కారణంగానే, కార్మికవర్గం గుత్త పెట్టుబడిదారుల అధికారాన్ని అణచివేసి, నిర్మూలించి, చివరకు సోషలిస్టు పరివర్త

నవు పరిస్థితులు సృష్టించేందుకు దోహదకారి అయిన నాయకత్వ పాత్రను వహిస్తుంది.

కార్మికవర్గ చారిత్రక పాత్రను, పెట్టుబడిదారులపట్ల దానికున్న శతృత్వం' దోపిడీ చేయబడుతున్న సమాజంలోని ఏదో ఒక అంశానికి మాత్రమే పరిమితం కాలేదన్న వాస్తవం నిర్ణయిస్తుంది. కార్మికవర్గం యొక్క కోర్కెలంటే, యితర సామాజిక గ్రూపుల సమస్యలను నిర్లక్ష్యపరుస్తూ తాము కాపాడకోరే తన స్వంత హక్కులకు సంబంధించి ఒక రకమైన "ఒప్పందానికి" రావడం అన్నదికాదు. కార్మికవర్గం మొత్తంగా పెట్టుబడిదారీవిధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యీ పోరాటంలో తనను విముక్తి చేసుకొంటూ జనాభాలోని మొత్తం యితర పీడిత, తాడిత వర్గాలను కూడా విముక్తి చేస్తుంది. ఈ వర్గానికి మౌలిక ఉత్పత్తి సాధనాల్లో ఆస్తి అంటూ వుండదు. అదనపు విలువను గుంజాలన్న లక్ష్యం దీనికి వుండదు. ఆస్తికి సంబంధించిన సామాజిక రూపాలకోసం ఎదురుచూస్తుంది. కార్మికవర్గ దృక్పథం ఒక్కటే దోపిడీలేని నూతన సమాజం ఆకృతిని వూహిస్తుంది. ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన మరో విషయం దాని నిర్మాణపరమైన శక్తి. (బూర్జువా వర్గమే కార్మికవర్గాన్ని సన్నిహితపరచి, సమైక్యంగా వుంచి నిర్మించుతుంది.) వీటి అన్నింటి కారణంగా కార్మికవర్గానికి తగువైన రాజకీయ నిర్మాణం, వర్గ చైతన్యం కలిగిస్తే అది సమయం, ప్రదేశాలు ఎవైనప్పటికి బూర్జువావర్గానికి వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడుతుంది.

విప్లవశక్తికి సంబంధించిన ఈ సమస్యలో, ఆచరణాత్మక విషయాలలో విప్లవక్రమ ప్రేరణ శక్తులను నిర్ణయించలేము. ఈ విషయాల్లో ఎవరో ఒకరు పోరాడడం అన్నది ప్రధాన అంశం, మిగతాది అంతా పిడివాద ఫలితమే" లాంటివి వున్నాయి ఇలాంటి వాదనలు చేయడానికి కారణం సందర్భ శుద్ధి లేకుండా కొన్ని విషయాలకు లొంగిపోయి, వాటిని పట్టుకొని వ్రేలాడడం; అసలు ఆ వాస్తవాలను సైద్ధాంతికంగా విశ్లేషించకపోవడం. (ప్రపంచ వ్యాపితంగా వున్న దృష్టితో చూస్తే యిది మార్క్సిజం కాదు, విజ్ఞానశాస్త్ర ప్రధాన వాదం- Positivism :)

వారు చెప్పినదంతా, కార్మికవర్గం, యితర సామాజిక శక్తులు వాటంతటవే అభివృద్ధి చెందుతాయా ? అలా అభివృద్ధి చెందితే స్పష్టంగా ఏ దిశలో ? లాంటి అనేక సమస్యలకు సమాధానం యింతవరకు ఇవ్వలేదు. అందువల్లనే కార్మికవర్గం వివిధ సామాజిక తరగతుల్లో వస్తున్న సామాజిక క్రమాల, ఈ క్రమాల ప్రభావాలపై కూలంకషమైన అధ్యయనాల అవసరం ఏర్పడుతున్నది.

కార్మికవర్గం, దాని సామాజిక పరిసరాలు

వేతన- శ్రమ విధానంలోని వ్యవస్థాగతమైన మార్పులు మరో సమస్యగా తయారైంది. మన సామాజిక శాస్త్రవేత్తలు దీనిపట్ల అధికమైన శ్రద్ధను కనపరుస్తున్నారు. ఇక్కడొక విషయాన్ని గుర్తుచేయాలి. అదేమంటే విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, శ్రమ-అధికారం, శ్రమ సాధనాల వ్యవస్థలో శాస్త్రీయ, సాంకేతిక విప్లవం ముఖ్యమైన గుణాత్మకమైన పరివర్తనలను కలుగచేస్తుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి, పాదార్థిక ఉత్పత్తి పంపిణీ, ప్రభుత్వ- గుత్తపెట్టుబడిదారీ విధానం యొక్క ఉపరితల సంబంధాలకు చెందిన ప్రతి రంగంలోనూ మార్పులకు ప్రధానమైన ప్రోత్సాహాన్ని, రూపును కలుగచేస్తుంది. దాని పర్యవసానంగా కార్మికవర్గ చట్రంలో మార్పులకు కారణభూతమవుతుంది. స్పష్టంగా దీని అర్థం ఏమిటి?

మొదటిది, కార్మికవర్గ శ్రేణుల పెరుగుదల; యావత్ శ్రామికవర్గ ఉద్యమ సామాజిక పునాది విస్తరించడం. ఈ పరిణామం మా దేశంలోని చిన్న - మధ్య తరగతి ఉత్పత్తి సాధనాల యజమానులు (ప్రధానంగా రైతులు, ఎందుకంటే చేతివృత్తులవారు సాపేక్షికంగా స్థిరమైనవారు) కార్మికులుగా మారిపోవడంవల్ల నిర్ణయించబడుతున్నది. దీనికి కారణమేమిటో మార్క్స్ యిదివరకే సవివరంగా పరిశీలించారు. పెట్టుబడులు ప్రోగు అయ్యే యంత్రాంగంలో వీటిని అనుసంధానించారు. (చూడు కారల్ మార్క్స్ పెట్టుబడి సం. 1, మాస్కో. 1956, పుటలు 453-455, 613-615.) ఈ యంత్రాంగం యీనాటికీ పనిచేస్తున్నది. పైగా అదనపు అంశం ఒకటి ఉత్పన్నమైంది, బడా పెట్టుబడిదారులు శాస్త్రీయ, సాంకేతిక విజయాలకు ఉపయోగిస్తున్నందువల్ల పాత చిన్న తరహా ఉత్పత్తి రూపాలు హరించుకుపోతున్నాయి కూడా. కాబట్టి మధ్య తరగతివర్గం కార్మికవర్గంలో కలిసిపోతున్నది ఉత్పత్తి క్రమంలో అంటే విలువ, అదనపు విలువల సృష్టిలో సాంకేతిక ఉద్యోగులలో గణనీయమైన భాగం ప్రత్యక్ష భాగస్వామ్యం కలిగివున్నదని 1971 నాడే దుస్సెల్ దోర్ఫ్‌లో జరిగిన డి కె.పి. మహాసభ పేర్కొన్నది. వాస్తవం చెప్పాలంటే ఎక్కువమంది ఈ ఉద్యోగులు కార్మికవర్గంలో భాగమే. 1980లో జరుగనున్న పార్టీ మహాసభకు రూపొందించిన పత్రం ఇలా పేర్కొంటున్నది. "సామాజిక ప్రతిపత్తిలో బుద్ధిజీవులలోని గణనీయమైన ఒక భాగం కార్మిక వర్గానికి దగ్గరగా జరిగింది. దానికి చెందిన అధిక సంఖ్యాక సభ్యులు, ట్రేడ్ యూనియన్, రాజకీయ కార్మికవర్గ ఉద్యమంలో, ప్రజాతంత్ర శక్తుల కార్యకలాపాల్లో పాల్గొనడానికి యిది ముఖ్యమైన ముందు షరతు".

అయితే యిక్కడ ఒక విషయం కూడా చెప్పాలి; అదేమంటే యీ క్రమాన్ని "ఒకే మార్గం వున్న వీధిగా" చెప్పడానికి వీలులేదు. ఎందుకంటే పెట్టు

బడిదారీ విధానం "మధ్యతరగతి" వర్గాలను అనివార్యంగా సృష్టించుతూనే వుంటుంది. ఇందులో కొంతమంది కార్మికవర్గ సభ్యులు చేరుతుంటారు. కొంతమంది కార్మికులు యీ మధ్య తరగతి వర్గాలలోనికి ఒదిగిపోతున్నందువల్ల కొన్ని తీవ్రమైన సైద్ధాంతిక పర్యవసానాలు కలుగుతుంటాయి. పెట్టుబడిదారీ విధానం క్రింద కార్మికుల పరిస్థితులు మెరుగుపడుతుందన్న భ్రమలులాంటివి కలిగే ప్రమాదం ఏర్పడుతుంది.

లాభాలు తీయడం అన్నది ఒక క్రమం, దానికి రవాణా, వాణిజ్యాల విధానాల విస్తరణ కావాల్సి వుంది. దీని పాత్రం నిరంతరం పెరుగుతుంది. సామాజిక జీవనంలో ప్రభుత్వ-గుత్త పెట్టుబడిదారీ విధాన నిరంకుశ అధికార చర్యవల్ల అధిక యాజమాన్య యంత్రాంగం మరింతగా ఉద్భవిస్తుంది. ఇందులో మరింత తరచుగా కార్మికులకు చెందిన శ్రేణులు చేరిపోతుంటాయి. సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులను రక్షించి, భద్రపరచడానికి వీలుగా పీడనా యంత్రాంగాన్ని కూడా విస్తరించాల్సి వుంటుంది. ఇక్కడ కూడా కార్మికవర్గ సభ్యులను "రిక్రూట్" చేసుకొంటారు.

ఉత్పత్తి శక్తిగా విజ్ఞానశాస్త్ర పాత్ర పెరుగుతున్న దృష్ట్యా మరింతమంది యింజనీర్లకు, సాంకేతిక నిపుణులకు మరింత ఎక్కువగా శిక్షణ యివ్వాల్సిన అవసరం ఏర్పడుతున్నది. గత 20 సంవత్సరాల్లో పశ్చిమ జర్మనీలో విద్యార్థుల సంఖ్య ఒక మిలియన్‌కు పైగా పెరిగింది. 5,00,000 మంది యింజనీర్లు వున్నారు ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణుల మాదిరిగా ఈ వృత్తిలో చేరే వారి సంఖ్య పెరుగుతూ వున్నది. ఇక్కడ ప్రతికూలమైన ధోరణి కూడా ఒకటి వున్నది దానిని కూడా మనం గమనించాలి: అదే మంటే ప్రత్యేక నిపుణుల సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం "కంప్యూటర్లలో" తయారవుతున్నది. వారు ఉత్పత్తికి పనికిరాకుండా పోతున్నారు.

ఉత్పాదకత, శ్రమ ముమ్మరాలు గణనీయంగా పెరిగాయి. ఇందుకు తగినట్టుగా సార్వత్రిక, సాంకేతిక శ్రేణుల విద్య, సమాచారం, ప్రజారోగ్యం మొదలగు వాటికి సంబంధించిన వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడుతున్నది అలాగే "ప్రజా పాఠశాలలను" (తరగతిలో కొద్దిమంది విద్యార్థులు, అధికంగా ఉపాధ్యాయులు) సంస్కరించవలసివున్నది. ఇవన్నీ తీవ్ర వివాదాస్పదమైన సమస్యలు. ఎందుచేతనంటే, బడా పెట్టుబడిదారులు తమ ప్రయోజనాలను మాత్రమే తీర్చే విద్యావిధానాన్ని అమలుపరచాలని ప్రయత్నిస్తారు. (ప్రత్యేకంగా చెప్పాల్సిన అంశం యేమంటే, గుత్త పెట్టుబడిదారులలో "పొత్తు" పెట్టుకునే విధానం జనాభాలోని మధ్య తరగతి వర్గానికి ఆకర్షణగా వుంటుంది.)

ఈ క్రమాలు కార్మిక వర్గంతో వ్యవస్థాగతమైన మార్పులు కలగడమే గాకుండా సామాజిక పరిసరాల్లో కూడా మార్పులు తెస్తుంది. అనేక రకాలచర్చలు. వాదనలు జరుగుతాయి. వాటికి తగువైన పునాదులు ఉండవు. ఒక అభిప్రాయం యేమంటే, "సాంప్రదాయక" కార్మికవర్గం అదృశ్యం అవుతుందట ఎందుకంటే మొత్తం ఉత్పత్తిలో శారీరక శ్రమ వాటా తగ్గిపోతుందట; ఏదో ఒక రకమైన "కొత్త వర్గం" సాంకేతిక నిపుణులు ఆవిర్భవిస్తారట.

ఇలాంటి అభిప్రాయాలు చాలా లోపభూయిష్టమైనవి.

మొదటి విషయం, కార్మిక వర్గంలోనూ, "మధ్య తరగతి వర్గంలోనూ" సంభవించే మౌలిక సామాజిక క్రమాలను. వారియొక్క వాస్తవ మూలములు, యితర అన్ని అంతర్ సంబంధాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం చేయడం లేదు; వీటిని మొత్తంగా విస్మరిస్తున్నారు.

(ఇదే పూర్వపు విజ్ఞాన శాస్త్ర ప్రధాన సిద్ధాంతం).

రెండవ విషయం, ఆయా వర్గాల లేదా తరగతుల యొక్క సామాజిక ప్రాధాన్యత వాటి సభ్యుల సంఖ్యనుబట్టి నిర్ణయిస్తున్నారు. శారీరక శ్రమచేసేవారి వాటా తగ్గిపోయినట్లయితే తదనుగుణంగా కార్మికవర్గ పాత్ర తగ్గించబడిందని మనకు చెబుతున్నారు. ఇలాంటి "గణాంక వివరాలు" వైఖరియే నిజమైనట్లయితే. ప్రస్తుతం వున్న పెట్టుబడిదారీ విధానం క్రింద బూర్జువాజీకి సామాజిక పురోగతిమీద ప్రభావం లేదని చెప్పడం నిజంగా వుంటుంది. అయితే యిది వాస్తవం కాదని రుజువు అయింది.

మూడవది. పాదార్థిక సంపద ప్రధాన ఉత్పత్తిదారును గుర్తించే సమస్య అప్రాముఖ్యమైనదిగా ప్రకటించారు.

పైగా యిలాంటి వైఖరిని తీసుకొనేవారు, ఉత్పత్తి క్రమంలో శ్రమచేసే వ్యక్తి ప్రతిపత్తి, శారీరక, మానసిక శ్రమల అంతర్ గతితర్కం, పంపిణీ సంబంధాలు కష్టజీవుల ఆదాయం ప్రమాణంలో వాటికిగల సంబంధంలాంటి సమస్యలను విస్మరిస్తారు. చివరగా, వర్గ సభ్యత్వం అన్నది, శ్రమతరహా సాంకేతిక పరిజ్ఞానం లోపతరహా సంబంధం వున్నది అన్న విషయాలచే నిర్ణయించబడుతుంది ఇది "సాంకేతిక నియమవాద" పద్ధతి మరో పారిశ్రామిక సమాజ రూపాలకు మచ్చుతప్ప వేరుకాదు.

ఈ అభిప్రాయాలన్నింటినీ జాగ్రత్తగా పరిశీలిస్తే, స్పష్టమైన దృక్పథం లేకుండా "వర్గ" భావనలను నిర్వచించినందువల్ల కలిగే గందరగోళం స్పష్టమవుతుంది. వాటి భవిష్యత్తు పరిణామం, పర్యవసానాలు అటుంచి ప్రస్తుతం జరుగు

తున్న సామాజిక క్రమాల వాస్తవమైన అంచనాలు యీ గందరగోళంవల్ల మనకు లభించవు.

ఇది యిలా వుండగా 1960 నుండి మా దేశంలోని కార్మికవర్గం యొక్క సంఖ్యాబలం అధికంగా క్రియాశీలంగావున్న జనాభాలో 76 శాతానికి చేరుకొన్నది. అయితే వేతన - శ్రమలోని యితర వ్యక్తుల గ్రూపుల వాటా 7 6 శాతం నుండి 12.4 శాతానికి పెరిగింది. అంటే వేతన - కార్మికుడు, పశ్చిమ జర్మనీలోని సంఖ్యరీత్యా ప్రధానంగా వున్న సామాజిక రకం అయినాడన్నమాట.

వేతన - శ్రమలో వున్న అసంఖ్యాక ప్రజానీకానికి వారిచేసే పనులకు వేతనాలు లేదా జీతనాతాలు యివ్వబడతాయి. సామాజిక అర్థంలో వారిని ఎలా వర్గీకరిస్తారు ?

వారందరూ కార్మికవర్గానికి చెందినవారు కాదు. ఉదాహరణకు జీతాలు పొందే టటువంటి ఆస్పత్రిలోని ప్రధాన డాక్టరు శ్రామికుడు మాత్రంకాదు. అయితే జీతనాతాలు పొందే ఒక నర్స్ స్పష్టంగా ఆ వర్గానికి చెందినదే. శ్రామికవర్గం యొక్క శ్రమశక్తికి, వేతన-శ్రమలోవున్న యితర తరగతులకుమధ్య స్పష్టమైన వ్యత్యాసం వుంది.

ఉన్నత విద్య యీనాటి పెట్టుబడిదారీ విధానం క్రింద ప్రత్యేక సౌకర్యాలకు మార్గాన్ని సుగమం చేసే ఒక అంశంగా కొనసాగుతున్నదని గమనించాల్సి వుంది. ఎందుకంటే పునరుత్పత్తి క్రమంలో నిర్దిష్ట కర్తవ్యాలను నిర్వహించడంలోనూ, శ్రమ - విభజన మరియు సహకార వ్యవస్థలో ఉన్నత పదవులను అధిష్టించడంలోనూ శ్రమజీవులకు యిది తోడ్పడుతున్నది. ఆ గ్రూపు యొక్క శ్రమ - శక్తి అధిక విలువ, ధరల కారణంగా కూడా యిలా జరుగుతున్నది. ఎప్పుడైనా ఉన్నత విద్యగల ఒక వ్యక్తి పాలనా సంబంధమైన కార్యకలాపాలను నిర్వహిస్తే అతనికి కార్మికుని కంటే ఎక్కువ వేతనం లభిస్తుంది.

అయితే యీ వేతన - కార్మికుల తరగతి (మేనేజర్లు మినహాయింపు) బూర్జువా వర్గానికి చెందదు. ఎందుకంటే, దీని సభ్యులు యితరుల శ్రమలోని కొంత భాగం శ్రమను దోపిడీచేసి బ్రతికే వారిలో వుండరు వేతనాలుపొందే బుద్ధిజీవులతో కలుపుకొని యీ తరగతి ప్రజలు వేతన-శ్రమలోని ప్రస్తుత మధ్యతరగతి వర్గంగా లెక్కవేయబడుతున్నారు. ఈ మధ్య తరగతి పెరిగి తీరుతుంది. ఉత్పత్తి సాధనాలు, యింకా కలిగివున్నటువంటి ఆ ప్రాతిపదికపై చిన్నతరహా వస్తూత్పత్తిని కొనసాగిస్తున్న పాతవారు రోజు రోజుకు తగ్గిపోతున్నారు.

అనగా వారు తమ శ్రమ శక్తిని అమ్ముకొని జీవిస్తున్నారు. అవసరమైన శిక్షణను పొంది మానసిక శ్రమను ప్రధానంగా చేస్తున్నారు. ఈ కొత్త మధ్య తర

గతి ప్రజలు శ్రామికవర్గంలో భాగంకాదు. అందువల్ల, వారు పెట్టుబడుదారుల అభీష్టాన్ని కేవలం నెరవేర్చే పని చేసినప్పటికీ పై నుండి ఆదేశాలు యిచ్చేవారికీ, వాటిని పాటించేవారికీ మధ్య వ్యత్యాసాలున్న మాట వాస్తవం. ఉద్యోగుల ఆదాయాల ప్రమాణం, ఉత్పత్తిక్రమంలో ఉన్నత ప్రమాణాలకు చేరే అవకాశాలు మరో విభజన రేఖగా వుంటాయి. అలాంటి వ్యత్యాసాలు మధ్య తరగతి ప్రజలు, కార్మికుల మధ్య నిజమైన వైరుధ్యాలను ఉత్పన్నం చేస్తాయి.

వేతన శ్రమలోని కార్మికులలోని వ్యక్తిగత తరగతుల మధ్యవున్న వ్యత్యాసం వాస్తవమైనది. మార్క్సిస్టులు దానిని గమనించలేకుండా వుండరు ఎందుకంటే అలాంటి వ్యత్యాసాన్ని గమనించడం ఆర్థిక, సామాజిక, రాజకీయ, సైద్ధాంతిక ప్రాముఖ్యతల దృష్ట్యా అవసరం. కార్మికవర్గంతో కలిసి ఈ నూతన మధ్య తరగతి వేతన - శ్రమలో వున్నటువంటి ఒకపెద్ద సామాజిక గ్రూపునకు చెందినందువల్ల ఒకవైపున వారిని సన్నిహితపరచడం జరుగుతుంది. మరొకప్రక్కన వారికి అన్యమైనటువంటి మధ్యతరగతి ప్రజల్లో యింకా ప్రబలంగా వున్నటువంటి శ్రామికేతర సిద్ధాంత ఆంక్షలతోను కార్మికులకు అంటగట్టే అవకాశాలను సృష్టించుతుంది

యువజనుల సమస్య

యువ కార్మికులకు పరిస్థితులు యింకా మరో సమస్యగా వున్నది. ప్రస్తుత చర్చనీయాంశం సందర్భంగా యిది కూడా పరిశీలించవలసిన సమస్య.

ఇక్కడొక విషయాన్ని గమనించాలి : అదేమంటే శ్రామికేతర తరగతుల నిరసనల కారణంగా యువ కార్మికులలోని క్రియాశీల విభాగాలు ముందుకు వస్తాయి. పోరాడి తిప్పికొట్టేందుకు సిద్ధం అవుతాయి. పరిశ్రమల్లోనేగాక తమ వర్గ పరిసరాల బయట కూడా సమాజంలోని యితర తరగతుల సభ్యులతో చర్చించిన అనంతరం యువకులు తమ స్వంత అభిప్రాయాలకు ఆకృతిని యిస్తారు కాబట్టి యీ విధంగా జరుగుతుంది.

ఇక్కడ ముఖ్యమైన విషయం ప్రస్తుతం జరుగుతున్న గుత్తపెట్టుబడిదారీ వ్యతిరేక నిరసనల్లో ఒక ప్రత్యేకమైన ప్రజాస్వామ్యభావన రూపుదాల్చడం. ఒక చెంపన యువజనులు (వారొక్కరేకాదు) ప్రభుత్వ-గుత్తపెట్టుబడిదారీ నియమ నిబంధనలను, నిరంకుశాధికారుల పాలనను ప్రతిఘటిస్తారు మరొక చెంపన (మొట్ట మొదటనే) శ్రామికవర్గ క్రమశిక్షణ గట్టిపడుతుంది. అంటే మధ్యతరగతి ప్రజల విలక్షణమైన ప్రజాస్వామ్యం దృక్పథం ఏర్పడుతుంది. అయితే కార్మికవర్గ ఉద్యమంలోనే (ఉదాహరణకు సోషల్ డెమోక్రాట్లు ప్రబలంగావున్నచోట్ల) సరిగ్గా

యుద్ధానికి సిద్ధంగావుండే శ్రామికవర్గ యువజనులు ప్రజాస్వామ్య లోటును ఎదుర్కొనవలసి వుంటుందన్న వాస్తవాన్ని విస్మరించడం మొత్తంగానే పొరపాటు అవుతుంది. అందువలనే యువజనులు శ్రామికేతర ప్రజాస్వామ్య భావనలవైపు మొగ్గును చూపిస్తుంటారు.

పశ్చిమజర్మనీలో ఉత్పత్తిరంగం బయటవున్న కార్మికుల్లో విభజన పెరుగుతున్నది మురికివాడలు లేనేలేవు. (విదేశీ కార్మికుల మురికివాడ లున్నాయి) శ్రామికవర్గ యువజనులు మధ్యతరగతికి చెందిన యువజనులుండే పరిసర ప్రాంతాల్లో గృహాల్లో జీవిస్తుంటారు. అవతలివారితో వీరు విభిన్నమైన సైద్ధాంతిక రాజకీయ, సాంస్కృతిక, సామాజిక అంశాలుగల సంబంధాలను ఏర్పాటు చేసుకోవడం సహజం

వను శ్రమశక్తి పునరుత్పత్తిలో ప్రభుత్వ-గుత్తపెట్టుబడిదారీ విధాన సామాజిక వ్యతిరేక పర్యవసానాలను వారు చవిచూస్తారు. కార్మికవర్గ యువజనులు, మధ్యతరగతికి చెందిన యువజనులు ఉభయులూ గృహపరిస్థితులు, ప్రజోపయోగ సాంస్కృతిక, సామాజిక సర్వీసులు (నర్సరీ స్కూళ్ళు, సెకండరీ పాఠశాలలు, వినోద కేంద్రాలు మొదలగునవి) విషమించడం అన్న క్రమానికి గురవుతారు. పైగా ఒకప్పుడు శ్రామికవర్గ ప్రజాబాహుళ్యంపై ప్రభావం కలిగించిన విశిష్ట కార్మికసంఘాల (వినిమయ సంఘాలనుండి సాంస్కృతిక సంస్థలు, ఉద్యమాల వరకు) సంఖ్య, కీర్తి ప్రతిష్టలు పడిపోతూ వున్నవి.

కార్మికవర్గంనుండి వచ్చేవారితోసహా అనేక యువజనులు యితర వర్గాల, తరగతులనుండి వచ్చే తమ వయస్సుగల యువజనులు వెల్లడించే ఆశలకు గురి అవుతారు. ఈ సంసార బంధనాలనుండి తప్పించుకోవాలని అనుకొంటారు శ్రామిక వర్గానికి. మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన యువజనులు సన్నిహిత సంబంధాలు కలిగివుండే "కమ్యూన్"లవంటి రూపాలను సృష్టించుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే వాస్తవం ఏమంటే, తమకున్న విద్యాసంబంధమైన సదుపాయాల కారణంగా మధ్యతరగతికి చెందిన యువజనులు "కమ్యూన్"లలో తమ సిద్ధాంతాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తారు.

ఉత్పత్తి, జీవితం యీనాడు గుణాత్మకంగా కొత్త అవసరాలను సృష్టించక తప్పదు: దీనివల్ల యువజనులపై బలమైన ప్రభావం కలుగుతున్నది. ఇది మొత్తం విలువలలో ముఖ్యంగా నైతిక, కళాత్మక విలువలలో (యువ "సంస్కృతి" ఆవిర్భావం వ్యాప్తులనుండి దీనిని చూడవచ్చు) ప్రతిబింబిస్తున్నది. ఇది మార్క్సిస్టు శాస్త్రవేత్తలు లోతుగా అధ్యయనం చేయాల్సిన సమస్య.

ఇదిఅంతాచూస్తే పార్టీ యువజనులలో మరింత ఉత్తమమైన ఆచరణాత్మక కృషి చేయాల్సిన అవసరం స్పష్టం అవుతున్నది. వీరిమీద సానుకూలమైన ప్రభావాన్ని కలిగించాలి. ఎందుకంటే డి.కె.పి లో లేదా దాని అనుబంధ సంస్థల్లో యువ మేధావులు ఎక్కువ శాతంగా వున్నారు. ఈ ఆర్థిక సంక్షోభంలో కొంత మంది కార్మికవర్గ యువజనులు ప్రస్తుతంవున్న పరిస్థితినుండి తప్పించుకొనేందుకు విభిన్నమైన "ప్రత్యామ్నాయ" ఉద్యమాలలో క్రియాశీలంగా పాల్గొంటున్నారన్న విషయాన్ని మనం గమనించాలి. పరిసరాలలోని సమస్యలను, నూతన సాంకేతిక విషయాల, కంప్యూటర్లవంటి కొత్త పద్ధతుల ఫలితాలను జాగ్రత్తగా గమనించు తున్న యువజనులు యీ రకం గ్రూపుల్లో ఎక్కువగా చేరే ప్రమాదం వున్నది. పశ్చిమజర్మనీ పార్లమెంటు ఎన్నికల్లో గ్రీన్ పార్టీ విజయం శ్రామికవర్గ యువ జనులపై గణనీయమైన ప్రభావాన్ని కలిగించింది. కమ్యూనిస్టులు, యువజనులతో ముఖ్యంగా కార్మికవర్గ యువజనులతో సంబంధాలు పెట్టుకొనేటప్పుడు ఈ అంశాల నన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

అందువల్ల ఉత్పత్తి రంగంలోని వేతన-శ్రమక్రింద పనిచేసేటటువంటి, నివాసప్రాయాల్లో వున్నటువంటి, వినోద కేంద్రంలో వున్నటువంటి వివిధ గ్రూపుల వ్యక్తులు 'కలసితిరగటం' మనం చూస్తున్నాము. అయితే "శ్రామికవర్గం అధికాధికంగా అనేక రకాల మొరటు పద్ధతులతో చుట్టివేయబడకపోతే, శ్రామిక వర్గం మరింత అభివృద్ధి చెందిన, తక్కువ అభివృద్ధి చెందిన తరగతులుగా విభజించబడక పోయినట్లయితే, ప్రాంతీయమైన, వాణిజ్యపరమైన కొన్ని సందర్భా లలో మత తదితర సంబంధమైన పద్ధతులపై విభజించబడక పోయినట్లయితే పెట్టుబడిదారీ విధానం, పెట్టుబడిదారీ విధానమేకాదు". (వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్ సం 31, పు. 74)

వేతన-శ్రమ రంగం విస్తరణనుండి ఉత్పన్నం అవుతున్న సమస్యలకు సరియైన దృక్పథాన్ని రూపొందించడంలో కమ్యూనిస్టులకు యీ శాస్త్రీయ నిర్ధారణ చాలా కాలానుగుణమైనది. ఈ సమస్యల పరిష్కారం అన్నది కమ్యూనిస్టులకు ఎంతో ప్రాముఖ్యతగల విషయం. లేకపోతే, యితరులతో పొత్తుకలిగివుండే విధానానికి సంబంధించిన అనేక విషయాలను నిర్ణయించి సరిగ్గా సైద్ధాంతిక అవగాహన యివ్వడానికి కార్మికులకు మార్గదర్శక సూత్రాలు యివ్వడం చాలా కష్టమవుతుంది. ఇది పశ్చిమజర్మనీలోని కమ్యూనిస్టుల ముందుజీవితమే నిర్దేశించే కర్తవ్యం. ఎందుకంటే ఎంతోకాలంగా జరుగుతూ వస్తున్న, జనాభాలోని గణనీయ మైన భాగానికి సంబంధించిన క్రమాల ప్రాతిపదికలపై యీ సమస్య లున్నాయి.

★

మార్క్సిజం - లెనినిజం : సి. పి. ఐ. (ఎం) నాయకులు

—ఇంద్రదీప్ సిన్హా

సి పి.ఐ.కి వ్యతిరేకంగా తాము ప్రారంభించిన తాజా వివాదం సందర్భంగా సి.పి.ఐ (ఎం) నాయకులు మూడు ముఖ్యమైన ప్రకటనలు చేశారు.

మొదటిది : తమ మునుపటి వైఖరికి భిన్నంగా. తీవ్రమైన సైద్ధాంతిక విభేదాల మూలంగా ఐక్య భారత కమ్యూనిస్టుపార్టీలో చీలిక సంభవించిందని వారిప్పుడు అంగీకరిస్తున్నారు. ఉదాహరణకు : సి పి ఐ.(ఎం) ప్రధాన కార్యదర్శిఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ ఇటీవల రాసిన ఒక వ్యాసంలో ఇలా అన్నారు: "21 సంవత్సరాల క్రితం చీలికకు కారణమైనటువంటి, ఇప్పటికీ కొనసాగుతున్నట్టి సైద్ధాంతిక సమస్యలకు ఆచరణాత్మక ప్రాముఖ్యం లేదనుకోవడంఅవివేకమే కాగలదు."(పీపుల్స్" డెమొక్రసి", జూన్ 23, 1985).

రెండవది : అదే అభిప్రాయాన్ని పునరుద్ఘాటిస్తూ సి;పి.ఐ.(ఎం) పొలిట్ బ్యూరో ఒక బహిరంగ ప్రకటనలో యిలా స్పష్టం చేసింది:

"మార్క్సిజం-లెనినిజంపట్ల సి.పి.ఐ. వ్యాఖ్యానం పొరపాటుతో కూడుకున్నదని సి.పి.ఐ. (ఎం) చిత్తశుద్ధిగానే భావిస్తున్నది. సి.పి.ఐ. వామపక్షపార్టీయే తప్ప మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ కాదని కామ్రేడ్ బసవపున్నయ్య తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. అందుకే", (పీపుల్స్ డెమొక్రసి , జూన్ 30 1985).

ఇక మూడవది; నంబూద్రిపాద్ ఇలా అన్నారు: "21 యేళ్ళ పోరాటానికి ఏమీ ప్రాముఖ్యం లేదనట్లుగా రెండు పార్టీలు విలీనం కావాలని సి.పి.ఐ. నాయకులు సూచించడం ఆశ్చర్యంగా వుంది" (పీపుల్స్ డెమొక్రసి, జూన్ 23 1985).

సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం.) మధ్య వివాదానికి, సైద్ధాంతిక విభేదాలు కారణమైనట్లు గుర్తించినందుకూ, మార్క్సిజం. లెనినిజం సూత్రాల వ్యాఖ్యానానికి అవిదారి

తీసిన విషయాన్ని గుర్తించినందుకూ సి. పి ఐ (ఎం) నాయకులకు మా కృతజ్ఞతలు.

ఈ మౌలిక సమస్యపై చర్చలోకి దిగడానికి ముందుగా సి. పి. ఐ (ఎం.) నాయకులను వెన్నాడుతున్న "భూతాన్ని" ఉచ్చాటన చేయాలనుకుంటున్నాం. ఉభయ పార్టీల సి. పి. ఐ.; సి. పి. ఐ (ఎం.) "విలీనం" అనే "భూతం" వారిని వెన్నాడుతున్నది.

మార్క్సిజం-లెనినిజం. శ్రామికవర్గ అంతర్జాతీయత ప్రాతిపదికగాగల పార్టీగా ఐక్య భారత కమ్యూనిస్టు పార్టీలో సంభవించిన విషాదకరమైన చీలికపట్ల మా పార్టీ ఎల్లప్పుడూ విచారిస్తూనే వున్నది. అందుచేత సూత్రబద్ధ ప్రాతిపదికపై కమ్యూనిస్టు ఉద్యమంపునరైక్యకరణ జరగాలని ఎల్లప్పుడూ కోరుకుంటున్నది చీలిక తర్వాత జరిగిన ప్రతి మహాసభ కూడా యీ వైఖరిని పునరుద్ఘాటించింది. మేము ఇప్పుడు కూడా ఆ వైఖరిని పునరుద్ఘాటిస్తున్నాం.

చౌకబారు ఎత్తుగడలు

అయితే సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం)లు బేషరతుగా విలీనం కావాలని సి పి.ఐ. నాయకులెవరైనా అన్నట్లు మేమెరుగము. రెండు పార్టీలమధ్య తీవ్రమైన సైద్ధాంతిక విభేదాలు వున్నన్నాళ్ళూ ఇలాటి విలీనం సాధ్యం కాదని మేము భావిస్తున్నాం.

అయితే సి పి ఐ. ప్రతిపాదన చేసిందన్నట్లు మా తలపై ఏదో రుద్దడం ఆ తర్వాత తాము "మార్క్సిజం-లెనినిజం" మౌలిక సూత్రాలకు కట్టుబడి వున్నట్లు ఆ ప్రతిపాదనను ఖండించడం-ఇవీ సి పి.ఐ.(ఎం) నాయకులు అవలంబిస్తున్న ఎత్తుగడలు. ఇట్టి ఎత్తుగడలను మేము అసహ్యించుకుంటున్నాము. ఇలాటి చౌకబారు ఎత్తుగడలవల్ల సి. పి. ఐ. (ఎం) నాయకుల ప్రతిష్ట పెరగదు. ఒక కమ్యూనిస్టు పార్టీగా, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం సైద్ధాంతిక వైఖరులను సమర్థించడంలోనూ. సంరక్షించడంలోనూ సి.పి.ఐ.(ఎం) కంటె సి.పి.ఐ.కి ఎక్కువ ఆసక్తి కనపరుస్తుంది.

ఇక 21 సంవత్సరాల క్రితం ఐక్య కమ్యూనిస్టు పార్టీని చీల్చినటి సైద్ధాంతిక విభేదాల ప్రధాన సమస్యకు వద్దాం. ఈ విభేదాలు ఏమిటని మేము సి.పి.ఐ.(ఎం) నాయకులను అడగవచ్చా? ఎందుచేతనంటే-1964 ఏప్రిల్ 31వ తేదీన జాతీయ సమితి నుంచి బయటకువెళ్ళిన 32 మంది సభ్యుల సంయుక్త ప్రకటలో ఈ క్రింది విభేదాలు మాత్రమే తెలిపారు.

"వారు (ఎస్.ఎ.డాంగే నాయకత్వంలోని కార్యదర్శివర్గం) అవలంభిస్తున్న ముఠా వాదానికీ. పార్టీ వ్యతిరేక నిర్మాణ పద్ధతులకు వ్యతిరేకంగా మాత్రమేకాక, కాంగ్రెస్‌తో సాధారణ ఐక్యసంఘటన అనే బూర్జువా వర్గం వెనక నడిచేవారి రాజకీయ పంథాకు కూడా వ్యతిరేకంగా మేము ఐక్యంగా వున్నట్లు ఈ అభిప్రాయాల మార్పిడి (32 మంది మధ్య)వల్ల వెల్లడైంది." (చీలికదార్లపై సి.పి.ఐ. తీర్మానం–అనుబంధం పుట–79)

ఈ రెండు ఆరోపణలు కూడా పూర్తిగా నిరాధారమైనవీ, అసత్యమైనవీ. గతంలో వీటిని ఖండించాము. రాబోయే వ్యాసంలో కూడా ఆ ఆరోపణలను ఖండిస్తాం. అయితే ప్రస్తుత చర్చలో ముఖ్యమైన వాస్తవం యేమిటంటే, వారి అర్థాన్ని మరీ దూరం లాగకపోయినప్పటికీ, పైన తెలిపిన విభేదాలను "సైద్ధాంతిక విభేదాలని" అనలేము.

ఇతర సమస్యలపై "మా 32 మంది సభ్యుల మధ్య విభేదాలున్నాయని" ఆ ప్రకటనలో వారు ఒప్పుకున్నారు. పైగా ఏప్రిల్ 2 నుంచి 9 వరకు సమావేశమైనటి "అతివాద" కామ్రేడ్ల మధ్య కూడా సైద్ధాంతిక సమస్యలపై విభేదాలున్నాయి. తాము తాత్కాలికంగా ఆమోదించినట్టి ముసాయిదా కార్యక్రమంపై మాత్రమే వారికి ఐక్యభావం వుంది." (అదే తీర్మానం పుట 83).

కాబట్టి. జాతీయ సమితి నుంచి 32 మంది సభ్యులు బయటకు వెళ్ళినపుడు వారి మధ్య ఐక్య సైద్ధాంతిక అవగాహన లేదని స్పష్టమవుతున్నది. "అతివాద" కామ్రేడ్లని ప్రకటనలో చెప్పబడిన వారిమధ్య కూడా మౌలిక సైద్ధాంతిక సమస్యలపై విభేదాలుండినాయి. అయినప్పటికీ వారం రోజులపాటు ముఠా సమావేశం జరిపి వారు "ముసాయిదా కార్యక్రమాన్ని" రూపొందించగలిగారు. దానికి ఆ తర్వాత అందరూ కట్టుబడ్డారు.

అవగాహన లోపం

కార్యక్రమాన్ని రూపొందించిన వారి మధ్య ఒక రకమైన సైద్ధాంతిక ఐక్యత లేకపోతే వారు పార్టీ కార్యక్రమాన్ని రూపొందించి వుండజాలరు. ముసాయిదా కార్యక్రమం "ఉపోదాతంలో యీ ప్రతిపాదనను అంగీకరించారు. ఉపోద్ఘాతంలో యిలా అన్నారు.

"మార్క్సిజం–లెనినిజం తత్వశాస్త్రంపై ఆధారపడిన పార్టీయొక్క సైద్ధాంతిక. రాజకీయ అవగాహనను ఆచరణలో వ్యక్తం చేయడమూ, నిర్దిష్టంగా అన్వయించడమే కార్యక్రమ పత్రం అంటే."

సరిగా ఇలాటి అవగాహనే లోపిస్తున్నది. 1957 ప్రకటనలోనూ, 1960 ప్రకటనలోనూ చేర్చబడిన, అందరూ అంగీకరించిన అంతర్జాతీయ కమ్యూనిస్టు పుద్యమంయొక్క సైద్ధాంతిక రాజకీయ పంథాను అతివాద కామ్రేడ్ల నాయకత్వం లోని కామ్రేడ్ల గ్రూపు బహిరంగంగానే సవాలు చేసింది. చైనా కమ్యూనిస్టుపార్టీ యొక్క 1963 జూన్ 14 నాటి లేఖలో ప్రతిపాదించబడిన ప్రత్యామ్నాయ "సాధారణ పంథా"ను వారు బహిరంగంగానే బలపరచడం ప్రారంభించారు.

ముసాయిదా కార్యక్రమాన్ని రూపొందించిన వారి యొక్క "సైద్ధాంతిక. రాజకీయ అవగాహనం ఏ "సాధారణ పంథా" నుంచి స్వీకరింపబడిందో? 1957, 1960 ల నాటి అంతర్జాతీయ ప త్రాల పంథానుంచా? లేక 1963 జూన్ 14 నాటి చైనా కమ్యూనిస్టు పార్టీ లేఖలోని పంధానుంచా ?

సి పి. ఐ.(ఎం) నాయకులు ఈ ప్రశ్న కెన్నడూ సమాధానం చెప్పారు కాదు.

1957, 1960 డాక్యుమెంట్లలోని అంతర్జాతీయ పంథాను పార్టీ జాతీయసమితి నిర్ద్వంద్వంగా బలపరచింది.

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభ డాక్యుమెంట్లను 1957 1960 లలో జరిగిన కమ్యూనిస్టు, వర్కర్స్‌పార్టీల అంతర్జాతీయ సమావేశాల డాక్యుమెంట్లను జాతీయ సమితి చర్చించిందని "అతివాద" కామ్రేడ్లు సైతం అంగీకరించారు. జాతీయ సమితి అందులోని నిర్ధారణలను ఆమోదించిందని కూడా వారు అంగీకరించారు.

1963లో సైద్ధాంతిక వివాదాలపై జాతీయ సమితి సక్రమమైన డాక్యుమెంటు - నొక దానిని సైతం ఆమోదించింది.

అయితే ఈ చర్చలపట్ల, ఈ నిర్ణయాలపట్ల కొంతమంది "అతివాద" కామ్రేడ్లు సంతృప్తి చెందారుకాదు. ఈ చర్చలు కేవలం కేంద్ర కార్యవర్గం. జాతీయ సమితిలాంటి "అగ్రస్థాయి కమిటీల"కే పరిమిత మైనాయని "ఇవి తొందర పాటు" నిర్ణయాలని వారు అన్నారు. ఇలాంటి అగ్రస్థాయి కమిటీలలో తీవ్రమైన విభేదాలమధ్య అనేక నిర్ణయాలు తీసుకోబడుతుంటాయని వారు ఆరోపించారు. ("సైద్ధాంతిక చర్యకు దోహదం" అనే పత్రం పుట 1-2).

అయితే వివాదగ్రస్త విషయాలను కమ్యూనిస్టు పార్టీలలో పరిష్కరించుకునే పద్ధతి ఇదే. ఏకీభావం సాధ్యం కానప్పుడు మెజారిటీ సభ్యులు ఏదైనా నిర్ణయాలను తీసుకోవడంలో తప్పేమీ లేదు.

ఇలాటి పరిస్థితిలో 32 మంది జాతీయ సమితి సభ్యులు బయటకు వెళ్ళి పోవడం ఏ విధంగానూ సమర్ధనీయం కాదు. అదిపార్టీసూత్రాలను వుల్లంఘించడమే కాగలదు అంతకంటె ముఖ్యమైన ప్రశ్న యేమిటంటే మౌలికమైన సైద్ధాంతిక సమస్యల పట్ల సమైక్య అవగాహన లేకుండా వారు ఎలా పార్టీ కార్యక్రమాన్ని రూపొందించడానికి నడుం కట్టారు అన్నది.

ఇది ఎందుకు సాధ్యమైందంటే, ఆ 32 మందికి నాయకత్వం వహించిన అతివాద కామ్రేడు 1963 జూన్ 14 నాటి అపఖ్యాతి కరమైన చైనా కమ్యూనిస్టు పార్టీ లేఖ ప్రాతిపదికపై ఒక రకమైన సమైక్య అవగాహన సాధించారు.

ఈ అతివాద కామ్రేడ్లు ముఠా సమావేశాలు జరిపి. చైనా కమ్యూనిస్టుపార్టీ లేఖలో ప్రతిపాదించబడిన ప్రత్యామ్నాయ "సాధారణ పంథా" ప్రాతిపదికపై ముసాయిదా కార్యక్రమాన్ని రూపొందించారు. తమ 32 మంది మధ్య సైద్ధాంతిక రాజకీయ సమస్యలపై తీవ్రమైన విభేదాలున్న విషయం తెలుసు కాబట్టి వారు కార్యక్రమాన్ని ఆమోదించడానికై తే ముందు కెళ్ళారు కానీ సైద్ధాంతిక చర్చను మాత్రం తెలివిగా వాయిదా వేసే తెలివైన పద్ధతిని అవలంభించారు.

ఈ విధంగా సైద్ధాంతిక, రాజకీయ సమస్యలను పరిష్కరించుకోకుండా కార్యక్రమాన్ని ఆమోదించడమన్నది అద్భుతమయిన కసరత్తు. యావత్ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ ఇంతటి అవకాశ వాదం ఎక్కడా కనిపించదు.

అది ఎలా జరిగింది? లాంచనప్రాయంగా సైద్ధాంతిక చర్చను మూడు నాలుగేళ్ళపాటు వాయిదా వేశారు. కాగా వాస్తవంలో వారు చైనా కమ్యూనిస్టుపార్టీ పంథాలోని అంశాలను ఏరుకొని రూపొందించిన ఒక డాక్యుమెంటును పార్టీ లోపల పంపిణీ చేశారు. "సైద్ధాంతిక చర్చకు దోహదం' అనే యీ డాక్యుమెంటుపై "అతివాద" కామ్రేడ్లలో ఎక్కువ మంది సంతకాలు చేశారు. స్థిర చిత్తులైన ఇతర పార్టీ సభ్యుల సిద్ధాంతాన్నీ, రాజకీయాలను ప్రభావితం చేయడంలోనూ, వారిని చైనా కమ్యూనిస్టుపార్టీ "సాధారణ పంథా" దిశగా మళ్ళింప చేయడంలోనూ ఆ పత్రం ప్రధాన పాత్ర నిర్వర్తించింది.

దీనికి చక్కని నిదర్శనం యేమిటంటే మావోయిస్టు పంథా తర్కించలేనన్నది సి.పి.ఐ.(ఎం) సభ్యుల్లో, కేడర్‌లో గణనీయమైన సంఖ్యను "నక్సలిజం" అనబడే వాదం దిశగా మార్చింది. 1968లో కేంద్ర కమిటీ డాక్యుమెంటు ఒకటి యిలా అంగీకరించింది.

"1964 జులైలో తెనాలి సదస్సు జరిగి ముసాయిదా కార్యక్రమం ఆమోదించబడిన తర్వాత పూర్తిగా మూడేళ్ళపాటు అనగా 1967 ఆగస్టు వరకు యీ సైద్ధాం

తిక సమస్యలపై మన కేంద్ర కమిటీ అధికార వైఖరి దాదాపు రద్దు కొట్టబడిన స్థితిలో పడిపోయింది. ఫలితంగా, చైనా కమ్యూనిస్టు పార్టీ దోహదంపైనా. ఆ పత్రాలను మన పత్రికల్లోనూ, వివిధ భాషల్లోను కరపత్రాల రూపంలోనూ పునర్ ముద్రించడం పైనా మాత్రమే ఆధారపడుతూ రివిజనిజంపై పోరాటం యావత్తు మనం కొన సాగించాము.

ఆధునిక రివిజనిజంపై పోరాడటానికీ, మార్క్సిజం - లెనినిజంను సంరక్షిం చుకోడానికి చైనా కమ్యూనిస్టు పత్రికల్లో వచ్చిన ప్రతి ముక్కనూ మార్క్సిజం - లెనినిజం యొక్క దోషరహితమైన మాటగా మనం స్వీకరించవలసి వచ్చింది."

(అతివాద దుందుడుకు పెడధోరణి ఎందుకు పుట 43 44)

సి.పి.ఐ. (ఎం) నాయకులు విప్లవ ద్రోహులనీ, "రివిజనిస్టులనీ చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం విమర్శించాకనే, వారు యీ విధంగా పశ్చాత్తాప ధోరణితో తమ పొరపాటును అంగీకరించవలసి వచ్చింది సి పి ఐ. (ఎం) నాయ కులు అమెరికా సామ్రాజ్యవాదుల, సోవియట్ రివిజనిస్టుల కావలికుక్కలనీ, భారత దేశపు భూస్వాములయొక్క, బూర్జువావర్గం యొక్క బంట్లనీ చైనా కమ్యూనిస్టు పార్టీ వీరిని నిందించింది.

('పీపుల్స్ డెయిలీ' సంపాదకీయం - జులై 5 1967)

అయితే సి.పి.ఐ. (ఎం) నాయకులు ఇలా తమ నేరాన్ని అంగీకరించటం అన్నది పైపై పూతలాంటి చర్య మాత్రమే. చైనా కమ్యూనిస్టుపార్టీ సాధారణ పంథా పట్టునుంచి వారికి విముక్తి లభించిందని చెప్పలేము. సి.పి.ఐ (ఎం) నాయకత్వం, చైనా కమ్యూనిస్టుపార్టీ పంథాను ఆసాంతం ఆవహింప చేసుకుంది. తన కార్య క్రమంలో సి.పి.ఐ. (ఎం) నాయకత్వం యిలా చెప్పుకొంది.

"ఆధునిక రివిజనిజం ఇప్పుడు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని పూర్తిగా ఆవరించింది." చైనా కమ్యూనిస్టుపార్టీ నుంచి 'అతివాద' కామ్రేడ్లు ఆదేశాలు తీసు కుంటున్నారని సి.పి.యస్.యు. నాయకత్వం ఆరోపించిందని 1964 లో కలకత్తా మహాసభ ఆమోదించిన రాజకీయ నిర్మాణ నివేదిక కూడా ఇదేవిధంగా పేర్కొంది.

(పుట)

ఇలా చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వీరిని ఖండించినప్పటికీ, 1967 లో కేంద్ర కమిటీ ఆమోదించిన "సైద్ధాంతిక చర్చకై ముసాయిదా" ప్రతి చైనా కమ్యూనిస్టు పార్టీ పాత్రను యిలా ప్రశంసించింది. "కృశ్చేవ్ నాయకత్వాన సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఆచరిస్తున్న ఆధునిక రివిజ నిజం ప్రపంచ కార్మిక వర్గానికీ, కమ్యూనిస్టు వుద్యమానికి ఎనలేని హానిచేసింది.

ఈ ఆధునిక రివిజనిజం ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాడడంలోను మార్క్సిజం - లెనినిజంను సంరక్షించడంలోనూ చైనా కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గానికీ, కమ్యూనిస్టు ఉద్యమానికీ గొప్ప సేవ చేసింది." (పుట - 35)

1968 లో జరిగిన సి పి.ఐ. (ఎం.) కేంద్ర కమిటీ బర్ద్వాన్ విస్తృత సమావేశం యీ ప్రశంసను ఆమోదించింది.

1969 లో చైనా కమ్యూనిస్టుపార్టీ తొమ్మిదవ మహాసభ ఆమోదించిన రాజకీయ నివేదికలోనూ, పార్టీ నిబంధనావళిలోనూ వున్నట్టు కొన్ని పచ్చి మార్క్సిస్టు వ్యతిరేక ప్రతిపాదనలను మార్క్సిస్టు పార్టీ నాయకత్వం విమర్శించినప్పటికీ చైనా కమ్యూనిస్టు పార్టీ "సాధారణ పంథా" పట్ల తన విధేయతను ప్రకటించాల్సిన అవసరం వుందని భావించారు. పొలిట్ బ్యూరో ప్రకటనలో ఆసక్తికరమైన యీ క్రింది విషయాలున్నాయి. "చైనా కమ్యూనిస్టుపార్టీ తొమ్మిదవ మహాసభ తాలూకు యీ రెండు డాక్యుమెంట్లు ప్రపంచంలోని ప్రతి మార్క్సిస్టు - లెనినిస్టుకూ తప్పనిసరిగా ఆసక్తికరంగా వుండి తీరుతాయి. ఆధునిక రివిజనిస్టు సిద్ధాంతాలపై తన 1963 జూన్ 14 నాటి లేఖలో చైనా కమ్యూనిస్టు పార్టీ చేసిన విమర్శతోనూ, ఆ పార్టీ సాధారణ పంథాతోనూ స్థూలంగా అంగీకరించే మన పార్టీకి అవి మరీ ఆసక్తికరంగా వుంటాయి. ఆ విమర్శ సరైందేనని మనం ఇప్పటికీ భావిస్తున్నాం" (చైనా కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ మహాసభపై పొలిట్ బ్యూరో ప్రకటన పుట-2)

సైద్ధాంతిక సంక్షోభం

సి.పి.ఐ. (ఎం) నాయకులు ఇలా పశ్చాత్తాప ధోరణిలో రొమ్ములు బాదుకోవడం అన్నది వారు ఎంతటి తీవ్రమైన సైద్ధాంతిక సంక్షోభంలో పడ్డారో తెలుస్తుంది. 1963 జూన్ 14 న అపఖ్యాతికరమైన చైనా కమ్యూనిస్టు పార్టీ లేఖ ప్రచురించబడిన నాటినుంచీ వారి "సాధారణ పంథాను" సి పి. ఐ (ఎం) నాయకులు మహోత్సాహంగా బలపరుస్తున్నారు. దాన్ని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచంలోని అత్యధిక సంఖ్యలోని కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలను "రివిజనిస్టులంటూ నిందించడంలో చైనా కమ్యూనిస్టు పార్టీ శృతిలో వీరు గొంతుకలిపారు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ 20 వ మహాసభను వారు "రివిజనిజానికి మూల కేంద్ర" మంటూ నిందించారు. చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం మార్క్సిస్టు పార్టీ నాయకులను ఎంతగా నిందించినప్పటికీ వీరు మావోయిస్టు పంథా అనుయాయులుగానే వుంటున్నారు.

1969 నాటి కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల అంతర్జాతీయ సమావేశాన్ని వారు క్రోధపూరితంగా నిందించడం ఇందుకు మరో నిదర్శనం. ఆ సమావేశం

ఆమోదించిన డాక్యుమెంటులో పొరపాట్లు, పెడధోరణులు తిరిగి కనిపించాయని ఆరోపించాక సి.పి.ఐ.(ఎం) నాయకులు యిలా అన్నారు. "డాక్యుమెంటులోని సైద్ధాంతిక పునాదులు, మార్క్సిజం - లెనినిజం సూత్రాలకు వ్యతిరేకమైనవి. అని రివిజనిజం వేర్లనుంచి వచ్చినవి. అవి ప్రపంచ ఉద్యమం తిరిగి లెనినిజం పంథాలో పయనించేలా చేసేవి కావు".

దీన్నిబట్టి సి.పి.ఐ. (ఎం) నాయకులు 1959 నుంచీ మావోయిజంపట్ల విధేయులుగా వున్నారన్నమాట. అనగా భారతదేశంపై చైనా జరిపిన తొలి దాడి.లనాటి నుం చీవారు మావోయిజంపట్ల విధేయులుగానే వున్నారు.

తాము పూజించిన దేవునిలో లోపాలున్నట్లు తెలుసుకున్నప్పుడు సహజంగానే వారు చాలా కలత చెందారు. తాము దోషరహితులమైన మార్క్సిస్టు-లెనినిస్టులమని చెప్పుకోడానికి సి.పి.ఐ ప్రయత్నించలేదు. కాగా సి.పి ఐ. (ఎం) నాయకులు మాత్రం తాము మచ్చలేని మార్క్సిస్టు-లెనినిస్టులమని అనుకొంటున్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నుంచి పూర్తిగా వేరుపడిపోయిన ఇట్టి సందర్భంలో వారేం చేస్తారు? ఇట్టి సంక్షోభం నుండి బయటపడడానికి వారు తెలివిగా చేసే కుతంత్రాలను మనం వచ్చే వ్యాసంలో చర్చిద్దాము. అయితే ఈ వ్యాసం ముగించబోయే ముందు ఈ క్రింది నిర్ధారణలకు మనం రావచ్చు.

మార్క్సిజం-లెనినిజంకు సంబంధించిన వ్యాఖ్యానం విషయంలో సి.పి.ఐ. కీ తమకు భేదం వున్నదని సి.పి.ఐ (ఎం) చేసే వాదనను అంగీకరిద్దాం. ఎందుచేతనంటే కమ్యూనిస్టు, వర్కర్స్‌పార్టీల 1957, 1960, 1969 సమావేశాల పత్రాల్లో, రూపుగొన్న అవగాహనను (వ్యాఖ్యానాన్ని) సి.పి.ఐ. ఆమోదించింది. కాగా ఈ డాక్యుమెంట్లలోని ప్రధాన ప్రతిపాదనలు రివిజనిజం మూర్తీభావమని సి.పి.ఐ.(ఎం) నాయకులు నిందించారు. అందుచేత వారు 1963 జూన్ 14 నాటి చైనా కమ్యూనిస్టుపార్టీ లేఖలోని "సాధారణ పంథా" బండికి తమ సైద్ధాంతిక బండిని తగిలించారు.

మార్క్సిజం-లెనినిజం పట్ల సి.పి ఐ. అవగాహన "పొరపాటుదని" "రివిజనిస్టు వైఖరి"తో కూడుకున్నదని "సోషల్ డెమోక్రటిక్" ధోరణితో కూడుకున్నదని సి.పి.ఐ. (ఎం) నాయకులు ఇప్పటికీ నిందిస్తున్నారంటే, వారు ఈ నాటికి మావోయిజం పరిధిలోనే సంచరిస్తున్నారనడానికి అది నిదర్శనం. మావోయిజం తాలూకు పూర్తి పెడధోరణులను కొన్నింటిని వారు విమర్శిస్తున్నప్పటికీ సి.పి ఐ. (ఎం) నాయకులు ఇప్పటికీ అపఖ్యాతి కరమైన చైనా కమ్యూనిస్టుపార్టీ లేఖలోని "సాధారణ పంథా"కే కట్టుబడి ఉండడం కొనసాగుతున్నది. చైనా

కమ్యూనిస్టుపార్టీ లేఖకు వారు తమ మద్దతును ఇప్పటికీ వుపసంహరించుకున్నారు కాదు.

తమను "రివిజనిస్టు" అని వారు ఆరోపించినంత మాత్రాన సి.పి.ఐ భయపడలేదు. 1963-64 నుంచి సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీతో సహా వారు అనేక కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలకు ఈ ముద్ర తగిలించారు.

దోషమేలేని మార్క్సిస్టు-లెనినిస్టులని వారు ఎవరినైతే పొగిడారో, ఆ చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులే వీరిని "రివిజనిస్టులని". "రెనెగేడ్"లని విమర్శించారు అది గమనించాల్సిన అంశం.

1960 అంతర్జాతీయ సమావేశం డాక్యుమెంటులో సంతకాలు చేసిన 78 పార్టీలను (హాజరైన 81) రివిజనిస్టు పార్టీ లని చైనాకమ్యూనిస్టుపార్టీ ఏకపక్షంగా నిందించడం చూసి వీరు దిగ్భ్రాంతి చెందారు. సి.పి.ఐ (ఎం) నాయకులన్నట్లు ఆ విధంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని చైనా నాయకులు "రద్దు" చేశారు.

చైనా కమ్యూనిస్టుపార్టీకాక ఒక్క అల్బేనియా లేబర్ పార్టీని మాత్రమే "విప్లవకర" పార్టీగా పొగుడుతున్నారు. అయితే చైనా కమ్యూనిస్టుపార్టీని "రివిజనిస్టు" పార్టీ అని అల్బేనియా లేబర్‌పార్టీ ప్రథమకార్యదర్శి ఎన్వర్ హోక్సా నిందించినప్పుడు సి.పి.ఐ. (ఎం) నాయకులు మళ్ళీ మింగుతున్నారు.

లెనిన్‌పార్టీ నాయకత్వంలోని అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ ప్రధాన స్రవంతికి వెలుపల "విప్లవకరమైన" మార్క్సిజం లెనినిజం కోసం వారు చేసిన అన్వేషణ యీ విధంగా నిష్ఫలమైపోయింది అల్బేనియా లేబర్‌పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన ఎన్వర్ హోక్సా తన డైరీలో యీ విధంగా రాసుకున్నారు:

"నిజమైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీలను చీల్చడానికీ, చైనా నూతన రివిజనిస్టు పంథాను అవలంబించే కొత్త పార్టీలను సృష్టించడానికీ కుట్రలు పన్నే కేంద్రంగా చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ విదేశాంగ విభాగం తయారైంది" (చైనా గురించి ఆలోచనలు రెండవ సంపుటి పుట 558)

మావోయిజం పట్లఇలా భ్రమలు తుస్సుమని పోయాయి. ★

నూతన పరిస్థితుల్లో నూతన కళారూపాలు

ఎ. బి. బర్ధన్

గతంలో 'ఇప్టా'లో పనిచేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక కార్యకర్తలు కొలది కాలంక్రితం సమావేశమై ప్రజా సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించేందుకు, నూతన పరిస్థితుల కనుగుణంగా "ఇప్టా"ను పునరుద్ధరించేందుకు సమన్వయపూర్వక కృషి జరపాలని నిర్ణయం తీసుకున్నారు

40వ, 50వ దశకంలో ఇప్టాలో పనిచేసిన ప్రముఖులు ఈ రంగంలో కొత్తగా ప్రవేశించిన కొందరితో పై దిశలో చర్యలు తీసుకునేందుకు ఒక అడ్ హాక్ కమిటీని ఆ సమావేశంలో ఏర్పరిచారు.

వీరు జరిపిన కృషి వారు ఆశించిన దానికంటే ఎక్కువ ఫలితాలను సాధించింది. ఇందు కనుగుణంగా సెప్టెంబరు 28 నుండి 30వ తేదీ వరకు ఆగ్రాలో జాతీయ సదస్సును ఏర్పాటు చేశారు గత మూడు దశాబ్దాలలో అనేక ఆటుపోట్లను తట్టుకొని నిలబడిన ఇప్టా ఆగ్రాశాఖ సదస్సు నిర్వహణకు ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేసి ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఉత్సాహంతో కృషి చేస్తున్నది.

మొదట తీసుకున్న చర్యవలన సాధించిన ఫలితాలను సంఘటితపరచుకుంటూ సభానంతరం చర్యలు తీసుకోవటం సక్రమమైన పద్ధతి. ఇప్టా పునరుద్ధరణ గురించి ప్రకటించే ముందు పాత మిత్రులందరిని సమీకరించటం, కొత్త మిత్రులను రాబట్టుకోవటం చేయవలసివుంది. వచ్చే సంవత్సరంలో పూర్తిస్థాయి ఇప్టా మహాసభ సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించేందుకు ఆగ్రా జాతీయ సదస్సును సన్నాహక సమావేశంగా మాత్రమే అడ్ హాక్ కమిటీ పరిగణిస్తున్నది.

ఒకటిన్నర దశాబ్దాల పాటు జరిపిన ఫలవంతమైన కృషి ద్వారా ఆధునిక కళా ఉద్యమంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించి, ఢిల్లీలో 1957 డిసెంబరు 28

నుండి 1958 జనవరి ఒకటో తేదీ వరకు జరిగిన 8వ మహాసభ అనంతరం మూలన పడ్డ "ఇప్టా"ను పునరుద్ధరించటం ఒక పెద్ద సవాలువంటిదే.

ఏ దృక్కోణం నుండి చూచినా సుదీర్ఘ కాలమే

ఢిల్లీ మహాసభ జరిగి 27 సంవత్సరాలు గడచిపోయింది. ఇది ఏ దృక్కోణం నుండి చూచినా సుదీర్ఘ కాలమే అవుతుంది. దీని పునరుద్ధరణ కృషి బృహత్తరమైన దని ఎవరైనా కాదనగలరా? తెగిన దారాలను ఏరి అతికించి గతంలోని ఉత్తమ ప్రమాణాల కనుగుణంగా నూతన పరిస్థితులకు సరిపడే విధంగా కొత్త బట్టను నేయటం ఎంతో శ్రమతో కూడుకున్నది.

ఇప్టా కృషిలోనూ పేరులోనూ ప్రముఖులైన ప్రజా కళాకారులు, రచయితలు, నృత్యకారులు, పెయింటర్లు, సంగీతకారులు, టెక్నీషియన్‌లు, ఆర్గనైజర్లు సంబంధం కలిగివున్నారు.

ప్రజలలో నుండి ఉద్భవించిన కవులు, కళాకారులు అపారమైన కీర్తి ప్రతిష్టలను ఆర్జించిన రోజులవి ఏమాత్రం స్టేజీ అనుభవంలేని ఔత్సాహికులనుండి కళాకారులను తయారుచేసింది ఇప్టా. పీడిత ప్రజలతో సన్నిహిత సంబంధం కలిగి వుండటమే వారి చైతన్యం.

శ్రీయుతులు ఉదయ్‌శంకర్, శాంతి బంధన్, బలరాజ్ సహాని, పృథ్వీరాజ్ కపూర్, ప్రేమ్‌ధావన్, జ్యోతింద్రమిత్రా, ఎ. కె. హంగల్, దీనాపథక్, కె. ఎ. అబ్బాస్, శంభూమిత్రా, కె. సుబ్రమణ్యం, భాస్కరపిళ్ళే, హేమాంగబిశ్వాస్, వంటి పలువురు ప్రముఖులతోపాటు కార్మిక వర్గం, శ్రామిక రైతాంగం నుండి ఉద్భవించిన అన్నా బాబుసాతే, అమర్‌షేక్. దశరథ్‌లాల్, ఇంకా అనేకమందిని ఇక్కడ ప్రస్తావించవలసి వుంటుంది. వీరిలో ఏ ఒక్కరిని మనం విస్మరించరాదు.

కార్మికవర్గం, రైతు. విద్యార్థి ఉద్యమాల నాయకులు ఇప్టా ఏర్పాటులోనూ, అభివృద్ధిలోనూ ప్రత్యక్ష సంబంధం కలిగి వున్నారు. ఇప్టా ప్రథమ అధ్యక్షులుగా శ్రీ యన్. ఎం. జోషి ఎన్నిక కావటం ప్రత్యేకతను సంతరించుకున్నది.

పీడిత ప్రజలకోసం పోరాడిన వయోవృద్ధులు సమావేశమై గతాన్ని స్మరణకు తెచ్చుకుంటే 40వ, 50వ దశకంలో చిరస్మరణీయ ఘటనలను గుర్తుకు తెచ్చేది "ఇప్టా"యేనన్న విషయం ఎవరైనా చెప్పగలరు.

చిర స్మరణీయమైన జ్ఞాపకాలు

ఇప్టా పేరు స్మరిస్తేనే అనన్య సామాన్యమైన వినయ్‌రాయ్‌గోయన్. అమర్ షేక్ ఘర్జనలు వినిపిస్తాయి. ఆనాడు ప్రదర్శించిన నాటికలు, నాటకాలు, నృత్యాలు బ్యాలేలు ఇప్టా ప్రదర్శించిన ఇతర ప్రదర్శనలు కనులముందు మెదలుతాయి. ఇప్టా దళాలు పాడిన పాటలు వేలాది గొంతుకల నుండి ప్రతిధ్వనించేవి.

నాటికలు లేదా నాటకాలలోని పాటలు సైతం ప్రజల మనసులపై శాశ్వత ముద్రను వేసేవి. లో గేయాలు ప్రజలలో దేశభక్తియుత ఉద్రేకాన్ని రగిలించి బాధలు, అసమానత, దోపిడీలకు వ్యతిరేకంగా ప్రజల్ని కార్యోన్ముఖులను చేసేవి. స్వాతంత్ర్యం సమానత్వం కోసం పోరాటాలలోకి ప్రజల్ని సమీకృతుల్ని జేసేవి.

"ప్రజా నాట్యమండలి ప్రజలను ఉత్తేజ పరుస్తుంది." 'ఇప్టా' బ్యానర్‌పై మహోజ్వలంగా భాసిస్తున్న ఈ నినాదం ఈనాడు కూడా ఆచరణలో పెట్టబడు తున్నది. ఇప్టాకు చిహ్నం కూడా ఉంది. ఓ వ్యక్తి ఢంకాముందు నిలుచుని అత్యంత ఉత్సాహం, ఉద్వేగంతో మ్రోగిస్తున్న చిహ్నమది ఈ చిహ్నాన్ని ప్రముఖ కళాకారుడు చిత్తప్రసాద్ రూపొందించారు. ఇది ఆ సంస్థ పాత్రను, స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది.

ఆధునిక కమ్యూనికేషన్ సాధనాలు రాకముందు ఆనాడు నిజానికి యిదే ప్రజలను సమీకరించే సాధనంగా పని చేసింది. ప్రజలను కార్యాచరణ రంగం లోకి దింపింది. శత్రువుకు వ్యతిరేకంగా పోరాడేట్లు ప్రజలలో నూతన చైతన్యం రగుల్కొల్పింది.

మనదేశంలో ఆధునిక నాటక ఉద్యమ చరిత్రలో ఇప్టా గురించిన అధ్యా యాలు లేనిపక్షంలో ఆ చరిత్ర అసమగ్రమైనదవు తుందనడం నిస్సంకోచం.

స్వాతంత్ర్యోద్యమ సమయంలోనూ ఆ తరువాత మన దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం గురించి తెలుసుకోవాలంటే రెండు ఉద్యమాల ప్రస్తావనలేకుండా మనకు సాధ్యంకాదు. అందులో ఒకటి అభ్యుదయ రచయితల సంఘం, రెండవది ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా).

మరి అప్పుడు ఇప్టా ఒక అంతర్జాతీయ సంస్థగా ఎందుకు అంతరించి పోయింది. ఆవిర్భవించిన తరువాత కేవలం 1½ దశాబ్దంలోనే దీని శాఖలలో చీలి కలు ఎందుకు వచ్చాయి. ఎందుకు అనే కృత ఏర్పడింది ఇప్టా కీర్తి ప్రతిష్టలు ఉన్నత స్థాయికి వెళ్ళటానికి, ఆ తరువాత ఇప్టా కనుమరుగు కావటానికి కారణా లేమిటి.

పీపుల్స్ థియేటర్ వంటి ఉద్యమం ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళే ఇప్టావంటి సంస్థ ఆకస్మికంగా అంతరించిపోలేదని చెప్పనవసరంలేదు. అనేకచోట్ల ఇప్టా సాంప్రదాయాలు. కార్యకలాపాలు సజీవంగానే వున్నాయి.

ఆచరణలో మార్గదర్శకత్వం వహించే కేంద్రం లేకుండానే అనేకసాంస్కృతిక దళాలు తీవ్ర ఇబ్బందుల నెదుర్కొంటూనే వివిధ సాంస్కృతిక కార్యకలాపాలను సాగిస్తూ ప్రజా వాంఛలను. పోరాటాలను ప్రతిబింబిస్తున్నాయి.

కొంతమంది పూర్తిగా వ్యాపార ధోరణిని అనుసరిస్తున్నారు. మరికొందరు ఉద్యమానికి తక్షణ అవసరంగల కార్యకలాపాలకు పరిమితమై వున్నారు. ఈ కార్యాకలాపాలు ప్రజా సాంస్కృతిక ఉద్యమాన్ని తీసుకురాలేవు. ప్రజలలో సాంస్కృతిక వెల్లువకు కూడా దోహదపడవు.

1958లో తరువాత ఇప్టా కనుమరుగవటానికి కారణాలను మనం పరిశీలించాలి. భవిష్యత్‌లో ఇటువంటి పరిస్థితి ఏర్పడకుండా వుండాలంటే గతం నుండి మనం ఏమి గుణపాఠాలను నేర్చుకోవాలి.

నూతన డిమాండ్లు

దీనితోపాటు ఈ క్రింది అంశాన్ని కూడా పరిశీలించాలి. నేటి పరిస్థితిలో నూతనత్వం ఏమిటి? మన జాతీయ జీవనంలో ప్రస్తుత దశలో నిజమయిన ప్రజా రంగస్థలి ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలేమిటి? సుదీర్ఘ కాలంపాటు కనుమరుగైన అనంతరం పీపుల్స్ థియేటర్ ఉద్యమం ముందడుగు వేయాలంటే పై అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వీటికి. ఇతర సంబంధిత ప్రశ్నలకు ఆగ్రా సదస్సు సమాధానాలను అన్వేషించాలి.

1948లో ఇప్టా ఆవిర్భావానికి కారణం ఆనాటి అవసరాలే. జాతీయ. సాంఘిక జాగృతిలో భాగంగా భారత ప్రజలలో సాంస్కృతిక చైతన్యాన్ని అది తీసుకువచ్చింది. ఆ తరువాత ఇప్టా అనే రాష్ట్రాలతో పలు కళాకారుల బృందాలను. సద్యోజనిత ఉద్యమాల మధ్య సమన్వయం సాధించి ఆలిండియా పీపుల్స్ థియేటర్ ఉద్యమంలో సంఘటిత పరచింది.

1985లో మన సాంస్కృతిక కార్యకర్తలు మరిన్ని చిక్కులను ఎదుర్కొంటున్నారు. అయితే మరోవైపు ఆత్మపరిశీలన చేసుకోవటానికి అనుభవం కూడా వుంది. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేద్దాం. ★

BCI

KLVA101M221

COMMUNISM (Telugu Monthly) Regd. No. H / V 3 / 78

తప్పక చదవండి!

మారుతున్న ప్రపంచంలో కమ్యూనిజం

—బోరిస్ పొనమరోవ్

1848 కమ్యూనిస్టు ప్రణాళిక కాలంనుండి నేటి వరకు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రము, విప్లవోద్యమ సమస్యలను రచయిత ప్రతిభావంతంగా వివరించారు.

ప్రతులకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజ్ఞాన్ భవన్, 4-1-435, బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్ - 500 001

విశాలాంధ్ర బుక్ హౌస్

విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్టణం, గుంటూరు,
తిరుపతి, అనంతపురం, హన్మకొండ

Edited and Published by E. Nageswara Rao for the A.P. Council of C.P.I.
Himayat Nagar, Hyderabad.
Printed by him at Swatantra Art Printers, Vijayawada-4.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA101M221
పుస్తకం పేరు	కమ్యూనిజం
తారీఖు	08 February 2025
ముందు అట్ట	[illegible]
వెనుక అట్ట	[illegible]
మొత్తం పేజీలు	115
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	[illegible] ,108
లేని పేజీలు	79,80
తయారు చేసినది	Sumithra
పేజీలు విడదీసినది	Bhanusree
స్కాన్ చేసినది	naveeda
పరీక్ష చేసినది	sireesha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good.